RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:186 హైదరాబాద్, శుక్రవారం, 24 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## కిడ్నీ రాకెట్ కేసులో కీలక మలుపు

హైదరాబాద్, జనవరి 23: సరూర్ నగర్‌లోని అలకనంద ఆసుపత్రి వేదికగా జరిగిన కిడ్నీ రాకెట్ కేసులో కీలక మలుపు చోటు చేసుకొంది. ఈ కేసులో 8 మంది బ్రోకర్లను పోలీసులు ఇప్పటికే గుర్తించారు. గత ఆరు నెలలుగా ఈ ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి ఆపరేషన్లు జరుగుతోన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో బెంగళూరుకు చెందిన వైద్యుడు కీలక పాత్ర పోషించినట్లు పోలీసులు తమ దర్యాప్తులో వివరాలు సేకరించారు. ఈ కిడ్నీ ఆపరేషన్ కేసులో పోలీసులు తమ దర్యాప్తును మరింత ముమ్మరం చేశారు.





అందులోభాగంగా ఈ వ్యవహారంలో ఇంకా ఎవరెవరు కీలక పాత్ర పోషించారనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. అయితే ఈ కేసులో ఇప్పటికే పలు ఆసక్తికర విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అలకనంద ఆసుపత్రి చైర్మన్ సుమంత్‌ను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడుకు చెందిన ఇద్దరు మహిళల ఆర్థిక పరిస్థితిని ఆసరాగా చేసుకొని దళారులు ఈ దారుణానికి బరి తెగించినట్లు వైద్య శాఖ అధికారుల విచారణలో బహిర్గతమైంది.

దాదాపు 5 గంటలపాటు బాధితులతో సైతం వైద్య అధికారులు మాట్లాడారు. అనంతరం ఈ వ్యవహారానికి సంబంధించి డాక్టర్ నాగేందర్ ఆధ్వర్యంలో వైద్యుల బృందం.. ప్రభుత్వానికి కీలక నివేదిక సమర్పించిందని తెలుస్తోంది.

సరూర్ నగర్‌లోని అలకనంద ఆసుపత్రిలో అనుమతులు లేకుండా కిడ్నీ శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నారంటూ ప్రభుత్వ ఉన్నతాధికారులు తాజాగా ఆంగతకులు సమాచారం అందించారు. దీంతో జిల్లా ఉన్నతాధికారులు ఆలకనంద ఆసుపత్రిలో తనిఖీలు చేపట్టారు. ఆ క్రమంలో పలువురు కిడ్నీలు దానం చేసిన వారితోపాటు కిడ్నీలు అమర్చిన వారిని గుర్తించారు.

దాంతో వారిని వెంటనే గాంధీ ఆసుపత్రికి తరలించారు. అనంతరం ఆసుపత్రిలో ముమ్మర తనిఖీలు చేపట్టారు. ఆ క్రమంలో ఆసుపత్రి సిబ్బందిని సైతం ఉన్నతాధికారులు ప్రశ్నించారు. వారి నుంచి పలు అంశాలకు సంబంధించి పలు కీలక సమాధానాలను ఉన్నతాధికారులు రాబట్టారు. అలాగే కిడ్నీ శస్త్ర చికిత్సలు చేయించుకొన్న వారిని సైతం ఉన్నతాధికారులు కలిశారు. వారి నుంచి కూడా సమాధానాలు రాబట్టారు.

అయితే ఈ కేసులో పలువురు బ్రోకర్ల ప్రమేయం ఉన్నట్లు గుర్తించారు. వారి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే బ్రోకర్లతోపాటు బెంగళూరుకు చెందిన వైద్యుడి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేట్టారు. అందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.

## ఐటీ దాడులు.. మహిళా అధికారితో వాదన.. దిల్ రాజు సీరియస్

హైదరాబాద్, జనవరి 23: ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో ఆదాయపు పన్ను శాఖ ఉన్నతాధికారులు సోదాలు మూడో రోజు.. గురువారం కొనసాగుతోన్నాయి. అలాంటి వేళ.. డాక్యుమెంట్లు తనిఖీ చేస్తున్న మహిళా ఉన్నతాధికారితో దిల్ రాజు



వాదనకు దిగారు. దీంతో సదరు మహిళా అధికారి ప్రతిస్పందించగా.. దిల్ రాజు సీరియస్‌గా అక్కడ నుంచి ఆయన వేగంగా వెళ్లిపోయారు. సంక్రాంతి పండగ వేళ.. రామ్ చరణ్ హీరోగా దిల్ రాజ్ నిర్మాతగా గేమ్ చేంజర్ చిత్రం విడుదలైంది. అలాగే విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్ హీరోహీరోయిన్లుగా తెరకెక్కినన సంక్రాంతి వస్తున్నాం చిత్రం సైతం రిలీజ్ అయింది. ఇక డిసెంబర్ తొలి వారంలో అల్లు అర్జున్ హీరోగా తెరకెక్కిన పుష్ప 2 చిత్రం విడుదలైంది.


ఈ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని అందుకొన్నాయి. దీంతో ఆయా చిత్రాల నిర్మాతల నివాసాలు, కార్యాలయాలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఏక కాలంలో దాడులు నిర్వహించారు. అయితే దిల్ రాజ్ నివాసంలో తనిఖీలు ఇంకా కొనసాగుతోన్నాయి. మరోవైపు ఈ దాడుల్లో పలు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆ ప్రచారం అయితే నడుస్తోంది. అదీకాక పుష్ప 2 చిత్రం సైతం భారీ విజయాన్ని సొంతం చేసుకొంది.

%దీంతో మైత్రీ మూవీ మేకర్స్ చిత్ర నిర్మాతలు నివాసాల్లో సైతం ఐటీ శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆ క్రమంలో ఇటీవల విడుదలైన చిత్రాలను ఎన్ని కోట్ల రూపాయిలతో నిర్మించారు. అంత నగదు ఎక్కడి నుంచి తీసుకు వచ్చారు. ఆ యా సినిమాలకు ఏ మేర లాభాలు వచ్చాయి. పన్నుల రూపంలో ఎంత చెల్లించాల్సి ఉంది.. తదితర అంశాలకు సంబంధించి ఆ యా చిత్రాల నిర్మాతలపై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు.

ఇంకోవైపు దిల్ రాజు నివాసంలో తనిఖీల్లో భాగంగా ఆయన భార్య తేజస్వినిని ఐటీ శాఖ అధికారులు స్వయంగా బ్యాంకుకు తీసుకు వెళ్లారు. బ్యాంక్ ఖాతాలతోపాటు లాకర్లను ఆమెతో ఐటీ శాఖ అధికారులు స్వయంగా తెరిపించినట్లు మీడియాలో కథనాలు సైతం వెల్లువెత్తాయి. ఇక దిల్ రాజు నివాసంలో ఐటీ శాఖ అధికారులు మరికొద్ది రోజులు.. సోదాలు నిర్వహించనున్నారని ఓ ప్రచారం అయితే ఫిల్మ్ నగర్‌లో కొనసాగుతోంది.

## కాంగ్రెస్‌లో రచ్చకెక్కిన విభేదాలు.. పటాన్‌చెరులో ఆందోళనలు

%సంగారెడ్డి, జనవరి 23: సంగారెడ్డి కాంగ్రెస్‌లో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా ప్రత్యర్థి వర్గం ఆందోళనకు దిగింది. సేవ్ కాంగ్రెస్.. సేవ్ పటాన్‌చెరు అంటూ నినాదాలు చేశారు. ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి వ్యతిరేకంగా గురువారం కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున



ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆరోపిస్తూ పటాన్‌చెరు అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే డౌన్ డౌన్ అంటూ నేతలు నినాదాలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి వచ్చిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులకు ప్రాధాన్యం ఇస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే దిష్టిబొమ్మను దహనం చేసేందుకు కాటా శ్రీనివాస్ వర్గీయులు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటు చేసుకుంది. రెండు రోజుల క్రితం ఐడీఏ బొల్లారంలో ఎమ్మెల్యేను కాటా శ్రీనివాస్ వర్గం అడ్డుకున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ కార్యకర్తలు అంబేద్కర్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించిన అనంతరం పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముందు ఆందోళనకు దిగారు. ఎమ్మెల్యే కార్యాలయంలో కుర్చీలను విరగొట్టారు కాంగ్రెస్ కార్యకర్తలు. పరిస్థితి అదుపు తప్పడంతో వెంటనే పోలీసులు రంగ ప్రవేశం చేశారు. ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలను అదుపులోకి తోసుకుని పోలీస్‌స్టేషన్ తరలించారు.కాగా.. బీఆర్ఎస్ పార్టీ నుంచి పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పది నియోజకవర్గాల్లో ఇప్పటి కూడా ఇబ్బందులు కొనసాగుతూనే ఉన్నాయి. వీటిని పరిష్కరించేందుకు అప్పట్లో టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ (%భూజజ జప్త్రఅవట మీఘ్రవంప్త్ర ఖబఘిుతీ +శీబం%) తీవ్రంగా ప్రయత్నించారు. అయితే పాత, కొత్త నేతల మధ్య సమన్వయ లోపం వల్లే ఏదో చోట గొడవలు బయటపడుతూనే ఉన్నాయి. ఇప్పుడు తాజాగా బీఆర్ఎస్ నుంచి పటాన్‌చెరు ఎమ్మెల్యేగా గెలుపొందిన గూడెం మహిపాల్ రెడ్డి.. ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరారు.

## దావోస్ టూర్.. కీలక ఒప్పందాలు.. లక్షల కోట్లల్లో పెట్టుబడులు

హైదరాబాద్, జనవరి 23: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన విజయవంతంగా పూర్తైంది. దావోస్‌లో తెలంగాణకు పెట్టుబడులు వెల్లువెత్తాయి. మూడు రోజుల దావోస్ పర్యటనలో ( భాగంగా పలు దిగ్గజ కంపెనీల అధిపతులతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా వారిని కోరారు. అలాగే పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు కూడా ముందుకు వచ్చాయి.



తెలంగాణాకు భారీగా పెట్టుబడులు ఆకర్షించడంలో తెలంగాణ రైజింగ్ బృందం సక్సెస్ అయింది. మొత్తం పది కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందాలు చేసుకుంది.

దాదాపు రూ. 1.32 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదిరాయి. కొత్త ఒప్పందాలతో 46 వేల మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. తెలంగాణ ఏర్పాటు తర్వాత రికార్డు స్థాయిలో పెట్టుబడుల ఒప్పందాలు జరిగాయి. గత ఏడాది దావోస్ పర్యటనలో రాష్ట్రానికి రూ. 40,232 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అయితే గత ఏడాదితో పోలిస్తే పెట్టుబడులు మూడింతలు మించాయని చెప్పుకోవచ్చు. మరోవైపు ఈరోజుతో సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటన ముగియనుంది. ఈరోజు సాయంత్రం దావోస్ పర్యటన ముగించుకొని స్వరాష్ట్రానికి రేవంత్ రెడ్డి బృందం పయనంకానుంది. రేపు (శుక్రవారం) హైదరాబాద్‌కు సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ రైజింగ్ బృందం చేరుకోనుంది.

లవ్ ప్రపోజల్‌ను తిరస్కరించినా.. ఎలా ఒప్పించాడంటే..

పది ప్రముఖ సంస్థలు ఇవే..

1. సన్ పెట్రో కెమికల్స్: భారీ పంప్డ్ స్టోరేజీ జల విద్యుత్తు, సోలార్ విద్యుత్తు ప్రాజెక్టుల ఏర్పాటు. నాగర్ కర్నూలు, మంచిర్యాల, ములుగు జిల్లాల్లో ప్లాంట్లు. 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రో విద్యుత్తు. 5440 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు. రూ. 45,500 కోట్ల పెట్టుబడులు, 7,000 ఉద్యోగాలు

2.అమెజాన్ వెబ్ సర్వీసెస్: ఏఐ, క్లౌడ్ సర్వీసెస్ డేటా సెంటర్లలోభారీ పెట్టుబడులు. రూ. 60,000 కోట్లు.

3. కంట్రోల్ ఎస్ తెలంగాణలో అత్యాధునిక ఏఐ డేటాసెంటర్ క్లస్టర్. 400 మెగా వాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్. రూ. 10,000 కోట్లు, 3,600 మందికి ఉపాధి.

4. జేఎస్ డబ్ల్యూ సంస్థ: రాష్ట్రంలో మానవరహిత ఏరియల్ సిస్టమ్స్ తయారీ యూనిట్ – రక్షణ రంగంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు తెలంగాణ అభివృద్ధిలో ఈ ప్రాజెక్టు క్రియాశీలంగా మారనుంది. రూ. 800 కోట్ల పెట్టుబడులు, 200 ఉద్యోగాలు.

5. స్కైరూట్ ఏరో స్పేస్: తెలంగాణలో ఇంటిగ్రేటెడ్ ప్రైవేట్ రాకెట్ తయారీ, ఇంటిగ్రేషన్ మరియు టెస్టింగ్ యూనిట్ ఏర్పాటు. రూ. 500 కోట్ల పెట్టుబడులు.

6. మేఘా ఇంజనీరింగ్ (%వీజు×ూ%) మూడు కీలక ఒప్పందాలు. రాష్ట్రంలో 2160 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఇంధన ఉత్పత్తి ప్రాజెక్ట్. బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ సిస్టమ్ ప్రాజెక్టు. అనంతగిరిలో వరల్డ్ క్లాస్ లగ్జరీ వెల్నెస్ రిసార్ట్. రూ. 15000 కోట్ల పెట్టుబడులు, 5250 మందికి ఉపాధి.

7. హెచ్‌సీఎల్ టెక్ సెంటర్: హైటెక్ సిటీలో3.20 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో హెచ్‌సీఎల్ కొత్త క్యాంపస్. 5000 మందికి ఉపాధి.

8. విప్రో : హైదరాబాద్‌లో విప్రో కంపెనీ విస్తరణ. గోపనపల్లి క్యాంపస్‌లో కొత్త ఐటీ సెంటర్. 5,000 మందికి ఉద్యోగాలు.

9. ఇన్ఫోసిస్: హైదరాబాద్‌లో ఇన్ఫోసిస్ క్యాంపస్ విస్తరణ. పోచారంలో ఐటీ క్యాంపస్‌లో కొత్త సెంటర్. రూ. 750 కోట్ల పెట్టుబడులు, 17,000 ఉద్యోగాలు.

10. యూనిలీవర్ కంపెనీ: కామారెడ్డి జిల్లాలో పామాయిల్ ఫ్యాక్టరీ, రిఫైనింగ్ యూనిట్. రాష్ట్రంలో బాటిల్ క్యాప్‌లను ఉత్పత్తి చేసే కొత్త తయారీ యూనిట్ ఏర్పాటు. దాదాపు వెయ్యి ఉద్యోగాలు.

## ఛత్తీస్గఢ్ గరియాబాద్ ఎన్కౌంటర్లో మరో కీలక నేత మృతి

బీజాపూర్

ఇటీవల జరిగిన గరియాబాద్ ఎన్ కౌంటర్ లో మరో కీలక నేత మృతి చెందాడు. మావోయిస్టు కీలక నేత చంద్రహాస్ మృతి చెందాడు. హైదరాబాద్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని యాప్రాల్ కు చెందిన ప్రమోద్ అలియాస్ చంద్రహాస్, మావోయిస్టు పార్టీలో ఈస్ట్ జోనల్ బ్యూరో ఇంఛార్జ్గా పనిచేస్తున్నాడు. మావోయిస్టు చంద్రహాస్పై రూ. 20 లక్షల రివార్డు వుంది. ఒడిశాతో పాటు ఈస్ట్ జోనల్ బ్యూరోగా పనిచేస్తున్నాడు. యాప్రాల్ లో మావోయిస్టు నేత చంద్రహాస్ తల్లిదండ్రుల పేరు నరసింహ,లక్ష్మి. చంద్రహాస్ కు అక్క పార్వతి, చెల్లి మీరా ఉన్నారు. చిన్నప్పుడే వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ...

## భార్యను చంపి... కుక్కర్ లో ఉడికించి... పొడి చేసి... అనుమానమే... పెనుభూతమై

హైదరాబాద్, జనవరి 23,

తెలంగాణలో దారుణం చోటుచేసుకుంది. భార్యను చంపి మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా చేసి కుక్కర్ లో ఉడికించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. రంగారెడ్డి జిల్లా మీర్ పేట్ లో ఈ దారుణం జరిగింది. ఈ నెల 18న తన భార్య వెంకట మాధవి కనిపించడం లేదని భర్త గురుమూర్తి...భార్య తల్లిదండ్రులతో కలిసి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో పోలీసులకు షాకింగ్ విషయాలు తెలిశాయి. భార్యాభర్తలు గురుమూర్తి, వెంకట మాధవి మధ్య గత కొన్ని రోజులుగా మనస్పర్థలు ఉన్నాయని, తరచూ గొడవపడుతుండేవారని పోలీసులకు తెలిపింది. భార్యను చంపిన గురుమూర్తి.. ఆ తర్వాత తనకేం తెలియనట్టు వ్యవహరించాడు. ఎవరికీ అనుమానం రాకుండా అమాయక చక్రవర్తిలా నటించాడు. అయితే రోజులు గడిచినా మాధవి నుంచి ఎలాంటి ఫోన్‌కాల్ రాకపోవడంతో కన్నవాళ్లకు అనుమానం వచ్చింది. తమ బిడ్డ కనిపించడం లేదంటూ ఈనెల 13న మీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేశారుదీంతో భర్త గురుమూర్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో గురుమూర్తి అసలు విషయం చెప్పాడు.తన భార్యను తానే హత్య చేశానని గురుమూర్తి ఒప్పుకున్నాడు. భార్య మృతదేహాన్ని ముక్క ముక్కలుగా చేసి కుక్కర్ ఉడికించానని చెప్పాడు. అనంతరం ఆ ముక్కలను జిల్లెలగూడ చెరువులో పడేసినట్టు చెప్పాడు. గురుమూర్తి చెప్పిన విషయాలపై పోలీసులు ఆధారాలు సేకరిస్తున్నారు. మృతదేహం ఆనవాళ్ల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. గురుమూర్తి గతంలో ఆర్మీలో పనిచేసి రిటైరైనట్లు పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం కంచన్‌బాగ్‌లో సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నాడు. వీరికి ఇద్దరు సంతానం. తూప్రాన్‌పేట్‌లోని దండుపల్లిలో గురుమూర్తి కుటుంబంతో నివశిస్తు?న్నాడు. వెంకట మాధవి మిస్సింగ్ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. త్వరలోనే పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.ప్రకాశం జిల్లా జేపీ చెరువుకు చెందిన గురుమూర్తి వృత్తి రీత్యా డీఆర్డీవో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తూ.. జిల్లెల్లగూడలోని న్యూ వెంకటేశ్వర నగర్ కాలనీలో భార్య వెంకట మాధవి(35)తో కలిసి జీవిస్తున్నాడు. వీరి సంసారంలో అనుమానం తలెత్తింది. దీంతో గురుమూర్తి తన భార్య వెంకట మాధవిని అనుమానించేవాడు. ఈ విషయమై ఇరువురి మధ్య పెద్ద ఎత్తున ఘర్షణ చెలరేగింది. దీంతో ఆగ్రహానికి లోనైనా గురుమూర్తి భార్యను అత్యంత దారుణంగా హత్య చేశాడు. అనంతరం భార్య మృతదేహాన్ని ముక్కలు ముక్కలుగా కోశాడు. కమర్షియల్ సిలిండర్ తెచ్చి ముక్కలను ఉడకబెట్టాడు. అనంతరం కొన్ని ముక్కలను ఎండబెట్టి పొడిగా మార్చాడు. భార్యను చంపడానికి ముందు ట్రయల్ కోసం ఓ కుక్కను చంపి ముక్కలుగా నరికి ఉడకబెట్టాడు. ఇదే విషయాన్ని విచారణలో అంగీకరించాడన్నారు పోలీసులు.గురుమూర్తి శాడిజం కన్నబిడ్డలతో పాటు బంధువుల్ని నివ్వెరపోయేలా చేసింది. కేవలం అనుమానంతోనే భార్యను కడతేర్చాడా? ఇంకేవైనా కారణాలు ఉన్నాయా? మర్డర్ ఎపిసోడ్‌లో గురుమూర్తికి ఎవరైనా సహకరించారా అన్న కోణంలో పోలీసులు ఆరాతీస్తున్నారుమృతదేహం పొడిని బకెట్‌లో తీసుకువెళ్లి జిల్లెలగూడ చెరువులో కలిపేశాడు.వెంకట మాధవి మృతదేహానికి సంబంధించి ఆనవాళ్ల కోసం పోలీసులు చెరువులో గాలిస్తున్నారు. బుడిద కావడంతో ఎలాంటి ఆనవాళ్లు దొరకడంలేదని తెలుస్తోంది. ఈ ఘటన నగరంలో తీవ్ర కలకలం రేపుతోంది


భారత శక్తి
VOICE OF INDIAN

# నక్సల్స్ లేని దిశగా భారత్

అయిదు దశాబ్దాలకుపైగా ప్రభుత్వాలకు కంటిమీద కునుకు లేకుం డా చేసిన మావోయిస్టు ఉద్యమం దేశంలో ఇప్పుడు కనుమరు గు కానుందా? అంటే అవుననే అనిపిస్తోంది. ఒకప్పుడు దేశంలోని చాలా రాష్ట్రాలకు విస్తరించిన ఈ ఉద్యమం ఇప్పుడు కొన్ని ప్రాంతాలకే పరిమితమైంది. దండకారణ్య ప్రాంతాన్ని కేంద్రంగా చేసుకుని కార్యకలాపాలు సాగి స్తున్న మావోయిస్టులను తుదముట్టించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గత రెండు మూడేళ్లుగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది. 2026 మార్చి చివరినాటికి మావోయిస్టురహిత దేశంగా మార్చడమే తమ లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా గత ఏడాది ప్రకటించిన తర్వాత మావోయిస్టుల ఏరివేత జోరందుకుంది. ఛత్తీస్‌గఢ్–ఒడిషా సరిహద్దులో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా భద్రతా బలగాలు ఇప్పటికీ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. దీనిపై తాజాగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్పందించారు. ఇది నక్సల్ లేని భారత్ దిశగా కీలక అడుగని వ్యాఖ్యానించారు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నదన్నారు. ఇది నక్సలిజానికి గట్టి ఎదురుబెబ్బ. మన భద్రతా బలగాలకు ఇది గొప్ప విజయం. నక్సల్స్‌లేని భారత్ దిశగా ఇది ఓ కీలక అడుగు. దేశంలో నక్సలిజం కొన ఊపిరితో ఉన్నది. సీఆర్‌పీఎఫ్, ఒడిషా, ఛత్తీస్‌గఢ్‌కు చెందిన బలగాలు ఈ జాయింట్ ఆపరేషన్‌లో భాగమయ్యాయి అని అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్–ఒడిషా సరిహద్దు జిల్లాలైన గరియాబంద్, నౌపాడాలో జనవరి 19 రాత్రి నుంచి ఈ ప్రత్యేక ఆపరేషన్ జరగుతున్నది. పలుమార్లు జరిగిన ఎన్‌కౌంటర్లలో ఇప్పటివరకు 16 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కీలక నేతలు కూడా ఉన్నారు. తాజాగా రెండు రోజుల క్రితం చత్తీస్‌గఢ్ ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. మృతుల్లో కీలక నేతలు చలపతి అలియాస్ రామచంద్రారెడ్డి, మనోజ్, స్పెషల్ జోన్ కమిటీ సభ్యుడు గుడ్డు ఉన్నట్లు తెలుస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై గతంలో అలిపిరి వద్ద జరిగిన దాడి కేసులో చలపతి ప్రధాన నిందితుడు. చిత్తూరు జిల్లాకు చెందిన ఇతనిపై కోటి రివార్డు ఉండడం గమనార్హం. రెండు రాష్ట్రాల సరిహద్దు జిల్లాలయిన గరియాబంద్, నౌపాడ జిల్లాల అడవుల్లో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు తిరుగుతున్నారన్న నిఘావర్గాల సమాచా రం ఆధారంగా చత్తీస్‌గఢ్, ఒడిశా పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సంయుక్తంగా వెయ్యి మందికిపైగా కలిసి మూడు రోజుల పాటు చేపట్టిన ఆపరేషన్‌లో మావోయిస్టులకు చావుదెబ్బ తగిలింది. కొత్త ఏడాది ప్రారంభమయిన 20 రోజుల్లోనే ఇప్పటివరకు 40 మందికి పైగా మావోయిస్టు లు మృతి చెందారు. ఈ నెల 16న బీజాపూర్ జిల్లాలోని కాంకేర్‌లో జరిగి న ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు హతమయ్యారు. రెండు ఎన్‌కౌంటర్లలో పలువురు కీలక నేతలు హతమైనట్లు మావోయిస్టు వర్గాలే అంగీకరించాయి. ఇక గత ఏడాది జరిగిన పలు ఎన్‌కౌంటర్లలో 219 మం ది నక్సల్స్‌ను భద్రతా దళాలు మట్టుబెట్టాయి. వీరంతా బస్తర్ ప్రాంతంలో హతమైనవారే. ఎన్‌కౌంటర్ల సందర్భంగా భద్రతా దళాలు ఏకే47, ఎస్‌ఎల్‌ఆర్ రైఫిళ్లులాంటి అత్యాధునిక ఆయుధాలు, మందుగుండు డంప్‌ల ను స్వాధీనం చేసుకున్నాయి. అంతేకాకుండా 800 మందిని అరెస్టు చేయ గా, మరో 802 మంది ఆయుధాలను వదిలిపెట్టి పోలీసు అధికారుల ముందు లొంగిపోయారు. తాజా ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా స్పందిస్తూ నక్సల్ ఉద్యమం అవసాన దశలో ఉందని వ్యాఖ్యానించడం గమనార్హం. అమిత్ షా వ్యాఖ్యలు నిజమేనని కొంతకాలంగా జరుగుతున్న ఘటనలను చూస్తే అర్థమవుతుంది. నక్సల్స్‌కు ఆయువుపట్టయిన చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వాలు ఏర్పడడంతో కేంద్రం బస్తర్ అటవీ ప్రాంతంలో చేపట్టిన 'ఆపరేషన్ ప్రహార్'కు స్థానిక బలం కూడా తోడయింది. అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్లు లాంటి సాంకేతికతతో కేంద్రబలగాలు చేపట్టే గాలింపు చర్యలకు రాష్ట్ర పోలీసు బలగాలు దన్నుగా మారాయి. దీంతో బలగాలు గత కొన్ని నెలలుగా అడవంతా జల్లెడ పడుతున్నాయి. మావోయిస్టులు ఎదురుపడితే చాలు విగతజీవులుగా మారిపోతున్నారు. వాస్తవానికి గత కొన్ని సంవత్సరాలగా నక్సల్స్ ఉద్యమంలోకి కొత్తగా రిక్రూట్‌మెంట్లు జరగడం లేదు. ఒకప్పుడు యువతను పెద్దగా ఆకర్షించిన ఈ ఉద్యమం ఇప్పుడు ఆ స్థాయిలో వారిని ఆకట్టుకోలేకపోతోంది. మరోవైపు అభివృద్ధి ఫలాలు తెచ్చిన మార్పు ఫలితంగా యువకులు ఎక్కువ మంది చదువులు, ఉద్యోగాలవైపు మొగ్గు చూపుతున్నారు. అంతేకాదు అయిదు దశాబ్దాల ఉద్యమంలో సాధించింది ఏమీ లేదని, వేలాది మంది బందూకులకు బలిగావడం ఒక్కటే మిగిలిందని వారికీ అర్థమవుతోంది. దళంలో ఉన్న కీలక నేతల్లో చాలామంది వయోభారానికి తోడు అనారోగ్యాల బారిన పడ్డంతో జనజీవన స్రవంతిలో కలవడానికి మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా అన్ని సాయుధ పోరాటాలలాగే ఈ ఉద్యమం కూడా రోజురోజుకు చిక్కి శల్యమవుతోంది. కనుమరుగు కావడం ఎంతో దూరంలో లేదనిపిస్తోంది.

# టీడీపీ గూటికి మోహన్ బాబు

తిరుపతి, జనవరి 23, (న చిత్తూరు జిల్లా రాజకీయాల్లో ఇప్పుడు మోహన్‌బాబు విద్యాసంస్థల ముందు వెలిసిన ఫ్లెక్సీలు హాట్ టాపిక్‌గా మారాయి. ఎంబీయూ ముందు తాజాగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఫ్లెక్సీలు సినిమా సెట్టింగులని తలపిస్తున్నాయి. గతంలో అక్కడ అభిమానులు ఏర్పాటు చేసిన బాలకృష్ణ ఫ్లెక్సీలను ఎంబీయూ సిబ్బంది తొలగించారు. ఇప్పుడు పాతమిత్రుడితో మోహన్‌బాబు దిగిన ఫొటోలతో పెద్దపెద్ద ఫ్లెక్సీలు అక్కడ ప్రత్యక్షమవ్వడం చర్చనీయాంశంగా మారిందిమంచు మోహన్ బాబు కుటుంబంలో విభేదాలు తారాస్థాయికి చేరాయి. ఇప్పటికే తిరుపతిలోని మోహన్ బాబు యూనివర్శిటీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తిగా ఉన్న ఆయన తనయుడు మంచు మనోజ్.. హైదరాబాద్ లోని ఇంటికి వెళ్లిన సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఆ తర్వాత తాజాగా సంక్రాంతి సందర్భంగా మోహన్ బాబు తల్లి తండ్రుల సమాధుల్ని దర్శించుకునే పేరుతో మనోజ్ మరో రచ్చకు తెరదీశారు. దానికి సంబంధించి ఇరువర్గాలపై హైదరాబాద్, చంద్రగిరిల్లో కేసులు మోదు అయ్యాయి. మొత్తానికి మంచు ఫ్యామిలీ విభేదాలు డెయిలీ సీరియల్‌లా కొనసాగుతూనే ఉ న్నాయఆ విభేదాలను పక్కన పెడితే సంక్రాంతి వేళ తన ఎంబీ యూనివర్సిటీ వద్ద మోహన్ బాబు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు పోస్టర్లు జిల్లాలో హాట్ టాపిక్ గా మారాయి. వర్సిటీ ఆవరణలో చంద్రబాబుతో కలిసి ఉన్న డిజిటల్ బోర్డులను ,ఫ్లెక్సీలను మోహన్ బాబు ప్రత్యేకంగా ఏర్పాటు చేయించడం, దానికి తోడు కుమారుడు విష్ణు సైతం నారా లోకేష్ తో ఉన్న ఫోటోలతో ఫ్లెక్సీలు వేయించడం పొలిటికల్‌గా హీట్ రేపుతోంది. అసలు కొన్నాళ్ళుగా మోహన్ బాబు.. పొలిటికల్‌గా ఏ రూట్ వెళ్ళాలో తెలియక మౌనంగా ఉన్నారనే చర్చ జోరుగా సాగుతున్న సమయంలో ఈ ఫ్లెక్సీలతో ఆయన అందరి అటెన్షన్ తనవైపు తిప్పుకున్నారుఒకప్పుడు టీడీపీలో యాక్టివ్ గా ఉన్న మంచు భక్తవత్సలం నాయుడు 1995 నుంచి 2001 వరకు రాజ్యసభ సభ్యుడిగా కూడా పని చేశారు. 2019 ఎన్నికల సమయానికి వైసీపీకి జై కొట్టారు. చంద్రబాబు నాయుడుపై తీవ్ర విమర్శలు చేశారు. దానికి తోడు మోహన్‌బాబు, మంచు విష్ణులు తన విద్యా సంస్థలలో ఉన్న విద్యార్థుల ఓట్లను నమోదు చేయించి మరీ వైసిపి ఓట్లు వేయించారు. చంద్రగిరి టీడీపీ అభ్యర్థి నామినేషన్ రోజు రహాదారిని దిగ్బంధం చేసి మరీ నామినేషన్



కార్యక్రమం పెయిల్యూర్ చేయించడానికి ప్రయత్నము చేసాడనే విమర్శలున్నాయి. చంద్రబాబును ఓడించడమే లక్ష్యంగా వైసీపీకి సపోర్ట్ చేశారు. స్వయంగా జగన్ సొంత బాబాయ్ కుతురు విరానికారెడ్డిని ప్రేమ వివాహం చేసుకున్న మంచు విష్ణు, తండ్రితో కలిసి వైసీపీ కోసం బానే కష్టపడ్డారు కానీ 2019 ఎన్నికల తరువాత.. ఎక్కడ లెక్కలు తేడా వచ్చాయో కాని వైసీపీతో టచ్ మీ నాట్ అన్నట్లుగానే వ్యవహరిస్తూ వస్తున్నారు. అప్పట్లో సినిమా ఇండస్ట్రీ సమస్యల విషయంలోనూ ప్రభుత్వంతో ఆయన చర్చలు జరిపింది లేదు. అయితే మా అసోసియేషన్ ఎన్నికల్లో వైసీపీ మద్దతుతోనే మంచు విష్ణు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నది ప్రత్యర్థి వర్గం ఆరోపణ..వైసీపీ అధికారంలోకి రాగానే.. మోహన్ బాబుకు టీటీడీ ఛైర్మన్ లేదా రాజ్యసభ ఇస్తారనే ప్రచారం సాగింది. ఆ తరువాత ఫిలిం డెవలప్ మెంట్ బోర్డు ఛైర్మన్ పదవి ఇస్తారనే వాదన వినిపించింది. అయితే ఎటువంటి పదవులూ దక్క లేదు. టీడీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు తన విద్యాసంస్థకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు చెల్లించలేదని మోహన్‌బాబు ధర్నాలు చేశారు. వైసిపి అధికారంలోకి వచ్చాక ఫీజు రియంబెర్స్ మెంట్ పాత బకాయిలు పూర్తి స్థాయిలో విడుదల కాకపోయినా నోరు పెదపలేకపోయారు. అలా ఏ విధంగానూ అల్లుడు వరుసయ్యే జగన్ న్యాయం చేయకపోవడంతో గత ఎన్నికలలో ముందు నుండే వైసీపీ పార్టీ కార్యకలాపాలకు దూరమయ్యారు. సరిగ్గా చెప్పాలంటే వైసీపీతో ఆయన తెగతెంపులు చేసుకున్నారనే టాక్ నడుస్తూ వచ్చిందిప్రస్తుతం మోహన్ బాబు తన కుమారుడు మంచు విష్ణు హీరోగా తెరకెక్కుతున్న భారీ బడ్జెట్ మూవీ కన్నప్ప నిర్మాణ పనులు చూసుకుంటున్నారు. మరోవైపు కుటుంబ విభేదాలు తారాస్థాయికి చేరి.. రెండు రాష్ట్రాలలో నమోదవుతున్న కేసులతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎన్నికల ముందు తన పేరు ఎవరు వాడుకోవద్దు అంటూ మోహన్ బాబు లేఖ విడుదల చేశారు. ఏదో తాను పిలుపు ఇస్తే బోల్డు ఓట్లు పడిపోతాయన్నట్లు ఆయన అలా లెటర్ రాయడం పలు విమర్శలకు దారి తీసింది. అయితే ఎన్నికల తర్వాత ఇప్పుడు ఉన్నట్టుండి సంక్రాంతి సందర్భంగా చంద్రబాబు, లోకేష్‌లతో కలిసి దిగిన ఫోటోలతో ఫ్లెక్సీలను, డిజిటల్ బోర్డులను తండ్రి కొడుకులు ఏర్పాటు చేయడం పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్ గా మారింది. ఇక మరో కుమారుడు మంచు మనోజ్ అయితే నేరుగా నారావారిపల్లి కెళ్ళి చంద్రబాబు ఇంట్లో నారా లోకేష్‌ని కుటుంబ సమేతంగా కలిసి వచ్చారు. అయితే 2014 నుంచే మంచు మనోజ్ టీడీపీ నేతలతోను, నారా లోకేష్, జనసేన పార్టీతోను మంచి సంబంధాలనే కలిగి ఉన్నారు. గత ఎన్నికల సమయంలోనూ మోహన్ బాబు విష్ణు ఏ పార్టీకి మద్దతు ఇవ్వకుండా మౌనంగానే ఉండిపోయారు. ఆళ్లగడ్డ టీడీపీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ చెల్లెలు మౌనికారెడ్డిని వివాహమాడిన మంచు మనోజ్ మాత్రం కూటమికి బహిరంగంగానే మద్దతు పలికారు. మంచు ఫ్యామిలీలో ఎవరి లెక్కలు ఎలా ఉన్నా.. ఇప్పటికే రకరకాల సమస్యలతో సతమతమవుతున్న మోహన్ బాబు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో సరికొత్తగా రిలీజ్ చేసిన పొలిటికల్ పోస్టర్లు రాజకీయవర్గాల్లో చర్చనీయాంశంగా మారాయిఇటు కాలేజీ కార్యకలాపాలతో పాటు కన్నప్ప లాంటి భారీ బడ్జెట్ సినిమా రిలీజ్ కి సిద్ధమవుతున్న సమయంలో ప్రభుత్వం నుండి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకూడదనే ఉద్దేశంతోనే తన పాత మిత్రుడు సీఎం చంద్రబాబు నాయుడ్ని ఆలింగనం చేసుకోవడానికి మోహన్‌బాబు పోస్టర్లు రిలీజ్ చేశారన్న టాక్ జోరుగా సాగుతోంది ? దాంతో వైసీపీతో ఇక తనకు సంబంధం లేదని ఆయన డైరెక్ట్‌గానే మెసేజ్ ఇచ్చారని అంటున్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా పొలిటీషియన్లు ? నేరుగా టీడీపీలోకి చేరలేకపోయినా, ఫోటోలు, ఫ్లెక్సీల ద్వారా తాను టిడిపికి దగ్గరయ్యాను అనే సందేశాన్ని ఇవ్వడమే ఆయన ఉద్దేశమని చెప్తున్నారు మోహన్‌బాబు సన్నిహితులు. అయితే ఈ పోస్టర్లపై టీడీపీ నేతలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.. ఆయన పరిస్థితి బాగాలేదు కాబట్టే మళ్ళీ చంద్రబాబుతో ఉన్న ఫోటోలను పెట్టుకున్నారని.. అయితే గతంలో ఆయన గతంలో చంద్రబాబు విషయంలో ఎలా వ్యవహరించారో, ఎంత పరుషంగా మాట్లాడారో మర్చిపోకూడదని సోషల్ మీడియాలో తెలుగు తమ్ముళ్లు పోస్టులు పెడుతున్నారు. మరి చూడాలి పాత మిత్రుడి ఫ్లెక్సీల ఆహ్వానాన్ని టీడీపీ అధినేత ఎలా స్వీకరిస్తారో?

# ఆ బిజెపి ఎమ్మెల్యేకు ఏమైంది.. ఢిల్లీ పెద్దల ఆరా

విశాఖపట్టణం, జనవరి 23, (న్యూస్ పల్స్)

ఏపీలో బిజెపి బలంగా ఉన్న ప్రాంతం విశాఖ. అక్కడ ఉత్తరాది రాష్ట్రాల వారు ఎక్కువగా ఉంటారు. కేంద్ర సంస్థలు అక్కడ ఎక్కువగా ఉండడంతో ఉత్తరాది వారు వచ్చి పని చేస్తుంటారు. అదే సమయంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉత్తరాంధ్రను అన్ని విధాల అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ఉంది. మొన్నటికి మొన్న ప్రధాని మోదీ వచ్చి రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఇంత చేస్తున్నా దానిని ప్రచారం చేయడంలో బిజెపి నేతలు విఫలమవుతున్నారన్న విమర్శ ఉంది. అయితే ప్రచారం చేయడం లేదు సరి కదా.. అడ్డగోలుగా మాట్లాడి అడ్డంగా బుక్ అవుతున్నారు బిజెపి నేతలు. అసలే కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్యాకేజీ విషయంలో విశాఖ స్టీల్ కార్మికులు పెద్దగా సంతృప్తి గా లేరు. ఈ సమయంలో ఎంతో జాగ్రత్తగా మాట్లాడాలి. కానీ విశాఖకు చెందిన ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు కార్మికులను ఉద్దేశించి మీకు దురాశ ఎక్కువ? కేంద్రం మంజూరు చేసిన ప్యాకేజీ నచ్చకుంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి వెళ్లిపోండి అంటూ కామెంట్స్ చేయడంతో.. కార్మికులు మరింత ఆగ్రహానికి గురయ్యారు. అక్కడే ఉన్న కూటమి నేతలు సైతం ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. ఇప్పుడు విష్ణుకుమార్ రాజు కామెంట్స్ విపక్షాలకు అస్త్రంగా మారాయి. ముఖ్యంగా వైసిపి నేరుగా విమర్శలు ఎక్కిపెడుతోంది. విష్ణు కుమార్ రాజు వ్యవహార శైలి వైసిపి పై అభ్యంతరకరంగా ఉంటుంది. ఈయనకు తెలుగుదేశం భావజాలం ఎక్కువ. గతంలో టిడిపి తో బిజెపి విభేదించిన సమయంలో సైతం.. తెలుగుదేశం పార్టీకి అనుకూలంగా మాట్లాడేవారు. అయితే పొత్తు కుదరడంతో.. చంద్రబాబుతో ఉన్న సాన్నిహిత్యంతో విశాఖ ఉత్తర నియోజకవర్గ టికెట్ ను పొందగలిగారు. ఎమ్మెల్యే కావడంతో చంద్రబాబు తప్పకుండా తనకు మంత్రి పదవి ఇస్తారని భావించారు. ఇవ్వక పోయేసరికి కాస్త మనస్థాపానికి గురయ్యారు. అయితే ఇప్పుడు ఎక్కడపడితే అక్కడ అడ్డగోలుగా మాట్లాడుతూ పార్టీకి ఇబ్బందులు తెచ్చి పెడుతున్నారు. విశాఖ ఘటనకు సంబంధించి స్టీల్ కార్మికులపై ఆయన చేసిన కామెంట్స్ ఢిల్లీ వరకు చేరినట్లు సమాచారం. మరోవైపు బిజెపి ఏపీ అధ్యక్ష స్థానాన్ని ఆశిస్తున్నారు విష్ణు కుమార్ రాజు. ఈ సమయంలో ఎంతో జాగ్రత్తగా ఉండాలి. కానీ ఆయన చాలా విషయాల్లో బ్లాస్ట్ అవుతున్నారు. వైసిపి పై విమర్శల వరకు ఓకే. కానీ ఇప్పుడు వ్యవస్థల విషయంలో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తలు అవసరం. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు బిజెపి వైఖరి పై ఆగ్రహంగా ఉన్నారు. విశాఖలో రెండు లక్షల కోట్ల పెట్టుబడులకు సరికొత్త ప్రాజెక్టులు, ఆపై విశాఖ స్టీల్ కు కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. దానిని సానుకూలంగా తీసుకొని ప్రజల మధ్యకు వెళ్లాలి తప్ప.. ఇలా ఓపెన్ కామెంట్స్ చేయడం, సవాల్ చేయడం విష్ణుకుమార్ రాజుకు తగదు. దీనిపై హై కమాండ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిని ఆరా తీసినట్లు తెలుస్తోంది. విష్ణు కుమార్ రాజు ప్రస్తుతం బిజెపి శాసనసభ పక్ష నేతగా ఉన్నారు. వాస్తవానికి బిజెపిలో అత్యంత సీనియర్ కూడా ఆయన. 2014లో పొత్తులో భాగంగా విశాఖ నుంచి గెలిచారు విష్ణు కుమార్ రాజు. శాసనసభలో చంద్రబాబు పట్ల అత్యంత విధేయతగా ఉండేవారు. టిడిపికి అనుకూలమైన ప్రకటనలు చేసేవారు. 2019లో టిడిపిని బిజెపి విభేదించినా.. విష్ణు కుమార్ రాజు మాత్రం టిడిపి పై ఎటువంటి విమర్శలు చేసేవారు కాదు. పైగా అదేపనిగా వైసీపీని టార్గెట్ చేసేవారు. జగన్ పై వ్యక్తిగత విమర్శలు చేసేవారు. అయితే ఏది ఎలాగున్నా విష్ణు కుమార్ రాజు ఆశించినట్టుగా టిడిపి బిజెపి మధ్య పొత్తు కుదిరింది. రాజుగారు ఆశించినట్టే చంద్రబాబు సీఎం అయ్యారు. అయితే తన మంత్రి కోరిక మాత్రం తీరలేదు. పోనీ ఏపీ బీజేపీ చీఫ్ అవుతాం అనుకుంటున్న తరుణంలో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుండడం ఆయనకే మైనస్.

# హైదరాబాద్‌లో విప్రో విస్తరణ

## గోపనపల్లి క్యాంపస్ లో కొత్త ఐటీ సెంటర్

5000 మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు

విప్రో కంపెనీ హైదరాబాద్లో తమ క్యాంపస్ విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని గోపనపల్లి లో కొత్తగా మరో ఐటీ సెంటర్ నెలకొల్పనుంది. దీంతో అదనంగా 5000 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ తో సమావేశమయ్యారు. అనంతరం ఈ కీలక ప్రకటన విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం వృద్ధిలో విప్రో కీలక భాగస్వామి.

విప్రో క్యాంపస్ విస్తరణతో రాష్ట్రంలో సాంకేతిక రంగం మరింత వృద్ధి చెందనుంది. ఐటీ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగనున్నాయి. కొత్త ఐటీ సెంటర్ రాబోయే రెండు మూడేండ్లలో పూర్తవుతుంది. ప్రభుత్వంతో విప్రో చేసుకున్న ఒప్పందంతో ప్రపంచ ఐటీ పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణ ఖ్యాతి మరింత బలోపేతమవుతుంది. విప్రో విస్తరణ ప్రణాళికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. విప్రో లాంటి పేరొందిన సంస్థలకు తగిన మద్దతు ఇచ్చేందుకు, వ్యాపారాలందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందన్నారు. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు, అవకాశాలు సృష్టించడానికి తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేయడం తమకు ఉత్సాహంగా ఉందని ఈ సందర్భంగా విప్రో ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రిషద్ ప్రేమ్‌జీ అన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పాటు ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వామ్యం పంచుకోవాలని మంత్రి శ్రీధర్ బాబు విప్రో కంపెనీని ఆహ్వానించారు.

# గెలిచినా హవా వాళ్లదేనా

విజయవాడ, జనవరి 23, ఆంధ్రప్రదేశ్ లో గత ఎన్నికల్లో జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించింది. జనసేన వంద శాతం స్ట్రయిక్ రేట్ ను సాధించింది. 21 అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించింది. బీజేపీ ఆరు స్థానాల్లోనే గెలిచింది. మిగిలిన అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు గెలిచారు. తెలుగుదేశం పార్టీ గెలిచిన స్థానాలతో పాటు వైసీపీ, బీజేపీ ఓటమి పాలయిన శాసనసభ నియోజకవర్గాల్లో సహజంగా టీడీపీ ఇన్ ఛార్జులదే పై చేయి అయింది. ఎందుకంటే టీడీపీ యాభై వసంతాలు నిండిన పార్టీ. దానికి అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలతో పాటు క్యాడర్ కూడా ఉంది. జనసేన ఆవిర్భవించి పదేళ్లయినా అది క్షేత్ర స్థాయిలో బలోపేతం కాలేదు. జనసేనకు సామాజికవర్గం, అభిమానులు మాత్రమే ఓటు బ్యాంకు. అంతే తప్ప అన్ని నియోజకవర్గాల్లో బలమైన నేతలు లేరు. దాదాపు వందకు పైగా నియోజకవర్గాల్లో జనసేన నేతలను వెతుక్కోవాల్సిన పరిస్థితి నేటికీ ఉంది. అయితే కూటమిగా మూడు పార్టీలు కలసి పోటీ చేయడం, జగన్ ను ఓడించడానికి అందరూ కలసి సమిష్టిగా ఒకరినొకరు సహకరించుకోవడంతో ఇంతటి అద్భుతమైన విజయం సాధించిందన్న అంశంలో ఎవరికీ వేరే ఆలోచన లేదు. అయితే ఆ నియోజకవర్గాల్లో క్యాడర్ మాత్రం ఇప్పుడు ఇబ్బందులు పడుతుంది. టీడీపీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మిత్రపక్షమైన జనసేన నేతలను పట్టించుకోవడం లేదన్న విమర్శలు చాలా చోట్ల నుంచి వినిపిస్తున్నాయి.

ంశ్రీబనీ ఖీవజీట – మూడో రోజు చంద్రబాబు దావోస్ లో పర్యటన టీడీపీ ఎమ్మెల్యేలు తప్పు కాకున్నా... అది టీడీపీ ఎమ్మెల్యేల తప్పు కాదు. ఎవరైనా తమ పార్టీ నేతలకు, తమ పార్టీకి చెందిన వారికే ఎందులోనైనా ప్రాధాన్యత ఇవ్వాలని చూస్తారు. ఇతర పార్టీల నేతలకు వారు మిత్రపక్షమైనా ప్రయోజనాలు చేకూరిస్తే భవిష్యత్ లో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదు. అందుకే టీడీపీ ఎమ్మెల్యేల వైఖరిని కూడా తప్పుపట్టడానికి లేదు. వాళ్లు తమ వారికే న్యాయం చేయాలనుకుంటారు. పదవుల్లోనైనా, కాంట్రాక్టు పనులనైనా వారికే అప్పగించేందుకు సిద్ధమవుతారు. ఇది జనసేన స్థానిక నేతలకు మింగుడు పడటం లేదు.

తూర్పు గోదావరి జిల్లాలోనే ఇలాంటి ఘటనలు అనేకం జరుగుతున్నాయి. దీంతో జనసేన స్థానిక నాయకులు తమకు న్యాయం చేయడం లేదని అధినాయకత్వానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదుజాగా ఉమ్మడి కృష్ణా జిల్లాలో తనకు ప్రాధాన్యత ఇవ్వలేదంటూ జనసేన నేత సంతోష్ ఆత్మహత్యాయత్నం చేసిన ఘటన ఇందుకు ఉదాహరణ. ప్రస్తుతం విజయవాడలో చికిత్స పొందుతున్నారు. జనసేన ప్రాధాన్యత ను తగ్గిస్తున్నారంటూ ఎంఎల్ఏ ముందు ఆత్మహత్య యత్నం చేసిన జనసేన నాయకుడు సంతోష్పరిస్థితి విషమంగా ఉండటంతో విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించి కొనసాగిస్తున్నారు. టిడిపి నాయకుల దురుసు వైఖరిని ప్రశ్నించిన పట్టించుకోకపోవడంతోనే ఆత్మహత్య యత్నానికి సంతోష్ పాల్పడ్డారని స్థానిక జనసేన నేతలు తెలిపారు. ఇలా అనేక నియోజకవర్గాల్లో పరిస్థితులు ఉన్నప్పటికీ పార్టీ నాయకత్వం పట్టించుకోవడం లేదన్న వార్తలు అనేకం వస్తున్నాయి. అందుకే పవన్ ఫీల్డ్ లెవెల్ లో ఫోకస్ చేయకపోతే ఉన్న పార్టీ క్యాడర్ చేజారి పోయే పరిస్థితులు నెలకొన్నాయి

# తొక్కిసలాటపై విచారణ కమిటీ

తిరుపతి, జనవరి 23, ఏపీలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి తొక్కిసలాట ఘటనకు సంబంధించి న్యాయ విచారణకు ఆదేశించింది. తిరుమలలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామివారి ఉత్తర ద్వార దర్శనం 10 రోజులపాటు కల్పించారు. ఈనెల 10 నుంచి 19 వరకు భక్తులు స్వామివారిని ఉత్తర ద్వార దర్శనం గుండా దర్శించుకున్నారు. అయితే ఈ దర్శనాలకు సంబంధించి టోకెన్ల జారీ ప్రక్రియ ఈనెల 9న తిరుపతిలో ప్రారంభించారు. చాలా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓ కేంద్రం వద్ద తొక్కిసలాట జరగడంతో ఆరుగురు భక్తులు చనిపోయారు. పదుల సంఖ్యలో గాయపడ్డారు. తిరుమల చరిత్రలోనే అత్యంత విషాద ఘటన ఇది. అందుకే ప్రభుత్వం సీరియస్ చర్యలకు ఉపక్రమించింది. కొంతమంది అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. మరికొందరిపై బదిలీ వేటు వేసింది. త్వరలో ఈవో తో పాటు అడిషనల్ ఈవో పై చర్యలు ఉంటాయని ప్రచారం నడిచింది. అయితే సరిగ్గా ఇదే సమయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ సత్యనారాయణ మూర్తి నేతృత్వంలో న్యాయవిచారణ జరిపించాలని నిర్ణయించింది. ఆరు నెలల లోగా ఈ ఘటనపై న్యాయవిచ్చారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ ఘటనలో చనిపోయిన వారికి తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డు 25 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందజేసింది. అలాగే తీవ్రంగా గాయపడిన వారికి ఐదు లక్షలు, గాయాలైన వారికి రెండు లక్షలు చొప్పున పరిహారం అందించారు. చనిపోయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగం కూడా ఇచ్చారు. ఆయా కుటుంబాల్లో చదువుకోవాల్సిన పిల్లల బాధ్యతను టీటీడీ తీసుకుంది. అయితే ఈ ఘటన విషయంలో ప్రతిపక్షాల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్న నేపథ్యంలో.. న్యాయ విచారణకు ఆదేశించింది రాష్ట్ర ప్రభుత్వం.గత రెండు వారాలుగా తిరుపతితొక్కిసలాట ఘటనకు సంబంధించి వివాదం కొనసాగింది. ప్రభుత్వంతో పాటు టీటీడీపై విమర్శలు చేసింది వైసిపి. ఇందులో టిటిడి బాధ్యతరాహిత్యం ఉందని స్పష్టమైంది. అయితే ఈ విషయంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కువగా స్పందించారు. టీటీడీ ట్రస్ట్ బోర్డు తప్పకుండా క్షమాపణలు చెప్పాల్సిందేనని తేల్చి చెప్పారు. ట్రస్ట్ బోర్డు చైర్మన్, ఈవో, అడిషనల్ ఈవో అంతా క్షమాపణలు చెప్పాలని కోరారు. స్వయంగా మృతుల కుటుంబాలను పరామర్శించి పరిహారం చెక్కులు అందించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో రెండు బృందాలు మృతుల కుటుంబాల వద్దకు వెళ్లి చెక్కులు పంపిణీ చేశాయి. అయితే ఈ వివాదం ఇప్పుడిప్పుడే సద్దుమణిగింది. అయినా సరే న్యాయవిచారణకు ప్రభుత్వం ఆదేశించడం విశేషం.జస్టిస్ సత్యనారాయణమూర్తి హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి. ఆయన నేతృత్వంలో ఈ తొక్కిసలాట ఘటనకు సంబంధించి విచారణ జరగనుంది. జూలై నాటికి నివేదిక అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే మరోవైపు టీటీడీ విషయంలో కఠిన చర్యలకు దిగేందుకు ప్రభుత్వం సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. సమూల ప్రక్షాళనకు.. టీటీడీలో సమన్వయానికి సైతం ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టనున్నట్లు సమాచారం. ముఖ్యంగా మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

## రాజమండ్రి సమిపంలో కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ఘోర రోడ్డు ప్రమాదం

విశాఖపట్నం నుంచి హైదరాబాద్

వెళుతూ అర్ధరాత్రి సమయంలో రాజమండ్రి గామన్ వంతెన రహా దారిపై కాతేరు- కొంతమూరు మధ్య ప్రమాదం చోటు చేసుకుంది బస్సు బోల్తాపడిన విషయం తెలిసే సరికి జాప్యం జరగడంతో పోలీసులు, ఇతర సహాయక సిబ్బంది అక్కడికి చేరుకునేలోపు క్షతగాత్రుల విలవిల్లాడారు ఆరు అంబులెన్స్ ల్లో క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు విశాఖ,అన్నవరం ప్రాంతాలకు చెందినవారుగా

తెలుస్తోంది క్రేన్ సాయంతో రాత్రి ఒంటి గంట సమయంలో బోల్తాపడిన బస్సును తొలగించి కింద ఉన్న మరికొంతమందిని రక్షించారు వారంతా బస్సు కింద ఖాళీ ప్రదేశంలో ఇరుక్కోవడంతో ప్రాణాలతో బయటపడగలిగారు.ఎస్పీ నరసింహ కిషోర్ ఘటనా స్థలికి చేరుకుని సహాయకచర్యలు పర్యవేక్షించారు గాయపడిన వారిలో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో కాకినాడ జిల్లా ఆసుపత్రికి తరలించారు ప్రమాద సమయంలో 40 మంది ప్రయాణికులు బస్సులో ఉన్నారు. హైదరాబాదులో సాఫ్ట్ వేర్ కంపెనీ లో ఉద్యోగం కోసం పరీక్ష రాస్తే ఎందుకు వెళ్తున్న విశాఖకు చెందిన కళ్యాణి అనే యువతి ఘటనా స్థలంలోని మృతి చెందడంతో తీవ్ర విషాదంగామారింది ప్రమాదానికి కారణం పై రాజమండ్రి త్రీ టౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాఫిక్ కు ఇబ్బందులు కల్పిస్తే చర్యలు తప్పవు

### తేల్చి చెప్పిన మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్

మోండా మార్కెట్, రాంగోపాల్ పేట, బేగంపేట డివిజన్ లలో ఫుట్ పాత్ వ్యాపారులతో న ఎమ్మెల్యే,మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పోలీస్ అధికారులు సమావేశమయ్యారు. నిర్ధేశించిన స్థలాల్లో నే వ్యాపారాలు జరుపుకోవాలని,రోడ్లపైకి వచ్చి ట్రాఫిక్ కు, ప్రజలకు ఇబ్బందులు కల్పిస్తే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. ఫుట్ పాత్ వ్యాపారులు అధికారులకు సహకరించాలని అన్నారు. ట్రాఫిక్ కు ఇబ్బందులు కల్పిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## పటాన్ చెరు కాంగ్రెస్ ధర్నాలో ఉద్రిక్తత

సంగారెడ్డి

గురువారం నాడు పటాన్ చెరు లో జరిగిన కాంగ్రెస్ ధర్నా లో ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు కాంగ్రెస్ నేతలు ప్రయత్నం చేసారు. పోలీసులు అడ్డుకోవడంతో కాంగ్రెస్ కార్యకర్తల తీవ్ర వాగ్వివాదం, తోపులాట జరిగింది. అందుకు నిరసనగా కాంగ్రెస్ నిరసనకారులు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మహిపాల్రెడ్డి క్యాంప్ ఆఫీస్ ముట్టడించారు.

## టెపా ద్వారా యూరోపియన్ మార్కెట్ కు కనెక్ట్ చేయండి కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సిలర్ క్రిస్టెల్లా తో మంత్రి లోకేష్ భేటీ

దావోస్:

కాంటన్ ఆఫ్ వాడ్ స్టేట్ కౌన్సిలర్ క్రిస్టెల్లా లూసియర్ బ్రాడర్డ్ తో రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ దావోస్ బెల్వేడేర్ లో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లోని కీలక రంగాల్లో స్విస్ కంపెనీలను ఆహ్వానించండానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉ ంది. స్విస్ నుంచి సాంకేతిక వస్త్రాలు, యంత్రాల తయారీ, హార్డ్ వేర్, ఎలక్ట్రానిక్స్, రైలు, రైలు విడిభాగాల తయారీ, ఫార్మాస్యుటికల్స్, వైద్య పరికరాల తయారీలో ఆర్ అండ్ డి హబ్ లు, విశ్వవిద్యాలయాల సహకారాన్ని కోరుకుంటున్నాం. ట్రేడ్ అండ్ ఎకనమిక్ పార్టనర్ షిప్ అగ్రిమెంట్ (ఽఇఖం) ద్వారా స్థానిక తయారీదారులు యూరోపియన్ మార్కెట్ కు కనెక్ట్ చేసేలా సహకారం అందించండి. ఇంజనీరింగ్, హెల్త్ సైన్సెస్, రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పరిశోధనలకు సహకరించాలని మంత్రి లోకేష్ కోరారు. క్రిస్టెల్లా మాట్లాడుతూ... రూ.6.2 లక్షల కోట్ల స్థూల జాతీయోత్పత్తో స్విట్జర్లాండ్ జిడిపిలో మేం 11శాతం వాటా కలిగి ఉన్నాం. నెస్లే, ఫిలిప్ మోరీస్, మెడ్ ట్రానిక్స్, లాజి టెక్ ఇంటర్నేషనల్, డెబియోపామ్ ఇంటర్నేషనల్ వంటి కంపెనీలు మా ప్రాంతంలో గ్లోబల్ ప్లేయర్లుగా ఉన్నాయి. ఎపి కీలకరంగాల్లో స్విస్ కంపెనీల పెట్టుబడులకు మా వంతు సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

# అమరావతి నిర్మాణం పై కూటమి ఫోకస్



విజయవాడ, జనవరి 23, అమరావతి రాజధాని నిర్మాణం పై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్ర ప్రభుత్వం సైతం ప్రత్యేకంగా దృష్టి సారించింది. నిధుల విడుదలకు ముందుకు వచ్చింది. బడ్జెట్లో 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకు తోపాటు ఏసియన్ డెవలప్మెంట్ బ్యాంకు ద్వారా ఈ నిధులు అందించేందుకు నిర్ణయించింది. తొలి విడతగా మూడు వేల కోట్లు విడుదలకు ప్రపంచ బ్యాంకు అంగీకరిస్తూ లేఖ రాసింది. మరి కొద్ది రోజుల్లో పనుల ప్రారంభానికి అన్ని రకాల కసరత్తు చేస్తోంది కూటమి ప్రభుత్వం. సరిగ్గా ఇటువంటి సమయంలోనే హడ్కో ఇవాళ అమరావతి రాజధాని నిర్మాణానికి రుణం మంజూరు విషయమై కీలక నిర్ణయం తీసుకుంది. హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ( హడ్కో) ఈరోజు ముంబైలో సమావేశం అయింది. సంబంధిత బోర్డు సమావేశంలో అమరావతికి 11 వేల కోట్ల రూపాయల రుణం మంజూరు చేయాలని డిసైడ్ అయ్యింది. సంప్రదింపులు తర్వాత హడ్కో రుణం ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు మంత్రి నారాయణ ప్రకటించారు.

అమరావతి రాజధాని నిర్మాణం ఎక్కడ నిలిచిపోయిందో.. అక్కడి నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఇంకోవైపు భారీగా నిధులు సమకూరుతున్నాయి. ప్రపంచ బ్యాంకుతో పాటు ఆసియన్ డెవలప్మెంట్ బ్యాంక్ కేంద్ర ప్రభుత్వ గ్యారంటీతో 15 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు అంగీకరించాయి. రాజధాని ప్రాంతంలో పర్యటించిన ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు స్థానికంగా ఉన్న పరిస్థితులను అధ్యయనం చేశాయి. రుణం ఇచ్చేందుకు అంగీకారం తెలిపాయి. ప్రపంచ బ్యాంకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. మిగతా ఆర్థిక సంస్థలు సైతం సాయం ఇచ్చేందుకు ముందుకు వస్తున్నాయి.గత అనుభవాల దృష్ట్యా.. వీలైనంత త్వరగా అమరావతి రాజధాని నిర్మాణ పనులు పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కేంద్ర ప్రభుత్వం సైతం రోడ్డు, రైల్వే ప్రాజెక్టులను మంజూరు చేసింది. అమరావతి తో అనుసంధానిస్తూ కీలక ప్రాజెక్టుల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులతో పాటు.. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులను సైతం పూర్తి చేయాలని నిర్ణయించింది. ఏకకాలంలో పనులు పూర్తి చేయడం ద్వారా వీలైనంత త్వరగా అమరావతి రాజధాని ఏపీ ప్రజలకు అందుబాటులోకి రానుంది.ప్రైవేటు సంస్థలు సైతం అమరావతిలోప్రైవేటు సంస్థల ఏర్పాటు సైతం చురుగ్గా చేపట్టాలని ప్రభుత్వం సంకల్పంతో ఉంది. గతంలో చాలా సంస్థలు తమ కార్యకలాపాలను మొదలు పెట్టేందుకు సిద్ధపడ్డాయి. కానీ అప్పట్లో వైసీపీ సర్కార్ అమరావతి రాజధాని నిర్మాణాన్ని నిలిపివేయడంతో వెనక్కి తగ్గాయి. ఇప్పుడు కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని నిర్మాణ పనులకు అడుగులు పడుతున్నాయి. దీంతో సదరు సంస్థలు సైతం తమకు కేటాయించిన స్థలాల్లో నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధపడుతున్నాయి. మొత్తానికైతే అమరావతి రాజధానికి ఒక మహర్దశ వచ్చినట్టే.

అమరావతి మినహా.. రిజిస్ట్రేషన్లు పెంపు

ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది.ఏపీలో ఫిబ్రవరి 1 నుంచి భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచుతున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రకటించిన విషయం తెలిసిందే. గ్రోత్ సెంటర్ల ఆధారంగా 0-20 శాతం రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరగనున్నాయి. ఛార్జీల పెంపుపై ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినట్లు సమాచారం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై చర్చ జరుగుతుంది. జనవరి 1 నుంచి రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయనే ప్రచారం కూడా జరిగింది. అయితే దీనిపై రెవెన్యూ మంత్రి అనగాని స్పష్టత ఇస్తూ..ఫిబ్రవరి నుంచి కొత్త రిజిస్ట్రేషన్ ఛార్జీలు అమలవుతాయని చెప్పారు. అమరావతి ప్రాంతంలో భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంపుపై మినహాయింపు ఇవ్వాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సమాచారం. భూముల మార్కెట్ విలువ, రిజిస్ట్రేషన్ బుక్ విలువ మధ్య ఎక్కువ తేడా ఉందని ప్రభుత్వం గుర్తించింది. రిజిస్ట్రేషన్ బుక్ విలువ పెంచి రిజిస్ట్రేషన్ రేట్లు నిర్ణయించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని సమాచారం. వ్యవసాయ భూములను రియల్ ఎస్టేట్, ఇతర అవసరాల కోసం అభివృద్ధి చేసేందుకు నిబంధనలు సులభతరం చేయనున్నారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి భూముల రిజిస్ట్రేషన్ విలువ పెంచే విధంగా ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంపుపై త్వరలో సీఎం చంద్రబాబు స్పష్టత ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అధికారుల కసరత్తు పూర్తికాకపోతే ఛార్జీల పెంపు మరికొన్ని రోజులు ఆలస్యం అయ్యే ఛాన్స్ ఉంది. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో భూమి విలువ కంటే రిజిస్ట్రేషన్ విలువలో వ్యత్యాసాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీటిని సరిచేయాలని నిర్ణయించింది. ఇందులో మార్పుల కారణంగా భూముల రిజిస్ట్రేషన్ విలువలు పెరిగే చోట సగటున 0 శాతం నుంచి 20 శాతం వరకు పెంపుదల ఉంటుంది. పలు ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఛార్జీలు తగ్గే అవకాశం కూడా ఉంది.

## పాలకుర్తి బస్టాండ్ ను సందర్శించి పరిశీలించిన సీఐ మహేందర్ రెడ్డి

జనగామ

పాలకుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ ను సందర్శించి ప్రయాణికులతో బస్టాండ్ సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులకు సౌకర్యార్థం బస్టాండ్ లో అన్ని సదుపాయాలతో ఏర్పాటు చేశామని ప్రయాణికులకు తెలియజేశారు. బస్ డ్రైవర్లను కూడా బస్టాండ్ లోనే బస్సు ఆపాలని రాజీవ్ చౌరస్తా వద్ద బస్సులు ఆపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కాబట్టి బస్సులు ప్రతి ఒక్కటి బస్టాండ్ లోనే ఆపి ప్రయాణికులకు గమ్యస్థానాలకు జాగ్రత్తగా చేరవేయాలని పాలకుర్తి బస్టాండ్ పాయింట్ కంట్రోలర్ కు సూచనలు చేశారు, అలాగే బస్టాండ్ ప్రాంగణాన్ని మొత్తం కలియ తిరుగుతూ పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు, బస్టాండ్ పునరుద్ధరణలో విశేష కృషి చేసిన ఎస్ఐ లింగారెడ్డిని ప్రశంసించారు.

# కడప ఫ్యాన్ లో ఉక్కపోత



కడప, జనవరి 23, (న్యూస్ పల్స్)

పులివెందుల ఈ పేరు వింటేనే ముందుగా గుర్తొచ్చేది వైయస్ రాజశేఖర్ రెడ్డి. ఆ కుటుంబానికి అడ్డాగా మారింది పులివెందుల. నాలుగున్నర దశాబ్దాలుగా ఆ కుటుంబం చేతిలోనే ఉంది పులివెందుల నియోజకవర్గం. కడప జిల్లాలో కూడా ఆ కుటుంబ ప్రభావం అధికం. అటువంటిది ఈ ఎన్నికల్లో పునాదులు మొత్తం కదిలిపోయాయి. పులివెందులలో సైతం జగన్ మెజారిటీ గణనీయంగా తగ్గింది. ఉమ్మడి కడప జిల్లాలో పది అసెంబ్లీ సీట్లకు గాను ఏడు స్థానాల్లో కూటమి ఘన విజయం సాధించింది. ఇటువంటి పరిస్థితుల్లో కడప జిల్లాలో తెలుగుదేశం పార్టీ ప్రత్యేక ఫోకస్ పెట్టింది. కానీ పులివెందుల నియోజకవర్గానికి వచ్చేసరికి మాత్రం ఇప్పటికీ వైసీపీ హవా నడుస్తోంది. దానికి కారణం తెలుగుదేశం పార్టీలో నెలకొన్న వర్గ విభేదాలే. పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి ఉంది. ఫలితంగా ఇక్కడ టిడిపి సంస్థాగతంగా బలోపేతం కాకపోగా.. పార్టీకి మరింత నష్టం జరుగుతోందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

2019 ఎన్నికల్లో వైసీపీఘనవిజయం సాధించింది. 151 స్థానాల్లో గెలుపొంది తెలుగుదేశం పార్టీని ఉక్కిరి బిక్కిరి చేసింది. టిడిపి కేవలం 23 స్థానాలకు మాత్రమే పరిమితమైంది. కుప్పంలో చంద్రబాబు మెజారిటీ కూడా తగ్గింది. అప్పుడే వైసిపి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది కుప్పంపై. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా విజయం సాధించింది. మునిసిపల్ ఎన్నికల్లో సైతం వన్ సైడ్ అన్నట్టు పరిస్థితి మారింది. నియోజకవర్గ ఇన్చార్జ్ భరత్ ను ఎమ్మెల్సీ చేసింది. ఆపై సీనియర్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యవేక్షణ కొనసాగింది. ఒకవైపు రాజకీయంగాను, ఇంకోవైపు పాలనా పరంగాను కుప్పంపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది వైసిపి. చంద్రబాబు లాంటి సీనియర్ నేతనే ఇరుకునపెట్టే విధంగా అప్పటి వైసీపీ సర్కార్, ఆ పార్టీ నేతలు వ్యవహరించారు. అయితే అప్పట్లో వైసీపీ వ్యవహరించిన మాదిరిగానే.. ఇప్పుడు పులివెందులలో టిడిపి అనుసరించడానికి ఛాన్స్ ఉంది. కానీ ఇక్కడ నేతల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి.ఈ ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ పై పోటీ చేశారు బిటెక్ రవి. జగన్ మెజారిటీని తగ్గించగలిగారు. అయితే ఎన్నికల ఫలితాలు వచ్చిన తరువాతే ఇక్కడ విభేదాలు పెరుగుతున్నాయి. ఎన్నికల కు ముందు వైసీపీ హవాలో సైతం బీటెక్ రవి దూకుడుగా వ్యవహరించారు. చాలా రకాల కేసులు కూడా ఎదుర్కొన్నారు. ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడ్డారు. అయితే ఇప్పుడు అధికారంలోకి రావడంతో అదే స్థాయిలో దూకుడు కనబరుస్తున్నారు. కానీ ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి తాను సైతం అన్నట్టు ముందుకు వస్తున్నారు. దీంతో విభేదాలు తారాస్థాయికి చేరుతున్నాయి.ప్రస్తుతం పులివెందులలో టిడిపి పట్టు బిగించే పరిస్థితి కనిపిస్తోంది. అందుకు అవకాశం కూడా ఉంది. కానీ ఎందుకో సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు టిడిపి నేతలు. అదే సమయంలో టిడిపి హై కమాండ్ పులివెందుల పై దృష్టి పెట్టడం లేదన్న విమర్శ ఉంది. కొద్ది రోజుల కిందట టిడిపి నేతల మధ్య గట్టి వార్ నడిచింది. ఇద్దరు నేతల అనుచరుల మధ్య ముష్టి యుద్ధం జరిగింది. అయినా సరే హై కమాండ్ ఎటువంటి దిద్దుబాటు చర్యలకు దిగలేదు. ఇద్దరు నేతలను పిలిచి మాట్లాడలేదు. ఇలానే కొనసాగితే పులివెందుల నియోజకవర్గంలో ఇబ్బందులు తప్పేలా లేవు.

## శానిటేషన్ దుకాణంలో అగ్ని ప్రమాదం

మేడ్చల్

మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఉదయం అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు వివరాలు ప్రకారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని జాతీయ రహదారి పక్కన క్లాసిక్ డాబా వద్ద ఉన్న పోలిక్యాబ్ శానిటేషన్ ఎలక్ట్రికల్ షాప్ లో ఒక్కసారిగా మంటలు అంటుకున్నాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక సిబ్బంది ఒక ఫైర్ ఇంజన్లతో మంటలు ఆర్పడానికి ప్రయత్నిస్తున్నారు. సుమారుగా కోటి కి పైగా ఆస్తి నష్టం ఉంటుందని షాప్ యజమాని తెలిపారు.ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు

## అక్రమ నిర్మాణాల తొలగింపు పాతబస్తీనుంచి మొదలు పెట్టాలి: దానం నాగేందర్

హైదరాబాద్అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు. పేదల ఇండ్లను అధికారులు తొలిగించడం సరైంది కాదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. గురువారం నాడు ఆదర్శ నగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అయన ఖైరతాబాద్ , సోమాజిగూడ డివిజన్ కు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓల్డ్ సిటీ లో అక్రమ నిర్మాణాలు కనిపించడం లేదా. మొదలు పెడితే అక్కడి నుండే తొలగింపులు చేయాలి. అధికారుల వైఖరి వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోంది. హైదరాబాద్ లో పుట్టి పెరిగిన వాడిని... హైదరాబాద్ ప్రజలకు అన్యాయం జరిగితే చూస్తూ ఉండలేను. పేద ప్రజల జీవనాధారం దెబ్బతిస్తే , వారికి అండగా ఉంటాను. అధికారులు తామే సుప్రీం అనుకుంటున్నారు. అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తే ఆ ప్రభుత్వాలు మనుగడ ఉండదు. ప్రభుత్వ ఆధీనంలో అధికారులు పని చేయాలి. హైడ్రా చెరువులను కాపాడటానికి పని చేస్తుంది , దానిని స్వాగతిస్తున్నాను. పబ్లిక్ నోటీస్ ఇచ్చి , కూల్చివేతలు చేయాలని అన్నారు.

## సీఎంసూర్య ఘర్ ముఫ్త్ బీజిలి యోజన పథకం ప్రారంభించిన కలెక్టర్ లక్ష్మీషా

గన్నవరం

విజయవాడ రూరల్ ఎనికేపాడు గ్రామంలో వీర రాఘవయ్య ఇంటి గృహము పై ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా గురువారం ప్రారంభించారు.

జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పీఎం సూర్య ఘర్ జిల్లాలోనే కాకుండా రాష్ట్ర మొత్తం పెద్ద ఎత్తున ప్రారంభించాలి. ఈ పథకం ఎస్సీ ఎస్టీలకు పూర్తి ఫ్రీ కాస్ట్ తో లబ్ధి చేకూరుతుంది. ఈ పథకం ముఖ్య ఉద్దేశం విద్యుత్ శక్తి లేకుండా సూర్య రశ్మీ సోలార్ ద్వారా పవర్ ఉత్పత్తి అవుతుంది. ఇప్పటికే ఎన్టీఆర్ జిల్లాలో 60 వేల మంది రిజిస్టర్ చేసుకున్నారు. సంవత్సరానికి జిల్లాలో రెండు లక్షలు కుటుంబాలకు టార్గెట్ పెట్టుకున్నాం. ఈ పథకంలో 78 వేల వరకు ఫ్రీ సబ్సిడీ ఉంది మిగతా అమౌంట్ బ్యాంకు లోన్ ద్వారా కూడా చెల్లించుకోవచ్చు. త్రీ కిలో వాట్స్ సోలార్ పథకం ద్వారా నెలకి 360 యూనిట్లు పవర్ ఉత్పత్తి అవుతుందని అన్నారు.


భారత శక్తి

శుక్రవారం, 24 జనవరి 2025

# భారత అణుశక్తి పితామహుడు హోమి జహంగీర్ బాబా -నేడు ఆయన వర్ధంతి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

హోమీ జహంగీర్ భాభా 1909 అక్టోబరు 30 బొంబాయి లో ఒక సంపన్న పార్సీ కుటుంబంలో జన్మించారు. బాబా భారతీయ కేంద్రక భౌతిక శాస్త్రవేత్త, వ్యవస్థాపక డైరక్టరు, టాటా ఇనిస్టిట్యూట్




ఆఫ్ ఫండమెంటాల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్) లో భౌతిక శాస్త్ర అధ్యాపకునిగా పనిచేసాడు. అతనిని "భారత అణు కార్యక్రమానికి పితామహుడు" అని పిలుస్తారు. అతను భాభా అటామిక్ ఎనర్జీ ఎస్టాబ్లిష్మెంట్, ట్రోంబే (ఏఈఈటి) కు వ్యవస్థాపక డైరెక్టర్. అతని గౌరవార్థం ఆ సంస్థకు భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ అని పేరు పెట్టారు. భారత అభివృద్ధికి మూలస్తంభాలుగా ఉన్న టీఐఎఫ్ఆర్, ఏఈఈటి అణ్వాయుధాల సంస్థలకు అతను డైరెక్టర్‌గా పర్యవేక్షించాడు. అతనికి ఆడమ్స్ ప్రైజ్ (1942), పద్మభూషణ (1954) పురస్కారాలు లభించాయి. 1951, 1953?1956లలో అతను భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతికి నామినేట్ చేయబడ్డాడు.

భాభా సాధారణంగా భారత అణుశక్తికి పితామహుడిగా గుర్తించబడ్డాడు. అంతేకాకుండా, యురేనియం నిల్వల కంటే దేశంలోని విస్తారంగా లభ్యమవుతున్న థోరియం నిల్వల నుండి శక్తిని వెలికి తీయడంపై దృష్టి సారించే వ్యూహాన్ని రూపొందించిన ఘనత ఆయనకు ఉంది. ఈ థోరియం కేంద్రీకృత వ్యూహం ప్రపంచంలోని అన్ని దేశాల కంటే భిన్నంగా ఉంది. ఈ వ్యూహాత్మక లక్ష్యాన్ని సాధించడానికి భాభా ప్రతిపాదించిన విధానం భారతదేశం యొక్క మూడు దశల అణు విద్యుత్ కార్యక్రమంగా మారింది. 1966 జనవరి 24 న మోంట్ బ్లాంక్ సమీపంలో ఎయిర్ ఇండియా ఫ్లైట్ 101 కూలిపోవడంతో హోమి జె. భాభా మరణించాడు.

## జనగణమన ను జాతీయ గీతంగా స్వీకరించింది ఈరోజే. -1950 జనవరి 24

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

జనగణమన భారత జాతీయగీతం. నోబెల్ బహుమతి గ్రహీత, రవీంద్రనాథ్ టాగోర్ రాసిన బెంగాలీ గీతం లోని మొదటి భాగం ఇది. 1911లో మొదటి సారిగా పాడిన ఈ గీతాన్ని 1950 జనవరి 24 న జాతీయగీతంగా రాజ్యాంగ సభ స్వీకరించింది. ఈ గీతానికి సంగీత బాణీ కూడా ఠాగూర్ సృష్టించాడు. బాణీ కనుగుణంగా ఈ గీతాలాపన చేసేందుకు 52 సెకండ్లు పడుతుంది. అప్పుడప్పుడు మొదటి, చివరి పాదాలను మాత్రమే పాడే పద్ధతి కూడా ఉంది. దీనికి 20 సెకండ్లు పడుతుంది.

ఠాగూర్ జనగణమనను 1919 లో మదనపల్లెలో ఆంగ్లములోకి తర్జుమా చేశాడని భావిస్తారు. ఈ తర్జుమా ప్రతి నేటికినీ బీసెంట్ థియోసాఫికల్ కాలేజి మదనపల్లెలో యున్నది. మొదటిసారి బహిరంగంగా జనగణమన గీతాన్ని ఆలపించింది మదనపల్లెలోనే. 1919 ఫిబ్రవరి 28న తన స్నేహితుడు, బిసెంట్ థియోసాఫికల్ కాలేజి ప్రిన్సిపాలు అయిన జేమ్స్ హెచ్. కజిన్స్ కోరిక మేరకు కొంత మంది విద్యార్థులను పోగు చేసుకొని జనగణమనను బెంగాలీలో ఆలపించాడు.

జనగణమన-అధినాయక జయ హే భారతభాగ్యవిధాతా!

పంజాబ సింధు గుజరాత మరాఠా ద్రావిడ ఉత్కళ బంగ

వింధ్య హిమాచల యమునా గంగా ఉచ్ఛలజలధితరంగ

తవ శుభ నామే జాగే, తవ శుభ ఆశిష మాగే,

గాహే తవ జయగాథా?

జనగణమంగళదాయక జయ హే భారతభాగ్యవిధాతా!

జయ హే, జయ హే, జయ హే, జయ జయ జయ జయ హే??తెలుగులో అర్థం : పంజాబు, సింధు, గుజరాత్ మహారాష్ట్ర లతో కూడిన పశ్చిమ తీర ప్రాంతాము

తెలుగు, కన్నడ, తమిళ, మలయాళ, తుళు భాషలతో కూడిన ద్రావిడ ప్రాంతము

ఒరిస్సా మొదలైన రాష్ట్రాలతో కూడిన తూర్పు తీర ఉత్కల ప్రాంతముఈశాన్య రాష్ట్రాలతో కూడిన బెంగాల్ ప్రాంతము..వింధ్య హిమాలయ పర్వతాలు,యమున గంగలుపై కంటే ఎగసే సముద్ర తరంగాలుఇవన్నీ..తమరి శుభ నామమే తలుచుకుంటూ ఉన్నాయితమరి శుభ ఆశిస్సుల నే కోరుకుంటున్నాయితమరి విజయగాథనే పాడుకుంటున్నాయిఓ జనసమూహాల మనసుల అధినాయక..మీకు జయము!ఓ భారత భాగ్య విధాత, మీకు జయము! నిత్య జయవ

# కమలం... ఎవరి పరం...

విజయవాడ, జనవరి 23, ( ఏపీ బీజేపీలో జిల్లా అధ్యక్షుల ఎంపిక పూర్తి కావడంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే దానిపై విస్తృతంగా చర్చ జరుగుతోంది. పురందేశ్వరి స్థానంలో మరొకరికి అవకాశం కల్పిస్తారని ప్రచారం జరుగుతున్నా ఆమెను కొనసాగించ అవకాశాలు లేకపోలేదని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి.బీజేపీ అధ్యక్ష పీఠంపై కన్నేసిన వారిలో విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే, మాజీ కేంద్ర మంత్రి సుజనా చౌదరి, ప్రస్తుతం ఏపీ క్యాబినెట్‌లో ఉన్న సత్యకుమార్ యాదవ్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి.ఏపీ బీజేపీ అధ్యక్ష పదవి కోసం సుజనా చౌదరి కొన్ని రోజులుగా ప్రయత్నాలు చేస్తున్నారు. కేంద్ర మంత్రిగా పనిచేసిన సుజనా చౌదరి విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని భావించినా ఆయన చివరకు పశ్చిమ ఎమ్మెల్యే టిక్కెట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత మంత్రి వర్గంలో కూడా చోటు దక్కలేదు. బీజేపీ తరపున సత్య కుమార్ యాదవ్‌కు క్యాబినెట్‌లో చోటు దక్కింది.ఏపీలో సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్న బీజేపీ గత పదేళ్లుగా రకరకాల ప్రయోగాలు చేసింది. తొలుత కాపు సామాజిక వర్గాన్ని దరి చేర్చుకుంటే బీజేపీకి రాజకీయంగా కలిసి వస్తుందని ఆ పార్టీ భావించింది. అందులో భాగంగా సోము వీర్రాజు, కన్నా లక్ష్మీనారాయణలకు అధ్యక్ష బాధ్యతలు దక్కాయి. సామాజిక సమీకరణల్లో బీజేపీ ప్లాన్ పెద్దగా వర్కౌట్ కాకపోవడంతో చివరకు పురందేశ్వరికి అధ్యక్ష బాధ్యతలు దక్కాయి.పురందేశ్వరి సారథ్యంలోనే సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికల్లో టీడీపీతో బీజేపీ జట్టు కట్టడంలో పురందేశ్వరి ప్రయత్నాలు కొంత మేరకు ఉన్నాయి. ఆ తర్వాత టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఎన్నికల్లో పోటి చేయడం, సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు ఘన విజయం సాధించడం తెలిసిందే. పురంధేశ్వరి తర్వాత ఆ పార్టీ అధ్యక్ష పగ్గాలు ఎవరికి దక్కుతాయనే చర్చ కొంత కాలంగా బీజేపీలో సాగుతోంది. ఈ క్రమంలో



రెండ్రోజుల క్రితం అన్ని జిల్లాల్లో అధ్యక్ష ఎన్నికలు కొలిక్కి రావడంతో రాష్ట్ర పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఎవరికి దక్కుతాయనే చర్చ మొదలైంది.ప్రస్తుతం పార్టీ అధ్యక్షురాలిగా ఉన్న పురందేశ్వరి 2023 జూలైలో ఈ బాధ్యతలు చేపట్టారు. నెలాఖరులోగా కొత్త జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవాల్సి ఉంటుంది. నెలాఖరులోగా ఏపీ కొత్త అధ్యక్షుడిని నియమిస్తారని ఆ పార్టీలో ప్రచారం జరుగుతోంది. పురంధేశ్వరిని కొనసాగిస్తారనే వాదనలు కూడా ఉన్నాయి. విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, మంత్రి సత్యకుమార్ యాదవ్, డాక్టర్ పార్థసారధి, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్‌తో పాటు రేసులో మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి పేరు కూడాఉంది.ప్రస్తుతం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో నిమగ్నమైన ఉన్న ఆ పార్టీ అగ్రనేతలు కొత్త అధ్యక్షుడి నియామకంపై అభిప్రాయాలు తెలపాలని రాష్ట్ర పార్టీ నేతలకు సూచించినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలో ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. సోము వీర్రాజు వంటి నేతలు కూడా ఢిల్లీలో తన ప్రయత్నాల్లో ఉన్నారు. ఏపీలో సొంతంగా ఎదగాలని కొన్నేళ్లుగా ప్రయత్నిస్తోన్న బీజేపీ ఈసారి ఎవరికి ఛాన్స్ ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

========================

# జీవీఎల్ గాయాబ్....

గుంటూరు, జనవరి 23,

జీవీఎల్ నరసింహారావు.. ఐదేళ్ల క్రితం వరకు ఆయనెవరో తెలియదు. ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభ నామినేట్ అయి విశాఖలో తిష్టవేసి రాజకీయాలు చేస్తూ ఒక్కసారిగా లైమ్‌లైట్‌లోకి వచ్చేశారు. ప్రెస్‌మీట్లు పెట్టి స్టేట్‌మెంట్లు ఇస్తూ తెగ హడావుడి చేసేవారు. ఇప్పుడు ఆయన రాజ్యసభ పదవీ కాలం ముగిసింది. మాజీ ఎంపీ అయిపోయారు జీవీఎల్.దాంతో ఒక్కసారిగా ఆయన సైలెంట్ అయిపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పత్తా లేకుండా పోయారు జీవీఎల్. బీజేపీ కార్యక్రమాల్లో గానీ, ఇటు కూటమి యాక్టివిటీలో కానీ కనిపించడం లేదు. చివరకు ప్రధాని మోదీ విశాఖ పర్యటనకు వచ్చినా ఆయనకు పెద్దగా ప్రాధాన్యత లేకుండా పోయింది. వైసీపీ హయాంలో మోదీ విశాఖకు వస్తే జీవీఎల్ తెగ హడావుడి చేసేవారు. ప్రధాని ప్రసంగాన్ని కూడా ఆయనే తెలుగులోకి అనువాదం చేశారు. ఇటీవల మోదీ విశాఖ టూర్‌కు వస్తే జీవీఎల్ కానరాకపోగా, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రధాని స్పీచ్‌ను తెలుగులోకి అనువదించారు.పండుగ సందర్భంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించి విశాఖ ప్రజలను జీవీఎల్ ఆహ్వానించారు. ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్ లో సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా కార్యక్రమాలు ఏర్పాటు చేసి మళ్లీ తెరమీదకు వచ్చే ప్రయత్నం స్టార్ట్ చేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఉన్నప్పుడు కూడా ఎన్నికలకు ముందు జీవీఎల్ ఇదే వేదికగా సంక్రాంతి సంబరాలతో హడావుడి చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల నుంచి చందాలు తెచ్చి పండుగ పేరుతో ఆర్భాటం చేశారటన్న టాక్ కూడా ఉంది.ఎన్నికల ముందు కనుమరుగైన జీవీఎల్ మళ్లీ సంక్రాంతి సంబరాలతో ప్రత్యక్షం కావడం టాపిక్ మారింది. దాదాపుగా ఏడాది తర్వాత విశాఖలో సంక్రాంతి సెలబ్రేషన్స్‌తో ఆయన రీఎంట్రీ ఇవ్వడం వెనుక కారణమేంటన్న దానిపై ఆరా తీస్తున్నాయి రాజకీయ వర్గాలు. ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేకుండా సంబరాలు ఎందుకు నిర్వహిస్తారన్న చర్చ జరుగుతోంది.అయితే ఇందుకు బలమైన కారణమే ఉందట. ఎన్నికలకు ముందు ప్రజల్ని ఆకర్షించేందుకు వేడుకలు చేసి, ఇప్పుడు చేయకపోతే రాజకీయ అవకాశవాది అనే ముద్ర పడే ప్రమాదం ఉందని భావించి ఈ సారి కూడా వేడుకలు చేసి ఉంటారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉనికి చాటుకోవడం కోసం ఇలాంటి ట్రిక్స్ చేయడం షరా మామూలేనని బీజేపీ వర్గాలు కూడా



లైట్ తీసుకుంటున్నాయట.యూపీ కోటాలో రాజ్యసభకు నామినేట్ అయిన జీవీఎల్ నరసింహారావు..ఆ తర్వాత విశాఖలో నివాసం ఏర్పాటు చేసుకుని, ఆఫీసు పెట్టి యాక్టివిటీ నడిపించారు. గత ఎన్నికల్లో బీజేపీ తరుపున విశాఖ ఎంపీగా పోటీ చేయాలని ఉవ్విళ్లూరారట. టీడీపీ, జనసేన జతకట్టినా విశాఖ ఎంపీ టికెట్ తనకే వస్తుందంటూ గ్రౌండ్ వర్క్ కూడా చేశారు.కుల సంఘాల నేతలతో సమావేశాలు పెట్టి, బీసీ కోటా కోసం వారిని ఢిల్లీకి తీసుకువెళ్లడంతో పాటు, రైల్వే సంబంధిత ఇష్యూస్‌పై అధికారులతో సంప్రదింపులు, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం, కేంద్రం నుంచి నిధులు తెస్తానంటూ హడావుడి చేశారు. కూటమిలో టీడీపీ నుంచి విశాఖ ఎంపీ అభ్యర్థిగా భరత్ పేరు ఖరారైనా సరే టికెట్ తనకే వస్తుందంటూ విశాఖలో స్వాగత ర్యాలీలు కూడా చేయించుకున్నారు. కానీ చివరకు జీవీఎల్‌కు ఆశాభంగం తప్పలేదు. ఎప్పుడైతే టికెట్ దక్కలేదో విశాఖలో పత్తా లేకుండా పోయారు. పార్టీ మీటింగ్‌లలో కూడా కనిపించడం మానేశారు జీవీఎల్.సంక్రాంతి సంబరాల పేరుతో జీవీఎల్ నరసింహారావు మళ్లీ తెరమీదకు రావడం అయితే ఆసక్తికర చర్చకు దారి తీసింది. అవకాశవాద రాజకీయ నాయకుడు అనే ముద్ర తొలగించుకోవడానికే ఈ వేడుకలు చేశారా..సరికొత్తగా మరో పొలిటికల్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయబోతున్నారా..? అన్నది ఆసక్తి రేపుతోంది. జీవీఎల్ రాజకీయ అడుగులు ఎటువైపు పడబోతున్నాయో వేచి చూడాలి మరి.

# దుబ్బాకలో అన్నచెల్లెళ్ళ మధ్య చిచ్చు పెట్టిన రాజకీయాలు

అన్నచెల్లెళ్లను కలిపిన దుబ్బాక చివరి మున్సిపల్ సమావేశం

ఐదేళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని భావోద్వేగానికి లోనైన అన్నాచెల్లెళ్ళుఆత్మీయ ఆలింగనం చేసుకుని కన్నీటి పర్యంతమవడంతో కంటతడి పెట్టిన తోటి కౌన్సిలర్లు

దుబ్బాకదుబ్బాకలో అన్నచెల్లెళ్ళ మధ్య రాజకీయాలు నిప్పు పెట్టాయి. దూరం చేసాయి. చివరకు దుబ్బాక చివరి మునిసిపల్ భేటీ ఆఅన్నచెల్లెళ్లను కలిపింది. ఐదేళ్ల తర్వాత ఒకరినొకరు కలుసుకొని అన్నాచెల్లెళ్ళు భావోద్వేగానికి లోనయ్యారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 2,3 వార్డులలో స్వతంత్ర అభ్యర్థిగా అన్న మల్లారెడ్డి, బీఆర్ఎస్ నుంచి చెల్లెలు దేవలక్ష్మి గెలుపొందారు. పక్కపక్కనే ఇద్దరి వార్డులు ఉండటంతో అభివృద్ధి విషయంలో ఇద్దరి మధ్య వైరం మొదలయింది. ఇద్దరి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే స్థాయికి రాజకీయం దారి తీసింది. చివరి మున్సిపల్ సమావేశంలో అన్నాచెల్లెళ్లను తోటి కౌన్సిలర్లు కలిపారు.

# ఆర్హులందరికీ సంక్షేమ పథకాలు: మంత్రి జూపల్లి

వనపర్తిఅర్హులు అయినా వారందరికీ అన్ని సంక్షేమ పథకల ఫలాలు అందుతుయని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వనపర్తి జిల్లా ఖిల్లాఘనపూర్ మండలం సల్కేలపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామసభకు ముఖ్యఅతిథిగా మంత్రి హాజరయ్యారు. .గ్రామసభ కు వచ్చిన గ్రామ ప్రజలతో మాటామంతి గా మాట్లాడారు. ప్రజలు తమ సమస్యని మంత్రికి విన్నవించుకున్నారు. మంత్రి మాట్లాడుతూ ఎవరు ఆందోళన చెందవద్దని రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు అర్హులైన అందరికీ అందిస్తామని ఇది రేపటితో ఏమి అయిపోదని నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని గ్రామస్తులకు చెప్పారు... ఈ కార్యక్రమంలోఎంపీ మల్లురవి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు...

# మాదన్న పేట లో వక్ఫ్ బోర్డ్ స్థల రక్షణకు చర్యలు

సైదాబాద్

మాదన్నపేట ఈద్గా ముందు ఉన్నస్మశానవాటిక వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని సంరక్షణకు చర్యలు చేపడతామని తెలంగాణా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ ఆజాముల్లా తెలిపారు.యకత్ పురా ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ తో కలిసి స్థలాన్ని పరిశీలించారు. మాదన్నపేట లో వక్ఫ్ బోర్డ్ స్థలాన్ని కొందరు కబ్జా చేసి నిర్మాణాలు చేపడుతున్నారని ఎంపీ,ఎమ్మెల్యే లు పిర్యాదు చేశారని అన్నారు. స్థలంలో అక్రమ నిర్మాణాలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

# భద్రతా వలయంలో శంషాబాద్ విమానాశ్రయం

హైదరాబాద్

గణతంత్ర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్పోర్టుకు నిఘవర్గాలు రెడ్ అలర్ట్ ప్రకటించాయి

ఈ సందర్భంగా పోలీసులు, భద్రతా అధికారులు కూడా అప్రమత్తం అయ్యారు. గణతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్టులో నిఘా వర్గాలు అలెర్ట్ అయ్యారు.

ఈ నెల 30 వరకు ఎయిర్ పోర్ట్?లో రెడ్ అలెర్ట్ కొనసాగుతుందని తెలిపారు. ఈనెల 30 వరకు ఎయిర్ పోర్ట్?కు సందర్శకులు ఎవరు రావద్దని ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా సిఐఎస్ఎఫ్ భద్రతా అధికారులు ఎయిర్ పోర్టులో భద్రతను కట్టు దిట్టం చేశారు. ఎయిర్ పోర్ట్ ప్రధాన దారిలో బాంబ్ స్క్వాడ్, డాంగ్ స్క్వాడ్ తనిఖీలు చేపడుతున్నారు. ఎయిర్ పోర్టు వచ్చే వాహనాలపై ప్రత్యేక నిఘా పెట్టారు. అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్నారు. ఎయిర్పోర్టు వచ్చే సందర్శకులకు అనుమతి నిరాకరించారు. అనుమానితులు, అనుమానిత వస్తువులు, అనుమానిత వాహనాలు కనిపిస్తే క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# ఎడా పెడా సుంకాలు...

వాషింగ్టన్, జనవరి 23,

డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, "అమెరికా ఫస్ట్" విధానాన్ని మరోమారు గట్టిగా వినిపించారు. ఇది, భారత్ సహా చాలా దేశాలకు ఇబ్బంది కలిగించే విధానం. ముఖ్యంగా, వాణిజ్య రంగంలో, చైనా-అమెరికా తరహాలోనే ఇండియా-అమెరికా మధ్య కూడా సుంకాల యుద్ధం ప్రారంభమయ్యే అవకాశం ఉంది. డొనాల్డ్ ట్రంప్ భారత ఉత్పత్తులపై సుంకాలు పెంచాలని నిర్ణయిస్తే, భారత్ కూడా అలాంటి చర్యలే తీసుకోవాలని ట్రేడ్ ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. 2018లో, భారతదేశ ఉక్కు ఒ అల్యూమినియంపై అమెరికా అధిక పన్నులు విధించినప్పుడు, భారత్ కూడా ఆపిల్ సహా 29 అమెరికన్ ఉత్పత్తులపై సుంకాన్ని పెంచి ప్రతీకారం తీర్చుకుంది. సుంకాల విషయంలో ఇండియాపై గుర్రుగా ఉన్నారు కొత్త అధ్యక్షుడు ట్రంప్. అమెరికా నుంచి దిగుమతి చేసుకుంటున్న చాలా వస్తువులపై భారత్ పెద్ద మొత్తంలో సుంకాలు విధిస్తున్నట్లు గతంలోనే అక్కసు వెళ్లగక్కారు. దీనికి తగిన ప్రతిస్పందన ఉంటుందని కూడా హెచ్చరించారు. అంటే, ప్రతీకార సుంకం విధించాలనే తన ఉద్దేశాన్ని స్పష్టంగా చెప్పారు.అమెరికా కొత్త ప్రభుత్వం 'అమెరికా ఫస్ట్' ఎజెండాను అనుసరిస్తే.. ఇండియా నుంచి ఎగుమతి చేసే వాహనాలు, వస్త్రాలు, ఫార్మాస్యూటికల్ ఉత్పత్తులపై అధిక కస్టమ్స్ సుంకాలను ఎదుర్కోవలసి ఉంటుందని ఆర్థిక పరిశోధన సంస్థ 'గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్' ఫౌండర్ అజయ్ శ్రీ వాత్సవ చెబుతున్నారు. ఊ-1ః వీసా నిబంధనలను కఠినంగా మార్చడం ద్వారా కూడా భారతీయ ఐటీ కంపెనీల వృద్ధిని ప్రభావితం చేయవచ్చు. కాబట్టి, 'భారతదేశం గట్టిగా, అమెరికాతో సమానంగా' స్పందించాలన్నది శ్రీ వాత్సవ సూచన.కొన్ని ఉత్పత్తులపై అధిక కస్టమ్స్ డ్యూటీలు విధించడం ద్వారా అమెరికా సహా అనేక దేశాలు తమ దేశీయ పరిశ్రమలను కాపాడుకుంటున్నాయి. భారత్ కూడా అదే దారిలో వెళ్లవచ్చు. దిగుమతి సుంకాల వ్యవస్థను 'దుర్వినియోగం' చేస్తున్నారనే ట్రంప్ ఆరోపణ గురివింద సామెత లాంటిదని వాణిజ్య నిపుణులు చెబుతున్నారు. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్'నినాదం ఇచ్చిన ట్రంప్, దానిని నెరవేర్చేందుకు వివిధ రంగాల్లో దిగుమతి సుంకాలను పెంచుతారని గ్లోబల్ ట్రేడ్ ఎక్స్‌పర్ట్ బిశ్వజిత్ ధర్ అంచనా వేస్తున్నారు. ట్రంప్ ఇప్పటికే భారత్‌తో వాణిజ్య యుద్ధానికి కాలు దువ్వుతున్నారు. అయితే, భారతదేశం ఎప్పుడూ సంప్రదింపులకు ప్రాధాన్యత ఇస్తుంది ఒ ఎప్పుడూ ఏకపక్షంగా వ్యవహరించలేదు. కానీ, అమెరికా తీరు సరిగ్గా లేకుంటే మాత్రం తదనుగుణంగా చర్యలు తీసుకోవడంలో వెనకాడకూడదు అన్నది బిశ్వజిత్ ధర్ అభిప్రాయం.ప్రస్తుతం, భారత్ 'గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ హబ్'గా రూపుదిద్దుకుంటోంది. అనేక అమెరికన్ కంపెనీలు ఇండియాలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. అలాంటి కంపెనీలకు కూడా ట్రంప్ భయం పట్టుకుంది. టారిఫ్‌ల విధింపు తమపై కూడా ప్రభావం చూపుతుంది కాబట్టి, సుంకాల పెంపుపై ట్రంప్ బెదిరింపులు అమల్లోకి రాకపోవచ్చని ఆయా సంస్థలు భావిస్తున్నాయి. ట్రంప్ గత పదవీకాలం తరహాలోనే భారత్-అమెరికా మధ్య ఆర్థిక ఒ వాణిజ్య సంబంధాలు ఈసారి కూడా బలపడతాయని అంచనా వేస్తున్నాయి.

# భార్యను చంపేముందు కుక్కను చంపాడు

రంగారెడ్డి

భార్యను చంపి డెడ్ బాడీని కుక్కర్లో ఉడకపెట్టిన భర్త.. కేసులో సంచలన విషయాలు బయటపడ్డాయి. భార్య మాధవిని చంపి ఆనవాళ్లు లేకుండా చేయాలని భర్త గురుమూర్తి భావించాడు. మటన్ కొట్టే కత్తితో భార్య శరీరాన్ని ముక్కలుగా నరికాడు. ఆపై ఎముకల నుంచి మాంసాన్ని వేరు చేసి కుక్కర్లో ఉడికించాడు. ఎముకలను కాల్చి, ఆపై దంచి పొడి చేసి ఆనవాళ్లు లేకుండా చేయడానికి ప్రయత్నం చేసాడు. వీటన్నిటినీ కవర్లలో పెట్టి జిల్లెలగూడ చెరువులో పడేసాడు. భార్యను చంపడానికి ముందు అతను ప్రాక్టీస్ కోసం ఓ కుక్కను చంపినట్టు సమాచారం.

# 27న చలో కలెక్టరేట్

## సిపిఐ జిల్లా సమావేశంలో గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ రాక

బద్వేలు

కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని విముక్తి చేసి అర్హులైన పేదలకు పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామాల్లో మూడు సెంట్లు ఇంటి స్థలము ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు రెండు ఎకరాల సాగు భూమి సాధనకై జనవరి 27న జరుగు చలో కలెక్టరేట్ జయప్రదం చేయాలని స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన సిపిఐ జిల్లా సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇండ్లు ఇస్తాం, ఇంటి స్థలం ఇస్తాం, రేషన్ కార్డుతో పాటు మౌలిక సదుపాయాలైన రోడ్లు, కాలువలు, వీధిలైట్లు, 24 గంటలు త్రాగునీరు అందిస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో ఓట్లు దండుకొని అధికారంలోకి రాగానే ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలిచ్చి ప్రజలు ప్రజా సమస్యలను పూర్తిగా పక్కకు నెడుతున్నారని వారు ఆరోపించారు. దశాబ్దాల తరబడి పేదలు సొంత ఇంటి కల నెరవేర్చుకోవడం కోసం అధికారులు అధికార పార్టీ నేతల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఫలితం దక్కడం లేదన్నారు. గత ఐదు సంవత్సరాల జగన్ పాలనలో జగనన్న కాలనీల పేరుతో కేవలం ఒక సెంటు జాగా ఇచ్చి తక్షణం ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోకపోతే రద్దు చేస్తామన్న షరతులతో భయపడి ప్రజలు ఐదు రూపాయలు పది రూపాయలు వడ్డీలకు అప్పు తెచ్చి కట్టి చేసిన అప్పు తీర్చుకోలేక తాకట్టు పెట్టే పరిస్థితికి వచ్చారన్నారు. నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో ఇవ్వడం వల్ల చాలామంది ప్రజలు ఇంటి స్థలాలు తీసుకోవడానికి నిర్మాణం చేపట్టడానికి నిరాకరించారన్నారు. చంద్రబాబు తాను అధికారంలోకి రాగానే గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇంటి స్థలం ఇచ్చి 4 లక్షలతో ఇంటి నిర్మాణం పూర్తి చేయిస్తానని ప్రకటించారన్నారు, తన ఎన్నికల వాగ్దానాన్ని తక్షణము అమలు చేయాలని ఇంటి నిర్మాణ వ్యయాన్ని ఐదు లక్షలకు పెంచి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భూమి లేని నిరుపేదలకు రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలన్నారు. పేదలకు ఇంటి స్థలం ఇవ్వడానికి నిరాకరిస్తున్న అధికారులు కళ్ళముందే విలువైన ప్రభుత్వ వంక వాగో చెరువు రాస్తా, అసైన్డ్, దేవాదాయ, ఈనామ్ , వక్ఫ్, అటవీ భూములు చివరకు స్మశానాలు కూడా వదలకుండా ఆక్రమించి అమ్ముకునే డీకేటి మాఫియా కొమ్ము కాస్తున్నారన్నారు.

గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన రి సర్వే 22 ఏ చట్ట సవరణ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల ప్రభుత్వ, ప్రైవేటు భూములకు రక్షణ ఉండదని గగ్గోలు పెట్టి తాను అధికారంలోకి రాగానే మూడు చట్టాలను రద్దు చేస్తానని చెప్పిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆరు మాసాల పాలనలో మొదటి రెండు చట్టాలను పునరుద్ధరించి విలువైన ప్రభుత్వ భూములు పేదల భూములు అడ్డగోలుగా ఆక్రమించుకునేందుకు ప్రణాళిక సిద్ధం చేశారన్నారు.

జిల్లాలో ఎక్కడ చూసినా అధికార పార్టీ నేతల అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదురుగా, ఎమ్మెల్యే ఇంటి సమీపంలో భూ ఆక్రమణలు జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారని వారు ప్రశ్నించారు. గతంలో పోరాడి సాధించుకున్న భూ సంస్కరణ చట్టాన్ని అధికార పార్టీ నేతలు చుట్టంగా మార్చుకొని వందల ఎకరాల భూములు ఆక్రమించుకొని చుట్టూ సోలార్ ఫెన్సింగ్, మధ్యలో విలాసవంతమైన ఫామ్ హౌస్ సంస్కృతిని పెంచి పోషిస్తూ వారి కొమ్ము కాస్తున్న రెవెన్యూ పోలీస్ యంత్రాంగం విధి లేక పేదవాడు జానెడు జాగాలో గుడిసె వేసుకుంటే ఆగ మేఘాల మీద గుడిసె పీకి పెట్టి కేసులు పెట్టి జైలకు పంపుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించి అర్హులైన పేదలకు ఇంటి స్థలాలు సాగు భూమి పంచాలని సిపిఐ చేపట్టిన దశల వారి పోరాటంలో భాగంగా ఇదివరకే గ్రామ వార్డు సచివాలయాల వద్ద, రెండో దశ తాసిల్దార్ కార్యాలయాల వద్ద మూడోదశ పోరాటంలో భాగంగా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన జరగనున్నదని, కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి ఈశ్వరయ్య హాజరుకారున్నట్లు వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట్ శివ,జిల్లా కార్యవర్గ సభ్యురాలు వి వీరశేఖర్, పి చంద్రశేఖర్, ఎం వి సుబ్బారెడ్డి ఎన్ విజయలక్ష్మి, జి వేణుగోపాల్, బాదుల్లా, జిల్లా సమితి సభ్యులు జి మద్దిలేటి, వెంకట్ రాముడు, మునయ్య, శంకర్ నాయక్, ఇమ్మానుయేల్, హరి, బ్రహ్మం ఏఐఎస్ఎఫ్ శివశంకర్, అరుణ్, చంద్ర తదితరులు పాల్గొన్నారు

# మియాపూర్ లో సినీ దర్శకుడు అదృశ్యం.

హైదరాబాద్

మియాపూర్ లో నివాసం ఉండే ఓ సినీ దర్శకుడు అదృశ్యం అయిన సంఘటన మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం. మియాపూర్ ఫ్రెండ్స్ కాలనీ యస్వీ హెచ్ ప్లాజాలో నివాసం ఉంటున్న ఓంరమేష్ కృష్ణ (46) సినీపరిశ్రమలో దర్శకుడిగా పనిచేస్తున్నారు.

ఈ నెల 4వ తేదీ ఉదయం పని నిమిత్తం బయటకు వెళ్ళారు . అయితే అతను తిరిగి ఇంటికి రాలేదు. దీంతో అతని భార్య , కుటుంబ సభ్యులు అతని కోసం ఎంత వెతికినా అతని జాడ దొరకలేదు. అతని భార్య శ్రీదేవి మంగళవారం మియాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

=

# హద్దులు చెరిపేసిన కుంభమేళ

లక్నో, జనవరి 23 ఆధ్యాత్మికతకు ఎటువంటి సరిహద్దులులేవని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహాకుంభమేళాలో మరోసారి రుజువయ్యింది. రష్యా, ఉక్రెయిన్‌లు శత్రువులుగా మారి 1,000 రోజుల నుంచి రక్తపాత యుద్ధంలో చిక్కుకున్నప్పటికీ ఆ దేశాలకు చెందిన ఇద్దరు ఆధ్యాత్మికవేత్తలు కుంభమేళాలో ఒకే వేదికపై నుంచి ప్రేమ, శాంతి, కరుణల గురించి బోధిస్తున్నారు. వారే ఉక్రెయిన్‌కు చెందిన స్వామి విష్ణుదేవానంద గిరిజీ మహారాజ్, రష్యాకు చెందిన ఆనంద లీలా మాతా. ఇరువురూ ఒకే క్యాంపులో ఉంటూ రోజూ అనుగ్రహణ భాషణం చేస్తున్నారు. మహాకుంభ్ నగర్ సెక్టార్ 18లోని పైలట్ బాబా క్యాంపులో వీరు బసచేశారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు వీరి ప్రసంగాల కోసం క్యూ కడుతున్నారు. ఉక్రెయిన్, రష్యాలకు చెందిన 70 మందికిపైగా భక్తులు ఈ క్యాంపులో కలిసే ఉంటున్నారు. రెండు దేశాల నుంచి మరో 100 మంది వరకు వస్తారని భావిస్తున్నారు.సాంప్రదాయ ప్రార్థనలు, రోజువారీ జీవితంలో ఆధ్యాత్మికతను అన్వయించడం గురించి చర్చలు వీరి ప్రసంగాల్లో ఉంటాయి. తమ దేశాల్లోని వ్యక్తిగత అనుభవాలను పంచుకుంటారు. అదే సమయంలో ఆధ్యాత్మికత సార్వత్రిక స్వభావాన్ని నొక్కి చెబుతారు. స్వామి విష్ణుదేవానంద గిరిజీ మహారాజ్ ఈశాన్య ఉక్రెయిన్‌లోని ఖార్కీవ్ నగరానికి చెందిన వాలెరీ.. ఆధ్యాత్మిక మార్గంలోకి ప్రవేశించి తన పేరును మార్చుకున్నారు. ప్రస్తుతం జునా అఖాడా మహామండలేశ్వర్‌గా ఉన్నారు. "భూమిపై అన్ని జీవుల మంచి, ఆనందం కోరుకునే 'లోకః సమస్తః సుఖినో భవంతు' అనే మంత్రాన్ని మనం గుర్తుంచుకోవాలి. మానవాళికి 'సత్య శక్తి' లేదు. ధ్యానం ద్వారా ఒక సమాజంలో, దేశంలో, భూమిపై సత్య శక్తి వ్యాపించినప్పుడు ప్రపంచం మంచిగా మారడం మొదలవుతుంది... ఇది స్వర్ణయుగమైన సత్య యుగం రాకకు వేదికను అందిస్తుంది' అని అన్నారు.

ఆనంద మాత అసలు పేరు ఓల్గా. ఆమె పశ్చిమ్ రష్యాలోని నిజ్నీ నొవ్‌గోరోడ్‌కు చెందినవారు. ఆనంద మాత మాట్లాడుతూ..



'ఇది నాకు ఐదో కుంభమేళా.. మొదటిసారి 2010లో మహామండలేశ్వర్ పైలట్ బాబా ఆహ్వానం మేరకు మొదటిసారి కుంభమేళాకు హాజరయ్యాను.. అప్పటి నుంచి ప్రతి కుంభమేళాకు వస్తూనే ఉన్నాను' అని తెలిపారు.'కుంభమేళా అనేది సాధువుగా జీవించడానికి.. శాంతి సందేశాన్ని వ్యాప్తి చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశం.. ఈ ఆధ్యాత్మిక ఉత్సవంలో పాల్గొనడానికి చాలా మంది సాధువులు వస్తారు. వేలాది మంది ప్రజలు తమ కర్మను, చైతన్యాన్ని శుద్ధి చేసుకోవడానికి ఇదో మార్గం. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన నా శిష్యులను కలవడానికి, వారికి సనాతన ధర్మ సంస్కృతిని చూపించడానికి, అద్వైత వేదాంత, శైవ మతం, యోగా, ధ్యాన బోధనలను తెలియజేయడానికి నేను ఇక్కడికి వచ్చాను' అని ఆనంద మాత అన్నారు.'రష్యా, ఉక్రెయిన్ ప్రజలు తమ జాతీయతకు అతీతంగా ఒకే వేదికపై సామరస్యంగా ఉండటం.. ఆధ్యాత్మికత ప్రజలను ఏకం చేస్తుందని చెప్పడానికి ఇదో ఉదాహరణ' అని ఆమె వ్యాఖ్యానించారు. గిరిజీ మహారాజ్, ఆనంద మాత ఇద్దరూ ప్రపంచ శాంతి, యుద్ధంతో ప్రభావితమైన దేశాల స్వస్థత కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. తమ దేశాల్లో నెలకున్న రక్తపాత సంఘర్షణ కారణంగా వారి సందేశం ప్రత్యేక వాణిని వినిపిస్తుంది.

# మళ్లీ... నితీష్ కుమార్ యూ టర్న్

ఇంపాల్, జనవరి 23, ( బిహార్ ముఖ్యమంత్రి, జేడీయూ అధినేత నితీష్ కుమార్.. బీజేపీకి గట్టి షాక్ ఇచ్చారు. ముఖ్యంగా సంవత్సర కాలంగా జాతి వైరాలతో నిత్యం దాడులు జరుగుతున్న మణిపూర్ రాష్ట్రంలో బేజేపీ నేతృత్వంలోని బిరేన్ సింగ్ ప్రభుత్వానికి తమ మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారు. అలాగే ప్రస్తుతం ఆ రాష్ట్రంలో తమకున్న ఒకే ఒక ఎమ్మెల్యే ఎండీ అబ్దుల్ నాసిర్ ప్రతిపక్షంలో ఉంటారని వివరించారు. అయితే ఈ విషయాన్ని నేరుగా మణిపూర్ ముఖ్యమంత్రి క్షేత్రమయం బిరేన్ సింగ్ ప్రకటించారు. అధికారిక లేఖను కూడా విడుదల చేశారు. ఆ పూర్తి వివరాల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం.మణిపూర్‌లో 2022లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ 6 స్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత కొన్ని నెలలకే ఈ పార్టీలోని ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరారు. దీంతో అక్కడ జేడీయూ నుంచి ఒకే ఒక్క ఎమ్మెల్యేగా ఎండీ అబ్దుల్ నాసిర్ ప్రతిపక్షంలో ఉన్నారు. మొత్తం 60 స్థానాలు ఉన్న మణిపూర్ అసెంబ్లీలో భారతీయ జనతా పార్టీకి 37 మంది ఎమ్మెల్యేలు ఉండగా.. నాగా పీపుల్స్ ఫ్రంట్ నుంచి ఐదుగురు, ముగ్గురు స్వతంత్ర అభ్యర్థుల మద్దతు ఉంది. అయితే జేడీయూ ఉపసహంరణ వల్ల బిరేన్ సింగ్ నేతృత్వంలోని సర్కారుకు ఎలాంటి సమస్యా లేదు.కాకపోతే కేంద్రంతో పాటు బిహార్‌లో ఎన్డీఏ కూటమిలో కీలక పక్షమైన నితీష్ పార్టీ.. బీజేపీకి కటీఫ్ చెప్పడంతో అంతా షాక్ అవుతున్నారు. మణిపూర్ సీఎం నేతృత్వంలోని బీజేపీకి మద్దతు ఉపసంహరించుకోవడం వెనుక కారణం ఏంటనేది కూడా ముఖ్యమంత్రి నితీష్ కుమార్ వెల్లడించలేరు. దీంతో అసలు సీఎం నితీష్ అలా ఎందుకు చేశారంటూ ప్రజలంతా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మణిపూర్‌లో ఏడాది కాలంగా జాతుల మధ్య వైరం కొనసాగుతూ.. రాష్ట్రం అంతా అల్లకల్లోలంగా మారింది. అయితే అటు కేంద్రంతో పాటు రాష్ట్రంలోనూ బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నా శాంతి, భద్రతలను కాపాడలేకపోయింది.

# స్పేస్ నుంచి ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద హడావుడి

లక్నో, జనవరి 23, ( దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా మహా కుంభమేళా గురించి చర్చ జరుగుతోంది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక సమ్మేళనం అయిన మహా కుంభమేళా ప్రస్తుతం వార్తల్లో నిలుస్తోంది. దేశ, విదేశాల నుంచి భక్తులు, సాధువులు సహా 40 కోట్ల నుంచి 45 కోట్ల మంది వస్తారని అంచనా వేస్తుండగా.. ఈనెల 13వ తేదీన ప్రారంభమైన ఈ మహా కుంభమేళా వచ్చే నెల 26వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ క్రమంలోనే స్పేస్ నుంచి ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద హడావుడికి సంబంధించిన చిత్రాలను ఇస్రో విడుదల చేసిందిప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాకు సంబంధించిన స్పేస్ వ్యూ చిత్రాలను తాజాగా ఇస్రో విడుదల చేసింది. త్రివేణి సంగమం వద్ద ఏర్పాటు చేసిన మౌలిక సదుపాయాలకు సంబంధించి హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ సేకరించిన ఫోటోల్లో వెల్లడి అవుతోంది. ప్రయాగ్‌రాజ్‌లో నిర్మించిన తాత్కాలికంగా టెంట్ హౌస్‌లు, తేలియాడే వంతెనలు ఏర్పాటు చేయగా.. కొన్ని నెలలకు ముందు, ఇప్పటికీ మధ్య తేడా ఆ ఫోటోల్లో స్పష్టంగా అర్థం అవుతోంది.

మహా కుంభమేళా సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన శివాలయ పార్క్ కూడా ఆ ఫోటోల్లో కనిపిస్తోంది. 2024 ఏప్రిల్ 6వ తేదీన అంతరిక్షం నుంచి తీసిన ఫొటోలో ఆ ప్రాంతం మొత్తం ఖాళీగా కనిపించింది. ఇటీవల 2024 డిసెంబర్ 22వ తేదీన.. 2025 జనవరి 10వ తేదీన తీసిన చిత్రాల్లో వివిధ మౌలిక సదుపాయాలతో పాటు అక్కడి శివాలయ పార్క్ కూడా దర్శనం ఇచ్చింది. ఈ శివాలయ పార్క్ భారతదేశం మ్యాప్‌లాగా కనిపించింది.ఇదిలా ఉంటే.. 45 రోజుల పాటు సాగే ఈ మేళా ద్వారా రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు రూ.2 లక్షల కోట్ల మేర ఆదాయం సమకూరనుందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. అలాగే 12 లక్షల మందికి తాత్కాలిక ఉపాధి కూడా లభిస్తుందని తెలిపాయి. 10,000 ఎకరాల్లో కుంభమేళాకు ఏర్పాట్లు జరిగాయని, ఏ సమయంలోనైనా 50 లక్షల మంది నుంచి కోటి మంది పుణ్యస్నానాలు చేసేలా సౌకర్యాలను కల్పించామని సీఎం యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే వెల్లడించారు.సంక్రాంతి రోజున జనవరి 13వ తేదీన మొదలైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీన మహా శివరాత్రితో 45 రోజుల పాటు ముగియనుంది. ఈ మహా కుంభమేళాకు 45 కోట్ల మంది భక్తులు వస్తారని ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తోంది. వీరి కోసం 1.60 లక్షల టెంట్లను ఏర్పాటు చేశారు. 1.50 లక్షల టాయిలెట్లను నిర్మించారు. దాదాపు 15 వేల మంది పారిశుద్ధ్య కార్మికులను విధుల్లో ఉంచారు. 1250 కిలోమీటర్ల దూరం పైప్‌లైన్లు వేశారు. 67 వేల ఎల్‌ఈడీ లైట్లు.. 2 వేల సోలార్ లైట్లు.. 3 లక్షల చెట్లను ఆ ప్రాంతంలో ఏర్పాటు చేశారు.మరోవైపు.. మహా కుంభమేళాకు వచ్చే భక్తులకు ఏదైనా అనారోగ్యం తలెత్తితే చికిత్స చేసేందుకు 100 పడకలతో ఒక సెంట్రల్ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. వీటితోపాటు రెండు 20 పడకల సబ్ సెంటర్ ఆస్పత్రుల?, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను నిర్మించారు. 125 అంబులెన్సులను అందుబాటులో ఉంచారు. ఈ మహా కుంభమేళా వల్ల ఉత్తర్‌ప్రదేశ్‌లో రూ.2 లక్షల కోట్ల వ్యాపారం జరుగుతుందని నిపుణులు అంచనా వేశారు. మరోవైపు.. 12 లక్షల తాత్కాలిక ఉద్యోగాలు.. 8 లక్షల మందికి ఉపాధి కలగనున్నట్లు తెలిపారు.

# బీసీ సమర శంఖారావం గోడ పత్రిక ఆవిష్కరణ

సికింద్రాబాద్

ఈనెల 30వ తేదీన ఇందిరా పార్క్ వద్ద నిర్వహించతలపెట్టిన బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సభకు సంబంధించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించారు. కార్యక్రమానికి జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరై గోడ పత్రికను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ప్రైవేట్ యూనివర్సిటీలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభ నిర్వహిస్తున్నామని ఈ సభకు తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం పూర్తి అయినప్పటికీ గత ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయకుండా అలసత్వం వహిస్తుందని మండిపడ్డారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమై మళ్ళీ వాళ్ళ కులవృత్తులు చేసుకునే పరిస్థితి వచ్చింది అన్నారు.

# చలపతిని పట్టించిన సెల్ఫీ...

రాయ్ పూర్, జనవరి 23, ( ఒక్కోసారి తాడే పామై కాటు వేస్తుందట.. వెనకటికి పెద్దలకు ఇది అనుభవంలోకి వచ్చింది కాబట్టే నానుడిగా మారింది. ఈ కాలంలోనూ ఇలా కూడా జరుగుతుందా? అనే అనుమానం మీకు రావచ్చు. కాకపోతే వెనుకటి కాలం లాగా తాళ్ళను మనం ఉపయోగించడం లేదు. ప్రతి చిన్న పనికి స్మార్ట్ ఫోన్ ఉపయోగిస్తున్నాం. దిగే ఫోటో నుంచి మాట్లాడే మాట వరకు ప్రతి విషయంలోనూ ఫోన్ ను ఉపయోగిస్తున్నాం. కానీ ఒక్కోసారి దాని ద్వారా చేసే పనులే అనుకోని అనర్థాలను కలిగిస్తున్నాయి.చత్తీస్ గడ్ లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి.. దండకారణ్యం పై ప్రత్యేకంగా దృష్టి సారించింది. అక్కడ శిబిరాలు ఏర్పాటు చేసుకొని సమాంతర పరిపాలన సాగిస్తున్న మావోయిస్టులపై ఉక్కు పాదం మోపింది.. కేంద్ర బలగాల సహాయంతో ఆపరేషన్లను చేపడుతోంది. వరుసగా ఎన్కౌంటర్లు చేస్తూ మావోయిస్టులకు చుక్కలు చూపిస్తోంది. అగ్ర నేతలను హత మార్చుతూ? కొత్త రిక్రూట్మెంట్లు జరగకుండా ఎక్కడికక్కడ కఠిన చర్యలు తీసుకుంటున్నది. అందువల్లే ఇటీవల కాలంలో చత్తీస్ గడ్ దండకారణ్యంలో ఎన్కౌంటర్లు విపరీతంగా జరుగుతున్నాయి. ఫలితంగానే మావోయిస్టులు పెద్ద సంఖ్యలో చనిపోతున్నారు. గతంలో బీజాపూర్, దంతేవాడ, సుక్మా, బస్తర్ జిల్లాల్లో దండకారణ్యాలలో మావోయిస్టులు విపరీతంగా ఉండేవారు. తెలంగాణ నుంచి కూడా రిక్రూట్మెంట్లు జరిపి ఇక్కడి నుంచి కార్యకలాపాలు సాగించేవారు. ఆంధ్రా ఒరిస్సా బార్డర్ లోనూ తమ ఆధిపత్యాన్ని ప్రదర్శించేవారు.అటు కేంద్ర, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు ఉక్కు పాదాలు మోపడంతో కొన్ని సంవత్సరాలుగా మావోయిస్టులు ప్రతికూల పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. అప్పుడప్పుడు వారు దాడులు చేస్తున్నప్పటికీ.. కేంద్ర, రాష్ట్ర బలగాల దూకుడు ముందు ఏమాత్రం నిలబడలేకపోతున్నారు. ఈ క్రమంలో మంగళవారం ఛత్తీస్ గడ్ లో జరిగిన భారీ ఎన్ కౌంటర్ మావోయిస్టులకు కోలుకోలేని నష్టాన్ని చేకూర్చింది. చత్తీస్ గడ్, ఒరిస్సా సరిహద్దుల్లో ఈ ఎన్ కౌంటర్ జరిగింది. కాల్పులు, ప్రతి కాల్పులతో దండకారణ్యం దద్దరిల్లింది. అయితే ఈసారి జరిగిన ఎన్కౌంటర్లో 14 మంది మావోయిస్టులు చనిపోయారు. అందులో మావోయిస్టు తొలి కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి ఉండటం భద్రత బలగాలకు కూడా ఆశ్చర్యాన్ని కలిగించింది. వాస్తవానికి ఈ ఎన్ కౌంటర్ సోమవారం ఉదయం మొదలైంది. మంగళవారం దాకా సాగిందని తెలుస్తోంది. ఇరుపక్షాల మధ్య కాల్పులు మంగళవారం దాకా సాగాయి. ఈ ఎన్ కౌంటర్ లో 14 మంది చనిపోయారని చెబుతున్నారు. అయితే ఇందులో మావోయిస్టు తొలి కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి చనిపోయిన విధానం మాత్రం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి, ఆయన భార్య అరుణ మావోయిస్టు దళంలో పనిచేస్తున్నారు. అయితే చలపతి, అరుణ కలిసి 2016లో ఒక సెల్ఫీ దిగారు. ఆ సెల్ఫీ భద్రతా బలగాలకు లభించింది. దీంతో వారు ఆ లొకేషన్ ను పక్కా సమాచారంతో ట్రేస్ చేశారు. దీంతో ఆ ప్రాంతాన్ని మొత్తం చుట్టుముట్టారు. ఎదురు కాల్పులు ప్రారంభించారు. మావోయిస్టులు కూడా ప్రతి కాల్పులు మొదలుపెట్టారు. అయితే భద్రత బలగాల ముందు మావోయిస్టులు నిలువ లేకపోయారు. దీంతో మావోయిస్టులకు కోలుకోలేని షాక్ తగిలింది. చలపతి లాంటి కేంద్ర కమిటీ సభ్యుడు చనిపోవడం మావోయిస్టు పార్టీకిగ్ర్భాంతిని కలిగిస్తోంది.

# గన్నవరం టీడీపీ కార్యాలయంలో లోకేష్ జన్మదిన వేడుకలు

గన్నవరం

గన్నవరం టీడీపీ క్యాంప్ కార్యాలయం లో టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేష్ 42వ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, 2 కేజీ ల భారీ కేక్ ను కట్ చేసి నారా లోకేష్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ జీవిత కాలం సభ్యత్వం నమోదు చేసుకున్నారు. జిల్లాలో సభ్యత్వ నమోదులో మొదటి స్థానం నిలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పలు నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నాం. క్రీస్తు పూర్వం క్రీస్తుశకం లాగా యువగళం ముందు.. యువగళం తర్వాత అన్నట్లు నారా లోకేష్ పాదయాత్ర సాగింది. వేల కిలో మీటర్ల మేర పాదయాత్ర చేసి ప్రజల కష్టాలను తెలుసుకున్నారు. లోకేష్ పాదయాత్ర గన్నవరం చేరుకున్నప్పుడు ఆయన సమక్షం లో టీడీపీ లో జాయిన్ అయ్యాను. పుట్టిన రోజున కూడా దావోస్ లో రాష్ట్రం కోసం పర్యటిస్తున్నారు. ఆయనకు హృదయ పూర్వక శుభాకాంక్షలని అన్నారు.రాష్ట్ర దశ దిశా మార్చేందుకు కృషి చేస్తూ ఆ దిశా గా లోకేష్ బాబు పని చేస్తున్నారు.

## భావి ప్రధాని గా లోకేష్... ఎమ్మెల్యే వేగుళ్ళ...

మండపేట జనవరి 23,

దేశం గర్వించదగ్గ నాయకత్వ పటిమ ఉన్న మంత్రి నారా లోకేష్ భావితరాల ప్రధాని కావాలని మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు పేర్కొన్నారు.

యువ నాయకులు మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మండపేట పట్టణ తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేగుళ్ళ జోగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యువనాయకుడు అంటే లోకేష్ లా ఉండాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో నారా లోకేష్ ను లక్ష్యం గా చేసి ఎన్ని ముప్పుతిప్పలు పెట్టారో అందరికి తెలుసునన్నారు. అయినప్పటికీ అన్ని ఆటుపోట్లను తట్టుకుని యువగళం పాదయాత్రతో తన సత్తాని చాటిచెప్పిన వ్యక్తి లోకేష్ అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతీ ఒక్కరూ నడవాలన్నారు. కోటి సభ్యత్వాలు దాటి అంతర్జాతీయంగా ఎవరు సాధించని రికార్డు సాధించి అందరి చూపు రాష్ట్రం వైపు చూసేలా చేశారంటే అది ఆయనకున్న పటిమకి నిదర్శనం అన్నారు. లోకేష్ భారతదేశానికే బావి ప్రధానిగా రూపుదిద్దుకోవాలని ఎమ్మెల్యే అన్నారు. లోకేష్ కు సంపూర్ణ ఆయురారోగ్యాలు ఆ భగవంతుడు ప్రసాదించాలని తెలిపారు. కేక్ కట్ చేసి లోకేష్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీరెడ్డి, వాకచర్ల గుప్తా, రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్ గడి సత్యవతి రాంబాబు, రాష్ట్ర ఎస్.సి కార్పొరేషన్ డైరెక్టర్ మండపల్లి చంద్రశేఖర్, ఆయా వార్డు కౌన్సిలర్లు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆపద్బాంధవుడు మంత్రి నారా లోకేష్

**కడపలో విద్యుత్ తీగలు తగిలి గాయపడిన బాలుడికి సాయం**

**వైద్య ఖర్చులకు రూ.3 లక్షలు అందించి అండగా నిలిచిన మంత్రి**

**మంత్రి సాయానికి కృతజ్ఞతలు తెలిపిన బాలుడి కుటుంబం**

అమరావతిః

ఆపదలో ఉన్నవారికి ఆపద్బాంధవుడిలా నిలుస్తున్నారు విద్య,ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. కడప నగరం అగాడి వీధిలో విద్యుత్ తీగలు తగిలి తీవ్రంగా గాయపడిన పదేళ్ల బాలుడు షేక్ మహ్మద్ అద్నాన్ కు అండగా నిలిచారు. వైద్య ఖర్చులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.3 లక్షలు సాయం అందించి బాధిత కుటుంబానికి ఓదార్పునిచ్చారు. గతేడాది ఆగష్టు 21వ తేదీ మధ్యాహ్నం పదేళ్ల తన్వీర్, అద్నాన్ సైకిల్ పై పాఠశాలకు వెళ్తుండగా.. అగాడివీధిలో తెగిపడిన విద్యుత్ తీగలు తగలడంతో ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో విద్యుద్ఘాతంతో ఒకరు మృతిచెందగా, అద్నాన్ తీవ్రంగా గాయపడటం ప్రతిఒక్కరిని కలచివేసింది. గాయపడిన బాలుడికి ప్రభుత్వం ఉచిత వైద్యం అందించింది. ఈ ప్రమాదంలో అద్నాన్ ఒక చేతిని కోల్పోవాల్సి రావడం ఆవేదనను మిగిల్చింది. మెరుగైన వైద్యం కోసం సాయం అందించాలని బాలుడి కుటుంబం మంత్రి నారా లోకేష్ ను విజ్ఞప్తి చేయడంతో వెంటనే స్పందించిన మంత్రి.. సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.3 లక్షల చెక్కును అందజేశారు. బాలుడికి జైపూర్ కృత్రిమ చేయి అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ సాయం పట్ల బాలుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బర్త్ డే రోజున కూడా పెట్టుబడుల వేటలోనే మంత్రి లోకేష్

## హ్యాట్సాఫ్ అంటూ ఇతర రాష్ట్రాల ప్రతినిధుల అభినందనలు

దావోస్:రాష్ట్రంలో అరాచక పాలనను అంతమొందించి ప్రజాప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చేందుకు దాదాపు ఏడాదిపాటు యువగళం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేసి విజయం సాధించిన పోరాట యోధుడు నారా లోకేష్. ఈరోజు ఆయన పుట్టినరోజు. తన బర్త్ డే అన్న విషయాన్ని కూడా పట్టించుకోకుండా దావోస్ లో పెట్టుబడుల వేటలో మునిగిపోయారు. ఈరోజు కూడా ఉదయం నుంచే దావోస్ లో పారిశ్రామికవేత్తలతో భేటీ అవుతూ రాష్ట్రానికి పెట్టుబడులు రాబట్టేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తున్నారు. అధికారం చేజిక్కింది కదా అని ఆడంబరాలకు పోలేదు. 5కోట్లమంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు విరామం లేకుండా పనిచేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం మంత్రి లోకేష్ పడుతున్న తపనను దావోస్ లో ప్రత్యక్షంగా చూస్తున్న ఇతర రాష్ట్రాల ప్రతినిధులు హ్యాట్సాఫ్ యువర్ ఎఫర్ట్స్ అంటూ అభినందనలు చెబుతున్నారు.

## ప్రజాదర్బార్ వినతికి స్పందించిన లోకేష్

అమరావతిఃముక్కు మీద కణితితో అల్లాడుతున్న చిన్నారికి ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా చికిత్స అందించి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆ చిన్నారికి అండగా నిలిచారు. గుంటూరు జిల్లా తాడేపల్లికి చెందిన చిన్నారి అబ్దుల్ గత కొంతకాలంగా ముక్కుమీద కణితితో అల్లాడుతున్నాడు. ఉండవల్లి ప్రజాదర్బార్ ద్వారా మంత్రి లోకేష్ ను కలిసిన చిన్నారి తల్లిదండ్రులు నూర్ అహ్మద్, పఠాన్ అల్లాబి.. తమ కుమారుడి ముక్కు మీద ఉన్న కణితి తొలగించేందుకు ఆపరేషన్ అవసరమని, వైద్య సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# సిరిసిల్ల నేతన్నలకు బంపర్ ఆఫర్

కరీంనగర్, జనవరి 23, వస్త్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న సిరిసిల్ల నేతన్నకు రాష్ట్ర ప్రభుత్వం చేయుతనిచ్చింది. త్వరలో మహిళా గ్రూపులకు అందజేసే చీరల ఆర్డర్స్ సిరిసిల్ల నేతన్నకు సర్కార్ ఇచ్చింది. సాంచల చప్పుడుతో నేతన్నలు బిజీగా మారుతున్నారుసిరిసిల్ల వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి నేతన్న బతుకు పై భరోసా కల్పించే చర్యలు ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందించే యూనిఫామ్ చీరల ఆర్డర్స్ సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు అందజేశారు.ఇందిరా క్రాంతి మహిళా శక్తి చీరల పథకంలో భాగంగా ఒకే రంగు చీరల ఆర్డర్స్ 4.24 కోట్ల మీటర్లు అందజేసింది. ఈ చీరలను ఈ ఏప్రిల్ 30 వ తేదీలోగా సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంక్ ఏర్పాటు చేసిందని టెస్కో జీఎం అశోక్ రావు తెలిపారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మార్కెట్ తో పోటీపడి స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారుప్రభుత్వ, ప్రైవేట్ ఆర్డర్స్ తయారు చేసేలా యంత్రాలు ఆధునీకరించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రూ. 500 కోట్ల బకాయిలు విడుదల చేసిందని తెలిపారు. ఆధునిక, నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసేలా సిద్ధం కావాలని పేర్కొన్నారు. ఇప్పటికే స్కూల్ యూనిఫాం మరమగ్గాల సంఘాలకు 65.67 లక్షల మీటర్లు ఆర్డర్స్ ఇచ్చామని వెల్లడించారుఆర్డర్స్ అందజేసిన సీఎం రేవంత్ రెడ్డి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ సెక్రటరీకి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ బాధ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్డర్స్ కాపీ అందుకునే కార్యక్రమంలో హ్యాండ్ లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ సాగర్, టెస్కో ఏడీ సందీప్ జోషి తదితరులు పాల్గొన్నారుబతుకమ్మ చీరలు రద్దుతో నేత కార్మికులు ఆర్థిక ఇబ్బందుల పాలయ్యారు. నేసిన గుడ్డకు గిరాకీ లేక, చేతినిండా పని దొరక్క నేత కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏడాది కాలంలో 30 మందికి పైగా ఆత్మహత్య చేసుకున్నారు. సంక్రాంతి కి రెండు నెలల ముందు తమిళనాడు ప్రభుత్వం పొంగల్ చీరల ఆర్డర్ తో నేత కార్మికులకు కాస్త ఊరట లభించింది. ప్రస్తుతం మహిళా గ్రూపులకు పంపిణీ చేసే చీరల ఆర్డర్ రావడంతో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆర్డర్లు అన్ని సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకే ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పోచంపల్లి చీర.. రెండు డిజైన్లు

ప్రపంచవ్యాప్తంగా మగువలు మెచ్చే పట్టు చీరలకు ప్రసిద్ధి పోచంపల్లి. చేనేత కార్మికుల నైపుణ్యానికి ప్రతీక ఇక్కడి ఈ చీరలు. సృజనాత్మకత, నూతన డిజైన్లతో వస్త్రాల తయారీ ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపానికి నిదర్శనం. రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను నేసి తెలంగాణ చేనేత ఘనతను ఓ కళాకారుడు ఔరా అనిపించాడు.ఇక్కడి చేనేత కార్మికుల అద్భుత కళారూపాలు ఖండాంతర ఖ్యాతిని సాధించాయి. ఈ ప్రాంతంలోని నేతన్నలు ఎన్నో చేనేత పురస్కారాలను అందుకున్నారు. తాజాగా ఓ యువ చేనేత కళాకారుడు రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, వేర్వేరు రంగులు కలిగిన ఇక్కత్‌పట్టు చీరను సృష్టించాడు. యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లికి చెందిన సాయిని భరత్ అనే యువ చేనేత కళాకారుడు అద్భుత కళ రూపాలను రూపొందిస్తున్నాడు. ఎంటెక్ చేసిన సాయిని భరత్ కు చేనేత పై ఎంతో మక్కువ. అంది వస్తున్న టెక్నాలజీ సహాయంతో చేనేత రంగంలో అద్భుతాలు సృష్టించాలని ప్రయత్నించాడు. ఇందులో భాగంగానే కొన్నేళ్ల క్రితం భరత్ మొదటి సారిగా రెండు వేర్వేరు రంగులు, డిజైన్లు కలిగిన ఇక్కత్ దుపట్టాను మగ్గంపై తయారు చేశారు. ఎంతో కళాత్మకంగా దుపట్టాను రూపొందించి నందుకు గాను 2018లో కేంద్ర ప్రభుత్వం నుంచి నేషనల్ మెరిట్ సర్టిఫికెట్ అందుకున్నారు. అదే స్ఫూర్తితో ఇక్కత్ కీర్తిని ఖండాంతరం చేయాలని రెండున్నర ఏళ్లు కష్టపడి, ఎంతో సృజనాత్మకంగా ఆలోచించి ఒక చీరకు వేర్వేరు డిజైన్లు, రంగులు వచ్చేలా అభివృద్ధి చేశారు.అనంతరం టై అండ్ డై డిజైనింగ్, మగ్గంతో పాటు వీవింగ్‌లో సైతం ప్రత్యేకమైన పరిజ్ఞానాన్ని వినియోగించి 15 రోజులు మగ్గంపై నేసి రెండు వైపులా వేర్వేరు డిజైన్లు, రంగులు కలిగిన ఉల్టా లేని పట్టు చీరను తయారు చేశారు. దీంతోపాటు కొత్త డిజైన్లతో 3 శాంపిల్ ఇక్కత్ పట్టుచీరలను రూపొందించారు. వీటికి పేటెంట్ కోసం భరత్ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక్కత్‌లో సాధ్యం కాని ఓ కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి.. పరిశ్రమకు కొత్త ఇమేజ్ తీసుకొస్తున్న భరత్ ప్రతిభను కేంద్ర, రాష్ట్ర స్థాయి అధికారులు, స్థానికులు ప్రశంసిస్తున్నారు. పట్టుచీరలే కాకుండా భవిష్యత్తులో ఫర్నిషింగ్ వస్త్రాలనూ రూపొందించనున్నట్లు భరత్ తెలిపారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీలు వీళ్లేనా...

నిజామాబాద్, జనవరి 23, ( త్వరలో ఖాళీ కాబోతున్న గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ స్థానాలపై అధికార కాంగ్రెస్ పార్టీ గట్టిగానే ఫోకస్ పెట్టింది. మూడుకి మూడు స్థానాలు గెలుచుకుని శాసనమండలిలో బలం పెంచుకోవడానికి వ్యూహాలు పన్నుతోంది. అందులో భాగంగా అభ్యర్థుల ఎంపికకు సంబంధించి ఆచితూచి అడుగులు వేస్తుంది. సమర్థులైన అభ్యర్థులను లిస్ట్ అవుట్ చేసి హైకమాండ్ ఆమోదం కోసం పంపినట్లు ప్రచారం జరుగుతోంది. ఎన్నికలకు సమయం సమీపిస్తుండడంతో ఆశవహులు ఎవరి ప్రయత్నాల్లో వారు బిజీ అయ్యారంట.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పి.. మాట ప్రకారం 53 వేల పైగా ఉద్యోగ నియామక పత్రాలను ఇచ్చింది. దీంతో నిరుద్యోగ వర్గం తమకు మద్దతుగా నిలబడుతుందని అంచనా వేస్తోంది హస్తం పార్టీ. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం ఎన్నిక దగ్గర పడుతుంది. ఇలాంటి తరుణంలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించిన రేవంత్



రెడ్డి సర్కారు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానంలో ఈజీ గా గెలుస్తామన్న ధీమాతో కనిపిస్తుంది.ఒక గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానంతో పాటు రెండు టీచర్ నియోజకవర్గ ఎమ్మెల్సీల ఎన్నికలు జరగనున్నాయి. మార్చి 31 నాటికి ముగ్గురు ఎమ్మెల్సీల పదవీ కాలం పూర్తి కానుంది. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు ఎంపికపై కసరత్తు కాంగ్రెస్ ఇప్పటికే మొదలుపెట్టింది. కాంగ్రెస్ సీనియర్ నేతలు, జిల్లాల నుంచి ప్రాతినిధ్యం వహించే ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను ఇప్పటికే సేకరిస్తుంది. రాష్ట్ర అధినాయకత్వం ఖాళీ అవుతున్న గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గాలపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. సమీక్ష సమావేశాలు సైతం పూర్తి చేశారు. ఈ వారంలో అభ్యర్థుల ఎంపిక కు సంబంధించిన ప్రక్రియను పూర్తి చేయాలని పార్టీ భావిస్తోంది.కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ జిల్లాలు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానం పరిధిలో ఉన్నాయి. ప్రస్తుతం అక్కడ జీవన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తూ ఉన్నారు. అయితే ఆ సారి ఆయనకు టికెట్ దక్కడం అనుమానమే అంటున్నారు. ఆ క్రమంలో కొత్త అభ్యర్థి ఎంపిక కోసం పార్టీ కసరత్తు చేస్తోంది. ఇక ఆశావాహులు ఎవరికి వారు తమ ప్రయత్నాలు చేసుకుంటున్నారు. విద్యాసంస్థలు యజమానులు కాంగ్రెస్ నుండి బరిలో నిలిచేందుకు పోటీ పడుతున్నారు. ఎమిగోస్ విద్యాసంస్థల అధినేత రమణా రెడ్డి, అల్ఫోన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ నరేందర్ రెడ్డి కూడా కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నారు.ఏమిగోస్ విద్యాసంస్థల అధినేత రమణారెడ్డి గాంధీ భవన్లో ఇటీవల పిసిసి చీఫ్ మహేష్ గౌడ్‌ని కలిశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహాలను కలసి తన బయో డేటాను సమర్పించారు. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు మిగిలిన మంత్రులు, ఎమ్మెల్యే లు ఎంపీ లను కలసి మద్దతు కోరతానంటున్నారు.టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలా..? మద్దతు ఇవ్వాలా అనే దానిపై చర్చ నడుస్తుంది ఖమ్మం, వరంగల్, నల్గొండ టీచర్స్ నియోజక వర్గానికి ఎన్నిక జరగనుంది. ప్రస్తుతం ఎమ్మెల్సీ గా అలుగుబెల్లి నర్సిరెడ్డి కొనసాగుతున్నారు. ఈ నియోజక వర్గం లో కమ్యూనిస్టుల అభ్యర్థిగా నర్సి రెడ్డి తిరిగి బరిలో ఉంటారు. అసెంబ్లీ ఎన్నికల్లో సైతం కామ్రేడ్లను కలుపుకుని పోయిన కాంగ్రెస్.. ఈ సారి అక్కడ వారికి మద్దతిస్తుందంటున్నారు.ఇక రెండో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గం.. కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల్లో విస్తరించి ఉంది. ప్రస్తుతం రఘోత్తమ్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆ నియోజకవర్గానికి సంబంధించి పార్టీలో సీనియర్ నేతలు.. జిల్లా మంత్రుల అభిప్రాయాలు సేకరించాలని పీసీసీ ప్రెసిడెంట్ భావిస్తున్నారు. పార్టీలో ఉన్న ఉపాధ్యాయ సంఘం నేతల అభిప్రాయాలు సేకరించిన తర్వాత.. ఆ నియోజక వర్గం లో పార్టీ వ్యూహాన్ని ప్రకటించే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానం తొలి ప్రాధాన్యతగా మారింది. అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం ఉద్యోగ నియామకాల మీదనే ఎక్కువ ఫోకస్ చేసింది కాబట్టి అక్కడ గెలిచి తీరతామన్న ధీమా పార్టీ పెద్దల్లో వ్యక్తమవుతుంది.

39 గంగిరెడ్డిపాలెం గ్రామ జమ్మి కాలువకు మరమ్మత్తులు

23 లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే యరపతినేని

టిడిపి యూత్ నాయకులు యారాశి నరేంద్ర వెల్లడి

మాచవరం, ఉ

మాచవరం మండలం గంగిరెడ్డి పాలెం గ్రామంలో జమ్మి కాలువ మరమ్మత్తు పనులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టిడిపి యూత్ నాయకులు యరాసి నరేంద్ర మాట్లాడుతూ, గత 15 సంవత్సరాలుగా ఈ కాలవ మరమ్మత్తులకు నోచుకోక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విషయం తెలిసిన వెంటనే గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు జమ్మి కాలువ మరమ్మతులు చేయించేందుకు నిధులు మంజూరు చేశారన్నారు. జమ్మి కాలువ పూడికతీత అనంతరం ఆయకట్టునున్న చివరి భూముల కూడా సకాలంలో నీరు అందుతుందని అందుకే ఈ మరమత్తు పనులు చేపట్టామన్నారు. మొత్తం మూడు కాలువలకు సుమారు 23 లక్షల రూపాయల నిధులతో ఈ పనులు ప్రారంభించామన్నారు. ఈ కార్యక్రమంలో గంగిరెడ్డిపాలెం గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

==============================

48తన కార్యాలయంపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే గూడెం

సంగారెడ్డి

పటాన్ చెరు నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడిని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఖండించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నేతల దాడి దుర్మార్గమైన ఆలోచన. దాడి వెనుక నుండి నడిపించిన కాటా శ్రీనివాస్ గౌడ్ దుర్మార్గుడు. జీవితంలో కాటా శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్యే గా గెలవడని అన్నారు.

మూడుసార్లు ఓడిన కాటా శ్రీనివాస్ గౌడ్ కు కనీసం సిగ్గు లేదు.. రాలేదు. ఒకసారి ప్రజలు సర్పంచ్ గా గెలిపిస్తే ట్రెజరిని పూర్తిగా మాయం చేసాడు. పిచ్చి పిచ్చి ఆలోచనలను కాటా మానుకోవాలి

పటాన్ చెరు నియోజకవర్గంలోని 3 మునిసిపాలిటీలకు కాలపరిమితి పూర్తవుతున్న క్రమంలో అభివృద్ధి పనులకు వేగంగా శంకాస్థాపనలు చేసుకుంటున్న క్రమంలో సహకరించాల్సిన కాంగ్రెస్ నేతలు, వ్యతిరేకంగా కార్యక్రమాలు చేయటం మంచిది కాదు.

క్యాంప్ కార్యాలయం ఎమ్మెల్యే ఇళ్లు లాంటిది దానిపై దాడి చేయటం దారుణమని అన్నారు. కార్యకర్తలను ఎలా కాపాడుకోవాలో తనకు తెలుసు. కొందరు చీప్ మెంటాలిటీతో పని చేస్తున్నారు. క్యాంప్ కార్యాలయం పై దాడికి సంబంధించి జిల్లా ఎస్పి, ఐజిలతో పాటు కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేయటం జరిగిందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు..

=======================

49 విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

వనపర్తి

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలతో పాటు అన్ని వసతి గృహాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని రాష్ట్ర మైనార్టీ వెల్ఫేర్ డైరెక్టర్, ఉజ్జన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లు పేర్కొన్నారు

గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎస్టి బాలికల గురుకుల విద్యాలయంలో వారు విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వసతి గృహాల్లో విద్యనభ్యసించే విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో 40% డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచిందని, వీటితోపాటు నాణ్యమైన విద్య అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బులను నిర్మిస్తోందని వారు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గంలో మైనార్టీలకు సంబంధించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి 43 పనుల మంజురీలను కోరుతూ, ఉద్యాన శాఖ తరపున మంజూరు చేసే తుంపర సేద్యం కు సంబంధించి 3600 యూనిట్లను మంజూరు చేయాలని కోరుతూ స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి నేరుగా నివేదికలను సమర్పించారు

ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జలుద్దీన్, బీసీ సంక్షేమ శాఖ అధికారి సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపర్తిలో ఘనంగా మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు

## ఫోన్ ద్వారా మంత్రి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

పుట్టపర్తి :23

పుట్టపర్తి నియోజకవర్గంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకుడు రాష్ట్ర విద్యాశాఖ ,ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో తెలుగు తమ్ముళ్లు ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం , అన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్లు ,పండ్లు పంపిణీ చేశారు. ఆమడ గూరు,పుట్టపర్తి తో పాటు అనంతపురం లో పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి ఆదేశాల మేరకు కళాశాల సిబ్బంది, విద్యార్థులు పలు వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు పండ్లు , బ్రెడ్లు పంపిణీ చేశారు. యువ నాయకుడు మంత్రి నారా లోకేష్ బాబు జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి లు ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతపురం నగరంలోని పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల లో గురువారం టీడీపీ అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కట్ చేసి అందరికి పంచి పెట్టి మంత్రి లోకేష్ బాబు కు బర్త్ డే విషెష్ చెప్పారు.అదే విధంగా పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు ,పుట్టపర్తి మున్సిపాలిటీ, పుట్టపర్తి రూరల్ ,బుక్క పట్నం,కొత్త చెరువు, ఆమడగూరు మండలాల్లో మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకల సందర్భంగా పెద్ద ఎత్తున టీడీపీ కార్యకర్తలు పలు సేవ కార్యక్రమాలు చేపట్టారు. టిడిపి కార్యకర్తలు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలువురికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు,పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.



## ట్రావెల్స్ బస్సు బోల్తా..యువతి మృతి

రాజమండ్రి

రాజమండ్రి సమీపంలో కావేరి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుప్రమాదానికి గురయింది. ఘటనలో వైజాగ్ కి చెందిన యువతి మృతి చెందింది. 18 మందికి గాయాలుఅయ్యాయి. గామున్ బ్రిడ్జి రహదారిపై కాతేరు వద్ద కావేరి ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. వైజాగ్ నుండి హైదరాబాద్ వెళుతుండగా అర్ధరాత్రి రాజమండ్రి సమీపంలో జరిగిన దుర్ఘటన జరిగింది. క్షతగాత్రులు రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రి, ప్రైవేట్ ఆస్పత్రులకు తరలించారు.

## పరిశీలనలో అరకు ఏయిర్ పోర్టు ఏర్పాటు

విశాఖపట్నం

అరకులో ఎయిర్పోర్ట్ ఏర్పాటు ప్రతిపాదన పరిశీలనలో ఉందని అరకు ఎంపీ తనూజా రాణి అన్నారు.అరకులో పాస్పోర్ట్ సేవా కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు గిరిజన ప్రాంతం గననీయంగా అభివృద్ధి చెందు తుం దని వివరించారు గతంలో సింగిల్ లైన్ రోడ్డు ఇప్పుడు నాలుగు లైన్లు గా మారిందని అన్నారు అలాగే సింగిల్ లైన్ రైల్వే ట్రాక్ డబుల్ ట్రాక్ గా మారుతోందని గుర్తు చేశారు ఇప్పుడు పాస్పోర్ట్ సేవా కేంద్రం వచ్చింది అలాగే త్వరలో ఎయిర్పో ర్ట్ కూడా వస్తుందని అన్నారు.ఈ విష యంపై ఇప్పటికే సివిల్ ఏవి యేషన్ మంత్రిత్వ శాఖకి ప్రతిపా దన తీసుకు వెళ్లినట్టు చెప్పారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకా రంతో అరకులో ఎయిర్ పోర్ట్ త్వరితగతిన వస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.

## అనకాపల్లి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### మంత్రి కొల్లు రవీంద్ర

అనకాపల్లి

కలిసి పనిచేసి జిల్లానుపారిశ్రామిక, వ్యవసా య రంగాల్లో పరుగులు పెట్టిద్దామని,జిల్లానుఅన్ని రంగా ల్లో సమగ్రంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని జిల్లా ఇన్చార్జి మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొ న్నారు.అనకాపల్లి జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రణాళికల అమలుపై అధికారులు, ప్రజాప్రతినిధులతో కలెక్టరేట్లోని సమావేశ మందిరం లో సమీక్ష నిర్వహించా రు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అనకా పల్లి జిల్లాను ఐదేళ్లలో రాష్ట్రంలో మొదటిస్థానంలో నిలిచేలా సమష్టి గా కృషి చేయాలన్నారు. తలసరి ఆదాయంలో విశాఖపట్నం జిల్లా మొదటి స్థానంలో వుండగా, పక్కనే వున్న అనకాపల్లి జిల్లా 12వ స్థానం లో ఉందని అన్నారు. జిల్లాలో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొ ని 2029 నాటికి విశాఖపట్నంతో సమానంగా అనకాపల్లిని అభివృద్ధి లో నిలిపేందుకు అధికారులు కలసి కట్టుగా పనిచేయాలని అన్నారు. ఇప్పటికే మంజూరైన అభివృద్ధి పనులను నిర్దే శిత గడువులోగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకు రావాలన్నారు. జిల్లాలో రోడ్ల మర మ్మతులను ఈ నెలా ఖరులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మం జూరైన నిధులు మార్చి నెలాఖరు లోగా ఖర్చు చేయాలని, అందువల్ల అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చెప్పారు

## రెవెన్యూలో ఇంటి దొంగలు

మెదక్, జనవరి 23,

సమాజానికి ఉపయోగపడే ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. కొంచెం అవకాశమున్నా అక్రమాలకు పాల్పడుతున్నారు. దొరికనంతా దోచుకుంటున్నారు. పేద, ధనిక అని తేడా లేకుండా వసూళ్ల పర్వం పడుతున్నారు. యువతకు రోల్ మోడల్ గా ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు డబ్బుల కోసం దిగజారి ప్రవర్తిస్తున్నారు.తాజాగా ఎస్సారెస్పీ రెవిన్యూ అధికారులు టేకు దొంగలుగా మారారు. ఎలాంటి అనుమతి లేకుండా టేకు చెట్లను నరికివేస్తున్నారు. ఎస్సారెస్పీ డిప్యూటీ కలెక్టర్ కార్యాలయంలో ఎలాంటి గుట్టు చప్పుడు లేకుండా టేకు చెట్లను నరికి దొంగలిస్తున్నట్లు ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. రక్షించాల్సిన అధికారులు భక్షించడవేంటని పలువురు నిలదీస్తున్నారు. కార్యాలయం లోపల టేకు చెట్లను నరికి దొంగలించి గదిలో భద్రపరిచారు. అంతేగాకుండా మొదలు భాగం కనబడకుండా మోరం కప్పే ప్రయత్న చేస్తున్నారు.అయితే.. మీడియా ప్రతినిధులను చూడగానే స్పెషల్ డిప్యూటీ తహశీల్దార్ అయిన అజయ్ కుమార్ తప్పించుకునే ప్రయత్నం చేశాడు. తనకు ఈ టేకు చెట్ల దొంగతనానికి ఎలాంటి సంబంధం లేదని బుకాయింపు చర్యలకు పాల్పడ్డాడు. ఫారెస్ట్ అధికారులు కార్యాలయానికి చేరుకుని.. కార్యాలయం తలుపులు బద్దలు గొట్టి టేకు దుంగలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 15 టేకు దుంగలను గుర్తించి నెంబరింగ్ వేసి పంచనామా చేశారు. అక్రమాలకు పాల్పడిన ఈ రెవిన్యూ అధికారులపై ఫారెస్ట్ అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.నిజాయితీ ఉండాల్సిన ప్రభుత్వ అధికారులు ఇలా అవినీతికి పాల్పడడం పట్ల సోషల్ మీడియాలో నెటిజన్లు నిలదీస్తున్నారు. ఇలాంటి అవినీతి పనులకు పాల్పడే అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని సోషల్ మీడియాలో కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికైనా అవినీతి పనులకు పాల్పడే అధికారులు బుద్ధి తెచ్చుకోవాలని తిట్టిపోస్తున్నారు

# జిల్లాల్లో మంత్రులకు నిరసనగా సెగ

కరీంనగర్, జనవరి 23, తెలంగాణలో నిర్వహిస్తోన్న గ్రామ సభలు నిరసనలకు వేదికగా మారాయి. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం భారీగా దరఖాస్తులు సమర్పిస్తున్నారు. గతంలో ఇచ్చిన దరఖాస్తుల సంగతేంటని ప్రశ్నిస్తూ స్థానిక సమస్యలపై మండిపడుతున్నాయి. మంత్రులకు సైతం నిరసన సెగ తగిలింది కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామసభలు నిరసన ఆందోళనలకు వేదికలుగా మారుతున్నాయి. రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల కోసం భారీగా దరఖాస్తులు సమర్పిస్తూనే ఇదివరకు ఇచ్చిన దరఖాస్తుల సంగతేంటని ప్రశ్నిస్తూ స్థానిక సమస్యలపై ఏకరువు పెడుతున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పర్యటించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లకు నిరసన సెగ తగిలింది.నిరుపేదల నిరసన ఆందోళన మధ్య ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు జరుగుతున్నాయి. కొత్త రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపిక జాబితా ఆమోదానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సభలు దరఖాస్తుల స్వీకరణ, నిరసన ఆందోళనకు వేదికలుగా మారాయి. ఏళ్ళ తరబడి రేషన్ కార్డు కోసం ఎదురు చూస్తున్న వారికి ప్రభుత్వం ప్రాథమికంగా తయారు చేసిన జాబితాలో పేర్లు లేకపోయేసరికి అర్హులైన నిరుపేదలు ఆగ్రహావేషాలు వ్యక్తం చేస్తూ అధికారులను పాలకులను నిలదీస్తున్నారు. ఇది వరకు ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తులు ఏమయ్యాయి... సమగ్ర కులగణన సర్వే ద్వారా తేల్చింది ఏంటి అని ప్రశ్నిస్తున్నారు. మళ్ళీ ఎందుకు దరఖాస్తులు తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిరసన ఆందోళనలతో చాలా గ్రామాల్లో ప్రభుత్వం ప్రాథమికంగా తయారు చేసిన జాబితాను ప్రకటించకుండా అర్హులైన నిరుపేదలందరికీ కొత్తగా రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తామని అధికారులు పాలకులు ప్రకటించి తప్పించుకుంటున్నారు.ప్రజాపాలన గ్రామ సభలో భాగంగా రాష్ట్ర పౌరసరఫరాలు, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు నిరసన సెగ తగిలింది. ఉమ్మడి జిల్లాలో సుడిగాలి పర్యటనతో నాలుగు గ్రామ సభలో పాల్గొన్నారు. మానకొండూర్ నియోజకవర్గం రేణికుంట, చొప్పదండి నియోజకవర్గం నారాయణపూర్, వేములవాడ నియోజకవర్గం రుద్రంగి, ధర్మపురి నియోజకవర్గం జైన గ్రామసభలో పాల్గొన్న మంత్రులకు నారాయణపూర్ రిజర్వాయర్ నిర్వాసితులు నిరసన సెగ తగిలించారు. రిజర్వాయర్ తో తమ కొంపలు ముంచొద్దని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాకాలంలో రిజర్వాయర్ నుంచి ఇళ్లలోకి నీళ్లు చేరి నిద్రలేని రాత్రి గడపవలసి వచ్చిందని కన్నీటి పర్యంతమయ్యారు. మరికొందరు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇంకా ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకోవాలని నిలదీశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతుండగా ఆందోళనతో అడ్డుతగిలారు. దీంతో మాజీ సర్పంచ్ నజీర్ హుస్సేన్ ను పోలీసులు అరెస్టు చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వారిని సముదాయించి రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ళు నిరంతర ప్రక్రియ అని నిరుపేదలందరికీ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఆందోళన విరమింపజేశారు.గత పాలకుల నిర్లక్ష్యం వల్లే నిరుపేదలకు పదేళ్లుగా రేషన్ కార్డులు అందలేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. 10 ఏళ్ళలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ కార్డుల కోసం ఇప్పటికీ 40 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు అర్హులైన పేదలను అందరికీ రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం త్వరలో ఇవ్వబోతున్నామని ప్రకటించారు. ప్రస్తుతం 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని అవి యథావిధిగా పని చేస్తాయని, పాత కార్డులను తొలగించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు నిరంతర ప్రక్రియని తెలిపారు. ఇదివరకు దరఖాస్తు చేసుకోని వారు మాత్రమే ప్రస్తుతం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. గతంలో ప్రజావాణి, ప్రజాపాలన, మీసేవ లో దరఖాస్తు చేసుకున్న వారికి కుల గణనలో రేషన్ కార్డు లేదని తెలిపిన వారిలో అర్హులను గుర్తించి రేషన్ కార్డులు అందజేస్తామన్నారు.నాలుగు పథకాలు అమలు చేస్తున్న నేపథ్యంలో కొందరు ఓర్వలేక ప్రజల్ని రెచ్చగొడుతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. పదేళ్ళు ఏ పని చేయలేని వారు, ఇప్పుడు జాబితాలో పేర్లు లేవని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎవరు ఎన్ని చెప్పినా నమ్మకండి...ఎవ్వరు ఆందోళన చెందవద్దని మంత్రి పొన్నం కోరారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందిస్తామన్నారు.గ్రామసభల్లో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ప్రాజెక్టుల బాటపట్టారు. నిర్మాణంలో ఉన్న నారాయణపూర్, కలికోట సూరమ్మ రిజర్వాయర్లను సందర్శించారు. స్థానిక శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యం భూ సేకరణ పని పూర్తి కావాల్సి ఉందని అందుకు ప్రభుత్వం తగిన నిధులు కేటాయించి పనులు పూర్తి చేయాలని కోరారు. కలికోట సూరమ్మ రిజర్వాయర్ లో వచ్చే వర్షాకాలంలో నీటిని నిలువ చేసేలా కృషి చేస్తామని మంత్రులు తెలిపారు. అదేవిధంగా ఏడాదిలోగా నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం వేల కోట్లు ఖర్చు చేసి నామమాత్రం ప్రయోజనం చేకూర్చిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభం జరిగేలా చూస్తుందన్నారు. నారాయణపూర్, కలికోట సూరమ్మ రిజర్వాయర్ లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి ఏడాదిలో పూర్తి చేయిస్తామన్నారు. ముంపు బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# హైదరాబాద్ లో తగ్గిన రియల్ జోష్...

హైదరాబాద్, జనవరి 23,

గృహ విక్రయాలు 2024లో 5 లక్షల యూనిట్ల నుంచి 4.70 లక్షల యూనిట్లకు పడిపోయాయి. హైదరాబాద్‌లో అత్యధిక క్షీణత కనిపించింది. ఢిల్లీ-ఎన్సీఆర్, నవీ ముంబై నగరాల్లో మాత్రమే అమ్మకాలు పెరిగాయి.టాప్ 9 నగరాల్లో హౌసింగ్ సేల్స్ 9 శాతం క్షీణించి 4.7 లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయి. అదే సమయంలో సార్వత్రిక ఎన్నికలు, రుతుపవనాల కారణంగా కార్యకలాపాలు రెండొంతులు తగ్గడంతో 2024లో కొత్త సరఫరా 15 శాతం క్షీణించి 4.11 లక్షల యూనిట్లకు పడిపోయిందని ఎన్ఎస్ఈ లిస్టెడ్ రియల్ ఎస్టేట్ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్ ఈక్విటీ నివేదిక తెలిపింది.

2023లో విక్రయించిన యూనిట్ల సంఖ్య 5.14 లక్షలు కాగా, 2023లో లాంచ్ చేసిన యూనిట్ల సంఖ్య 4.81 లక్షలుగా ఉంది.

2024 లో 9 నగరాలలో రెండు నగరాల్లో మాత్రమే గృహాల అమ్మకాలు పెరిగాయి. నవీ ముంబై అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. కాగా హైదరాబాద్ అత్యధిక క్షీణతను నమోదు చేసింది.

2024లో నవీ ముంబైలో గృహ విక్రయాలు 16 శాతం పెరిగి 33,870 యూనిట్లకు చేరుకున్నాయి. ఢిల్లీ-ఎన్సీఆర్‌లో గృహ విక్రయాలు 2024లో 5 శాతం పెరిగి 43,923 యూనిట్లకు చేరుకున్నాయి.

బెంగళూరులో గృహ విక్రయాలు 9 శాతం క్షీణించి 60,506 యూనిట్లకు పరిమితమయ్యాయి. చెన్నైలో గృహ విక్రయాలు 11 శాతం క్షీణించి 19,212 యూనిట్లకు, హైదరాబాద్ లో 25 శాతం క్షీణించి 61,722 యూనిట్లకు పరిమితమయ్యాయి.

ముంబైలో 6% తగ్గి 50,140 యూనిట్లకు, పూణేలో 13% తగ్గి 92,643 యూనిట్లకు, థానేలో 5% తగ్గి 90,288 యూనిట్లకు చేరుకున్నాయి. కోల్‌కతాలో గృహ అమ్మకాలు 2024 లో 1% తగ్గి 18,595 యూనిట్లకు చేరుకున్నాయి.

తొమ్మిది నగరాలకు గాను 4 నగరాల్లో కొత్త సరఫరా పెరిగింది. ఢిల్లీ-ఎన్సిఆర్ అత్యధిక వృద్ధిని నమోదు చేసింది. హైదరాబాద్ అత్యధిక క్షీణతను నమోదు చేసింది.2023 పీక్ ఇయర్ కావడంతో 2024లో హౌసింగ్ సప్లై, సేల్స్ తగ్గడానికి బేస్ ఎఫెక్ట్ కారణం. అయితే 2024 లో సరఫరా-డిమాండ్ నిష్పత్తి 2023లో మాదిరిగానే ఉంది. ఇది స్థిరాస్తి రంగం మౌలికాంశాలు బలంగా, ఆరోగ్యంగా ఉన్నాయని సూచిస్తుంది " అని ప్రాప్ ఈక్విటీ సీఈవో, వ్యవస్థాపకుడు సమీర్ జసుజా అన్నారు.ఈ ఏడాది సరఫరా, అమ్మకాల పరంగా హైదరాబాద్ అత్యల్ప పనితీరు కనబరిచిందన్నారు. ఎన్సీఆర్‌లోని నగరాలు ఈ ఏడాదిలో కొత్త సరఫరా, అమ్మకాల్లో మంచి వృద్ధిని సాధించాయని తెలిపారు. బలహీనమైన డిమాండ్ డెవలపర్లను కొత్త ప్రాజెక్టులకు నెమ్మదిగా వెళ్లడానికి ప్రేరేపించి ఉండవచ్చనని తెలిపారు.ఢిల్లీ-ఎన్సీఆర్‌లో కొత్త సరఫరా 2024 లో 54% పెరిగి 45503 యూనిట్లకు, బెంగళూరులో సరఫరా 27% పెరిగి 72,111 యూనిట్లకు, చెన్నైలో 6% పెరిగి 20,522 యూనిట్లకు, ముంబై 4% పెరిగి 40,963 యూనిట్లకు చేరుకున్నాయి.హైదరాబాద్ (49%), కోల్‌కతా (28%), నవీ ముంబై (10%), పూణే (27%), థానే (25%) నగరాలలో కొత్త సరఫరా పడిపోయింది.

## నల్గొండ కాంగ్రెస్ లో కొత్త వర్సెస్ పాత...

నల్గొండ, జనవరి 23,

నల్గొండ కాంగ్రెస్‌లో కొత్త, పాతల పంచాయితీ నడుస్తోంది. ముఖ్యంగా నకిరేకల్ నియోజకవర్గంలో భర్తీ చేసిన నామినేటెడ్ పోస్టుల విషయంలో..ఎమ్మెల్యే వేముల వీరేశం వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నట్లుగా మారాయట పాలిటిక్స్. నకిరేకల్ సెగ్మెంట్‌లోని మార్కెట్ కమిటీల నియామకంలో తమ వర్గానికి, సీనియర్ నేతలకు అన్యాయం జరిగిందని భావిస్తోందట కోమటిరెడ్డి టీమ్.వేముల వీరేశంతో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నేతలకు నామినేటెడ్ పోస్టులు కట్టబెట్టారని..ఆ నేతలకు కాంగ్రెస్ పార్టీకి సంబంధం ఏంటంటూ లోకల్ లీడర్లు గళమెత్తున్నారట. దీంతో ఎమ్మెల్యే వేముల వీరేశం వర్సెస్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నట్లుగా మారిపోయిందట సీన్.మొన్నటి వరకు అంతా బానే కనిపించినా..నకిరేకల్ నియోజకవర్గంలో అసలు కథ ఇప్పుడే షురూ అయిందన్న టాక్ వినిపిస్తోంది. నియోజకవర్గంలో అధికార పార్టీ రెండు వర్గాలుగా చీలిపోయిందని..పాత, కొత్త కాంగ్రెస్ పార్టీ అంటూ క్యాడర్ కూడా రెండు వర్గాలుగా విడిపోయారనే చర్చ జరుగుతోంది. ఇక నామినేటెడ్ పోస్ట్‌ల ఇష్యూ మరింత చిచ్చురేపిందట. నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని నార్కట్‌పల్లి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత మండలం.ఒకప్పుడు నల్గొండ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న చిట్యాల, నార్కట్‌పల్లి మండలాలు 2009 నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నకిరేకల్ సెగ్మెంట్‌లో కలిశాయి. దీంతో నకిరేకల్ నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి బలమైన క్యాడర్, అనుచరవర్గం ఉంది. అందుకే ఎన్నికలకు ముందు వేముల వీరేశం కాంగ్రెస్‌లో చేరేందుకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సుముఖత కోసం చాలా రోజులు ఆగాల్సి వచ్చిందంటుంటారు. అయితే అధికారంలోకి వస్తే తమ హవానే నడుస్తుందని భావించిన కోమటిరెడ్డి వర్గం..అడుగడుగునా ఇబ్బందులే ఎదురవుతున్నాయని ఫీలవుతుందట.కోమటిరెడ్డి వర్గం అసంతృప్తికి ఇటీవల నియమించిన చిట్యాల, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీల కొత్త కార్యవర్గమేనట. చిట్యాల, నకిరేకల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, సభ్యుల్లో మొదటి నుంచి పార్టీ జెండా మోసినోళ్ల పేరు ఒక్కటి లేదట. బయట నుంచి వచ్చిన వారికి పదవులు కట్టబెట్టారట. చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన నర్రా మోహన్ రెడ్డిది టీడీపీ, బీఆర్ఎస్ బ్యాక్ గ్రౌండ్. అసెంబ్లీ ఎన్నికల ముందు ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి కాంగ్రెస్‌లోకి వచ్చారు.అక్కడ ఇదే పోస్ట్‌పై సీనియర్ నేత పోకల దేవదాసుతో పాటు చాలా మంది సీనియర్లు గంపెడాశలు పెట్టుకున్నారట. అటు కోమటిరెడ్డి బ్రదర్స్ ప్రధాన అనుచరుడు చిన్న వెంకట్ రెడ్డి కూడా తన వర్గానికే మార్కెట్ ఛైర్మన్ పదవి ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేసినా..భంగపాటే ఎదురైందట. ఇక నియోజకవర్గ కేంద్రమైన నకిరేకల్‌లోనూ సేమ్ సీన్. అక్కడ కూడా కొత్త మార్కెట్ ఛైర్మన్‌గా గుత్తా మంజులా రెడ్డిని నియమించారు. ఈమె కూడా ఎన్నికల ముందు వేముల వీరేశంతో కలిసి బీఆర్ఎస్ నుంచి వచ్చారు.ఒక నామినేటెడ్ పోస్ట్‌ల విషయంలోనే కాదు..మంత్రి కోమటిరెడ్డి అనుచరుడు అంటే చాలు..సదరు నేతను దూరం పెడుతున్నారట ఎమ్మెల్యే వేముల వీరేశం. తనతో పాటు పార్టీలోకి వచ్చిన వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని గుస్సా అవుతున్నారు సీనియర్ కాంగ్రెస్ లీడర్లు. కనీసం అధికారిక కార్యక్రమాలకు కూడా సమాచారం ఇవ్వడం లేదట.అసలు పార్టీలో ప్రాధాన్యత, గౌరవం లేదని..పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా ఇంత అవమానం ఎదుర్కోలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి ఎన్నోసార్లు చెప్పుకుంటూ బాధ పడ్డారట క్యాడర్, లీడర్లు. వేముల వీరేశం చేరికను వ్యతిరేకిస్తే విన్నారా..వద్దూ వద్దూ అంటే కావాలని తెచ్చి పెట్టుకున్నారు..ఇప్పుడు చేయడానికేమీ లేదని తన అనుచరులపై గరం గరం అవుతున్నారట మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. దాంతో మింగలేక కక్కలేక..అలా అని పార్టీని వీడలేక అయోమయంలో పడిపోయారట కోమటిరెడ్డి వర్గం నేతలు.ఇక నియోజకవర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొనే కార్యక్రమాలకు ఎమ్మెల్యే వేముల వీరేశం అనుచరులు ఎవరూ హాజరుకావడం లేదట. కోమటిరెడ్డిని కలవడానికి కానీ..కార్యక్రమాలకు కానీ ఎవ్వరూ వెళ్లొద్దని మౌఖిక ఆదేశాలు వెళ్లాయట. ఈ మాట ఎవరూ ఇచ్చారంటే..అందరి వేళ్ళు ఎమ్మెల్యే వేముల వీరేశం వైపే చూపిస్తున్నాయని గుసగుసలు వినిపిస్తున్నాయి.ఇటీవల నకిరేకల్ నియోజకవర్గ పరిధిలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి వర్ధంతి కార్యక్రమాలకు స్వయంగా మంత్రి హాజరైనా..ఎమ్మెల్యే వీరేశం కానీ.. ఆయన అనుచరులు కానీ అందులో పాల్గొనకపోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఎమ్మెల్యే వీరేశం మాత్రం తమ మధ్య ఎలాంటి గ్యాప్ లేదని..అంతా బానే ఉందని చెప్పుకొస్తున్నారు. నకిరేకల్ కాంగ్రెస్‌లో కొత్త, పాతల పంచాయితీ ఎక్కడ వరకు దారితీస్తుందో వేచి చూడాలి మరి.

# ఆ ముగ్గురిలో ఎవరు...

హైదరాబాద్, జనవరి 23, తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక క్లైమాక్స్‌కి చేరుకుంది. ఈ నెలాఖరుకే రాష్ట్ర బీజేపీకి కొత్త రథసారథి వస్తారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించడంతో.. కౌన్ బనేగా తెలంగాణ బీజేపీ చీఫ్?? అంటూ కాషాయ పార్టీలో చర్చనీయాంశంగా మారింది.. అయితే.. ఇదే కొశ్చన్‌పై గతకొన్ని రోజులుగా పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్‌హాట్ డిబేట్స్ నడుస్తున్నాయ్. అయితే టీబీజేపీ అధ్యక్షుడి ఎన్నిక ఆల్ మోస్ట్ క్లైమాక్స్‌కి చేరుకుంది. షార్ట్‌లిస్ట్ సైతం సిద్ధమైనట్లు తెలుస్తోంది. తెలంగాణ బీజేపీ అధ్యక్ష రేసులో ముగ్గురు నేతలు ఉన్నట్లు పేర్కొంటున్నారు. షార్ట్‌లిస్ట్‌లో ఈటల రాజేందర్, డీకే అరుణ, రామచంద్రరావు పేర్లు ఉన్నట్లు సమాచారం..ఈ సారి తనకు ఛాన్స్ ఇవ్వాలంటూ బీజేపీ పెద్దల్ని కలిశారు రామచంద్రరావు.. పార్టీలో మొదట్నుంచి ఉండడం, ఆర్ఎస్ఎస్ మద్దతుతో.. అధ్యక్ష పదవి కోసం రామచంద్రరావు ప్రయత్నాలు చేస్తున్నారు. సునీల్ బన్సల్, బీఎల్ సంతోష్ సహా ముఖ్యనేతలతో.. ఇప్పటికే అధ్యక్ష పదవి ఆశిస్తున్న నాయకులు సమావేశమయ్యారు.. అయితే.. హైకమాండ్ మహిళా కోటాలో డీకే అరుణ పేరు పరిశీలిస్తున్నట్లు కూడా చెబుతున్నారు. రెడ్డి సామాజికవర్గ సమీకరణాలు డీకే అరుణకు ప్లస్ పాయింట్స్ గా చెబుతున్నారు.. అయితే.. ముగ్గురిలో రేసులో ఈటల రాజేందర్ ముందున్నట్లు చెబుతున్నారు. తెలంగాణలో బీసీ నినాదం వినిపించేందుకు ఈటల ఆప్షన్ అని.. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఈటలకు ప్లస్ పాయింట్ అవుతుందని చెబుతున్నారు. అయితే.. షార్ట్ లిస్ట్ లో ఉన్న పేర్లను పరిశీలించిన తర్వాత త్వరలోనే కొత్త అధ్యక్షుడిని మోదీ, అమిత్ షా ఫైనల్ చేయనున్నట్లు చెబుతున్నారు.ప్రస్తుతం తెలంగాణ అధ్యక్షుడిగా ఉన్న కిషన్‌రెడ్డి ప్లేస్‌లో గతకొన్ని రోజులుగా చాలా పేర్లే వినిపించాయి. ఈటలతో పాటు ధర్మపురి అర్వింద్, రఘునందన్‌రావు పేర్లు తెరపైకి వచ్చాయి. కేంద్రమంత్రి బండి సంజయ్ కూడా ఉంటారనే ప్రచారం కూడా జరిగింది. ఐతే అన్నీ తోసిపుచ్చుతూ.. ఇప్పుడు 3 పేర్లను షార్ట్‌లిస్ట్ చేసినట్టు తెలుస్తోంది. ఈటల, డీకే అరుణ, రామచంద్రరావు.. ఈ ముగ్గురిలో ఒకరు అధ్యక్ష బాధ్యతలు చేపట్టే ఛాన్స్ ఎక్కువగా కనిపిస్తోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి..తెలంగాణ భారతీయ జనతా పార్టీ (బీజేపీ) అధ్యక్ష పదవిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉండాలన్న నిబంధనేది లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్‌ను రాష్ట్ర నేతల ఏకాభిప్రాయంతో సెలెక్ట్ చేస్తారని, వారం రోజుల తర్వాత బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నిక ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. ఈటల రాజేందర్ కూడా బీజేపీ అధ్యక్ష రేసులో ఉంటారని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో తర్వాత ప్రెసిడెంట్ ఎవరో తెలిసిపోయిందని, బీఆర్ఎస్ అనేది ఒక ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అని, బీజేపీలో వచ్చే అధ్యక్షుడు ఎవరో ఎవరూ చెప్పలేరని కిషన్ రెడ్డి అన్నారు. కొత్త సభ్యత్వాలు,పోలింగ్ బూత్ కమిటీలు,మండల కమిటీలు పూర్తయ్యాయని జిల్లా కమిటీల ఎన్నిక ప్రక్రియ నడుస్తోందని తెలిపారు. 600 మండల కమిటీలు పూర్తి చేస్తే..అందులో 50 శాతంపైగా బీసీలకే అధ్యక్ష బాధ్యతలు ఇచ్చామని తెలిపారు.పార్టీలో మహిళలకు 33 శాతం పదవులు ఇస్తామని స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని అన్నారు. తెలంగాణలో ఎవరితో పొత్తు ఉండదని, బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఉచితాలు వద్దని బీజేపీ ఎక్కడా చెప్పలేదని, రాష్ట్ర ఆదాయ వనరులను చూసుకుని ఎన్నికల హామీలు ఇ?వవాలని ఆయన అన్నారు.

==========================

# దివ్యాంగుల ఉపాది మరియు పునరావాస పథకం ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి: జిల్లా ఇంచార్జీ సంక్షేమ అధికారి ఫైజన్ అహ్మద్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 23: దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొంది ఇతరుల మాదిరి సాధారణ జీవనం గడపడానికి వ్యవసాయం మరియు అనుబంధ పరిశ్రమలు సేవా వ్యాపారాలను స్థాపించుకొని జీవనోపాధి పొందాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు ఉపాధి మరియు పునరావాస పథకం ప్రవేశపెట్టబడిందనీ జిల్లా ఇంచార్జీ సంక్షేమ అధికారి ఫైజన్ అహ్మద్ తెలిపారు. ఈ పథకం కింద బ్యాంకు లింకేజ్ లేకుండా నేరుగా 50,000- సబ్సిడీ తో 2024-25 ఆర్థిక సంవత్సరమునకు ఈ పథకం కింద నిర్మల్ జిల్లాకు 21 యూనిట్లు ద్వారా 10.50 లక్షలు సబ్సిడీ మంజూరు చేయడం జరిగిందని కాబట్టి తేదీ 23-01-2025 నుండి 02-02-2025 వరకు అర్హులైన దివ్యాంగులు %ట్రీజూం:7/స్త్రశీఎఎం.ఎన్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ%/ ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఇంచార్జీ సంక్షేమ అధికారి ఫైజన్ అహ్మద్ గారు ఒక ప్రకటనలో తెలిపారు.




ఈ పథకం కింద అర్హులు

1. కనీసం దివ్యాంగత్వం 40% శాతం పైన ఉండాలి

2. 21 నుండి 55 ఈ సంవత్సరాల వయసు లోబడి ఉండాలి.

3. ఆదాయపరిమితి. 1.5 లక్షల లోపు గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో 2 లక్షలులోపు ఉన్నవారు అర్హులు.

గమనిక: అభ్యర్థులు గత 5 సంవత్సరాలలో వికలాంగుల సంక్షేమ శాఖ లేదా మరే ఇతర శాఖ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి సబ్సిడీ పొంది ఉండకూడదు తెలిపారు. తదుపరి జిల్లా స్థాయి సెలెక్ట్ కమిటీ ద్వారా అర్హులైన వికలాంగులను సెలెక్ట్ చేసి మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలకై జిల్లా ఇంచార్జీ సంక్షేమ అధికారి, మహిళ, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ %ఖీ%-17 రెండవ అంతస్తు కలెక్టర్ కార్యాలయం (%×ఱూజ%) నిర్మల్ జిల్లా గారిని అన్ని కార్యాలయ పని వెలళలో సంప్రదించగలరని సంక్షేమ అధికారి(%×/జ%), జిల్లా ఇంచార్జ్ సంక్షేమ అధికారి ఫైజన్ అహ్మద్ పత్రికా ప్రకటనలో తెలిపారు.

# గ్రామ ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రతి ఒక్కరు ధరకాస్తు చేసుకోగలరు

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె. గజానంద్ పటేల్



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 23:

నిర్మల్ జిల్లా భైంసా పట్టణం లోని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి రాష్ట్ర ప్రభుత్వం జనవరి ఇరవై ఆరు నుండి ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలను అమలు చేస్తోంది, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా. ప్రజలు దాని గురించి ఆందోళన చెందకూడదు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాల ప్రయోజనాలను పొందుతారు. గ్రామాల్లో గ్రామసభలు మరియు వార్డు సభలు జరుగుతున్నందున, అక్కడికి వెళ్లి అధికారుల నుండి రేషన్ కార్డులు పొందని వారు, కానీ ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక గ్రామసభలలోనే జరుగుతుంది. ఎవరైనా అర్హులు ఉండి కూడా పొందకపోతే, గ్రామసభలో దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలను ప్రజలు నమ్మకూడదన్నారు. గత పది సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చారా అని సవాలు విసిరారు.రైతు భరోసా పథకం ద్వారా ప్రస్తుత పది వేల రూపాయలను పన్నెండు వేలకు పెంచారు. దేశంలోనే తొలిసారిగా భూమిలేని వ్యవసాయ కార్మికులకు పన్నెండు వేల రూపాయలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆర్థిక ఇబ్బందులు ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా ప్రజా సంక్షేమ పథకాలను అందిస్తుంది. మహిళలకు తెలంగాణ రాష్ట్ర ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇస్తున్న ఏకైక ప్రభుత్వం (కాంగ్రెస్ పార్టీ) అని భైంసా మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కొట్టె గజానంద్ పటేల్ అన్నారు.

# నారా లోకేష్ 42వ జన్మదినం సందర్భంగా 500 మంది పేదలకు అన్నదానం నిర్వహించిన టిడిపి నాయకులు





సూర్యాపేట జిల్లా బ్యూరో(భారత శక్తి) జనవరి 23:తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 42వ జన్మదినం సందర్భంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధులు షేక్ అలీ గార్లపాటి శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా కేక్ కట్ చేసి సుమారు 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ముత్తినేని శైలేశ్వరరావు మరియు నేరేడుచర్ల చిలుకూరు మఠంపల్లి చింతలపాలెం హుజూర్ నగర్ మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలోఈకార్యక్రమంలో బెల్లంకొండ రామ జోగి నేలపట్ల అంజయ్య ఎలక వెంకటేశ్వర్లు బొమ్మరాజు అంజి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కలిగివుండాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.

భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 23: గురువారం స్థానిక ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని, రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వాహన చోదకులందరికీ కంటి చూపు అత్యంత కీలకమన్నారు. ఇటువంటి కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వాహనచోదకులందరికీ కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా దృష్టిలోపాలను గుర్తించి, దానికి అనుగుణంగా చికిత్సలను తీసుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. రెండు రోజులపాటు చేపట్టనున్న కంటి వైద్య శిబిరంలో భాగంగా వీలైనంత ఎక్కువ మంది వాహనచోదకులకు కంటి పరీక్షలను నిర్వహించాలన్నారు. అంతకుముందు కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన రవాణా శాఖ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు. రోడ్డు ప్రమాదాల బారినపడి, ఇతర అనారోగ్య కారణాల వల్ల ఎంతోమంది సరైన సమయానికి రక్తం దొరకక మృత్యువాత పడుతున్నారని తెలిపారు. ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించే విధంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి నిర్మల్ ను రోడ్డు ప్రమాదాల రహిత జిల్లాగా మార్చాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 26 ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, తగిన చర్యలను చేపట్టడం ద్వారా 20 వరకు ప్రమాదకర ప్రాంతాలను ప్రమాద రహిత ప్రదేశాలుగా మార్చినట్లు తెలిపారు. ప్రమాదకర డ్రైవింగ్, హెల్మెట్



లేని డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పోలీసు శాఖ సహకారంతో ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి వచ్చిన పోశెట్టి అనే వృద్ధుని చేతిలో హెల్మెట్ ను గమనించిన కలెక్టర్ ఆయనను అభినందించారు. ప్రతి ఒక్కరు పోశెట్టిని ఆదర్శంగా తీసుకొని ద్విచక్ర వాహనాన్ని నడిపే సమయంలో ఎల్లప్పుడూ హెల్మెట్ ధరించాలని సూచించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్లు ముర్తాజ అలీ, రానాశ్రీ, అక్షయ్, రజినీకాంత్ లు, డిఎంహెచ్ఓ రాజేందర్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ కుమార్, నిర్మల్ పట్టణ తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

మంచిర్యాల,జనవరి 23 (భారత శక్తి): మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో 2025 సంవత్సరానికి గాను ప్రవేశాల కొరకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయం ప్రిన్సిపాల్ మందపెల్లి సంధ్య బుధవారం ప్రకటనలో తెలిపారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పాఠశాలలో 5వ తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, ఇతరులకు 20 సీట్లు కలవని తెలిపారు.

అదేవిధంగా ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎంపిసి, బైపిసి గ్రూప్ లలో ఒక్కో గ్రూప్ లో మైనార్టీలకు 30 సీట్లు, ఇతరులకు 10 సీట్లు కలవు అన్నారు. ఆసక్తిగల విద్యార్థులు అన్ లైన్ లో జనవరి 18 నుండి ఫిబ్రవరి 28 వరకు %షష్.ఎతీవఱర్వశ్రీఖఅస్త్రుఖఅఖ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు దరఖాస్తు చేసుకోవాలి తెలిపారు. మరిన్ని వివరాలకు 7331170841, 9908959181 సెల్ నెంబర్ లను సంప్రదించాలని లేదా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని లక్ష్మీ నగర్ రోడ్ నెంబర్ 8 లో గల తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలకు నేరుగా వచ్చి సంప్రదించాలని సూచించారు.

# బ్యాంకుల భద్రత అధికారులు దృష్టి పెట్టాలి:వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి23:వినియోగదారుల సొమ్ము కాపాడేందుకు బ్యాంక్ అధికారులు బ్యాంకు భద్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వినియోగదారుల సొమ్మును భద్రపరుస్తున్న సంబంధిత బ్యాంక్ అధికారులు తీసుకోవాల్సిన భద్రత చర్యలపై వరంగల్ పోలీస్ కమిషనర్ ట్రై సిటి పరిధిలో ప్రభుత్వ రంగ సంస్థ బ్యాంకులు, ప్రైవెయిట్ బ్యాంకుల చెందిన బ్యాంకర్ల గురవారం పోలీస్ కమషనరేట్ కార్యాలయములో ప్రత్యేక వైపు సిసి కెమెరాల ఏర్పాటు చేయాలని. ముఖ్యంగా చోరీ యత్నించే అవకశాలు వున్న ప్రదేశాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని. అలాగే సిసి కెమెరాల దృష్యాలను క్లౌడ్ స్టోరేజీ లేదా ప్రత్యామ్నయ స్టోరేజ్ సిస్టంలో భద్రపర్చాలని. బ్యాంక్ పరిసరాల్లో ఎప్పటికప్పుడు పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు వెలుగు కోసం లైట్లను ఏర్పాటు చేయాలని. ప్రస్తుతం నూతన టెక్నాలజీ సంబంధించి




సమావేశాన్ని ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ముందుగా వినియోగదారుల సోమ్ము భద్రత కోసం తీసుకుంటున్న చర్యలను బ్యాంకర్లు వివరించారు. అనంతరం ఇటీవల జరిగిన కొన్ని సంఘటనను ఉదారణగా ప్రస్తావిస్తూ బ్యాంకర్ల తప్పిదాలపై పోలీస్ కమిషనర్ వివరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు పలుసూచనలు చేస్తూ బ్యాంకర్లు తప్పనిసరిగా బ్యాంకులతో పాటు ఏటియంల భద్రత కోసం సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయడంతో పాటు వారు ఏవిధంగా విధులు నిర్వహిస్తున్నారని సంబంధిత బ్యాంక్ అధికారులు క్షేత్ర స్థాయిలో తనీఖీ చేయాల్సి వుంటుందని. ముఖ్యంగా సిసి కెమెరాల పనీతీరుకు ఎప్పటికప్పుడు పరిశీలించడంతో పాటు, వీల్కెనంత వరకు బ్యాంక్ లోపల, బయట అలారములను ఏర్పాటు చేసుకోవడం పాటు, అధిక భద్రత వున్న అల్మారాలను ఏర్పాటు చేసుకోవాల్సి వుంటుందని. బ్యాంక్ ప్రధాణ కార్యాలయము నిబంధనలను అనుసరించి సాయుధ సిబ్బందితో తగిన భద్రతతో ఏటియంల్లో డబ్బును లోడ్ చేసేందుకు డబ్బు ను తరలించే సమయంలో బ్యాంకర్ల నిబంధనలను తప్పక పాటించాల్సి వుంటుందని. బ్యాంక్‌లో అనుమానస్పదంగా సంచరించే వ్యక్తుల పట్ల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని పోలీస్ కమిషనర్ బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా, ఏసిపిలు జితేందర్,తిరుమల్,దేవేందర్ రెడ్డి,విజయ్‌కుమార్ పాల్గోన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం :వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి23:వరంగల్ పశ్చిమ నియోజకవర్గం హన్మకొండ 8వ డివిజన్ గుడిబండల్ వద్ద స్మార్ట్ సిటీ కింద 1 కోటి రూపాయలతో గుండి బండల్ నుండి టైలర్ స్ట్రీట్ వరకు నిర్మించనున్న సి.సి. రోడ్డు నిర్మాణానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు, నగర మేయర్ గుండు సుధారాణి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని చెప్పిన ప్రతి హామీ అమలు చేసే తీరుతామని అన్నారు.

డివిజన్ లోని ప్రతి వార్డులో రోడ్ల నిర్మాణం, సైడ్ డ్రైన న నిర్మాణం చేపడుతామని అన్నారు. అభివృద్ధిలో ప్రజలందరూ భాగస్వామ్యులు కావాలి. మంజూరు చేసిన పనులను నిర్నీత సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం సమపలలో సాగుతుందని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందు వెళ్తుందని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు తక్కలపల్లి మనోహర్, సీనియర్ నాయకులు బిన్నీ లక్ష్మన్, మాజీ కార్పొరేటర్లు పుప్పల ప్రభాకర్, వీరగంటి రవీందర్, నాయకులు పులి రాజు, నలుబోల సతీష్, జిల్లా మహి ళా కాంగ్రెస్ అధ్యకురాలు బంక సరళ, మహమ్మద్ జాఫర్, మన్నన్, సంసాని వంశీ, సందీప్, తదితరులు పాల్గొన్నారు.





# అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్.. శ్రీలంకను చిత్తు చేసిన భారత్

కౌలాలంపూర్: అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్ (%ఖ19 ఔశీఎవఅం ు20 ఔఱ%)లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత్ జైత్రయాత్ర కొనసాగుతోంది. గురువారం జరిగిన మ్యాచ్‌లో శ్రీలంకను భారత్ 60 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించి టోర్నీలో వరుసగా మూడో విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తెలుగమ్మాయి గొంగడి త్రిష (49బీ 44 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్) త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకుంది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక.. భారత బౌలర్ల ధాటికి 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 58 పరుగులకే పరిమితమైంది. లంక టాప్-5 బ్యాటర్లలో ఒక్కరూ రెండంకెల స్కోరు చేయలేదు. ఆరో స్థానంలో వచ్చిన రష్మిక సెవ్వండి (15) టాప్ స్కోరర్. టీమ్ఇండియా బౌలర్లలో షబ్నమ్ 2, జోషిత 2, పరుణికా సిసోధియా 2, ఆయుషి శుక్లా, వైష్ణవి శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు.

భారత బ్యాటర్లలో ఓపెనర్ త్రిష మినహా ఎవరూ పెద్ద స్కోర్లు చేయలేదు. కెప్టెన్ నిక్కి ప్రసాద్ (11), మిథిలా వినోద్ (16), జోషిత (14) రన్స్ చేశారు. కమలిని (5), భవికా (7), ఆయుషి (5) నిరాశపర్చారు. లంక బౌలర్లలో ప్రముది, ఏసేని తలగునే, లిమాన్స తిలకరత్న రెండేసి వికెట్లు పడగొట్టగా.. రష్మిక, చామోడి ప్రభోద, మనుడి నానయక్కర ఒక్కో వికెట్ తీశారు.

# మళ్లీ విఫలం.. రంజీ ట్రోఫీలో సింగిల్ డిజిట్‌కే భారత స్టార్లు పరిమితం

: న్యూజిలాండ్, ఆస్ట్రేలియా సిరీసుల్లో విఫలమైన భారత ఆటగాళ్లు ( ఫామ్‌ను అందిపుచ్చుకోవడానికి రంజీ బరిలోకి దిగారు. విరాట్ కోహ్లీ మినహా.. రోహిత్, పంత్, శుభ్‌మన్, యశస్వి, జడేజా తదితరులు దేశవాళీ క్రికెట్‌లోకి మళ్లీ అడుగు పెట్టారు. కానీ, అంతర్జాతీయ మ్యాచుల్లో తడబడినట్లుగానే ఇక్కడా ఇబ్బందిపడ్డారు. ఓర్పుగా ఆడి క్రీజ్‌లో పాతుకుపోదామనే ఆలోచన వారిలో పెద్దగా కనిపించలేదు. రంజీ (ట్రోఫీ 2025) ఎలైట్ మ్యాచుల్లో తొలి ఇన్నింగ్స్‌లో సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడం అభిమానులను తీవ్ర నిరాశకు గురి చేస్తోంది.

FONT SIZE



జమ్ము కశ్మీర్‌తో జరుగుతోన్న మ్యాచ్‌లో ముంబయి తరఫున ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ బరిలోకి దిగారు. తొలి రెండు ఓవర్లు ఓర్పుగా ఆడారు. దూకుడుగా ఆడదామని అనుకొనేలోపు జైస్వాల్ (4) ఔటయ్యాడు. 19 బంతులు ఎదుర్కొన్న రోహిత్ (3) ఓ చెత్త షాట్ ఆడి పెవిలియన్‌కు చేరాడు. షార్ట్ పిచ్ బంతిని ఆడే క్రమంలో పుల్ చేయబోయిన అతడు మిడాఫ్‌లో దొరికిపోయాడు. కెప్టెన్ అజింక్య రహానె (12), శ్రేయస్ అయ్యర్ (11) కూడా ఎక్కువసేపు క్రీజ్‌లో నిలదొక్కుకోలేదు. 50 పరుగుల్లోపే ఏడు వికెట్లను కోల్పోయిన ముంబయి కష్టాల్లో పడింది.

గిల్ 4, పంత్ 1

ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ప్రకటించిన భారత జట్టుకు శుభ్‌మన్ గిల్ (%వాష్ట్రబఎఖఅ +అశ్రీశ్రీ%) వైస్ కెప్టెన్‌గా నియమితుడైన సంగతి తెలిసిందే. అతడు రంజీ ట్రోఫీలో పంజాబ్‌కు నాయకత్వం వహిస్తున్నాడు. ఓపెనర్ ప్రభ్ సిమ్రన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. కానీ, 8 బంతులనే ఎదుర్కొని నాలుగు పరుగులు చేశాడు. కర్ణాటక బౌలర్ల దెబ్బకు పంజాబ్ కూడా 30 పరుగుల్లోపే ఆరు వికెట్లను కోల్పోయింది. చివరికి 55 పరుగులకే ఆలౌటైంది. ఇక సౌరాష్ట్రతో జరుగుతున్న మ్యాచ్‌లో దిల్లీ కూడా పోరాడుతోంది. అయితే, యశ్ ధుల్ (44), కెప్టెన్ ఆయుష్ బదోని (35లి) ఫర్వాలేదనిపించడంతో దిల్లీ వంద పరుగుల మార్క్‌ను దాటింది. అప్పటికే నాలుగు వికెట్లను కోల్పోయింది. తర్వాత భారత స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ (1) బరిలోకి దిగాడు. విరాట్ కోహ్లీ దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. పంత్ 10 బంతులు ఆడి కేవలం ఒక్క పరుగుకే పెవిలియన్‌కు చేరాడు.

# రోహిత్, రహానె, దూబె బెంబేలు.. వార్తల్లో నిలిచిన నజీర్ మిర్

FONT SIZE



రోహిత్ శర్మ ( క్రీజ్‌లోకి వచ్చాడంటే అంతర్జాతీయ బౌలర్లే భయపడతారు. బంతి ఏమాత్రం గతి తప్పినా అది బౌండరీ రోప్‌ను తాకాల్సిందే. మరి అలాంటి డేంజరస్ బ్యాటర్ ఫామ్ అందుకోవడానికి రంజీ మ్యాచు బరిలోకి దిగాడు. అయితే, రోహిత్ నహా ఆ జట్టు టాప్ బ్యాటర్లను హడలెత్తించాడో ఓ దేశవాళీ బౌలర్. అతడే జమ్ముకశ్మీర్ జట్టుకు చెందిన ఉమర్ నజీర్ మిర్. ఈ 31 ఏళ్ల పేసర్ తన స్పెల్‌లో కీలకమైన రోహిత్‌తోపాటు ముంబయి సారథి అజింక్య రహానెను ఔట్ చేశాడు. యువ సంచలనం శివమ్ దూబెను తొలి బంతికే పెవిలియన్‌కు పంపాడు. మిగతా బౌలర్లూ రాణించడంతో ముంబయి 120 పరుగులకే ఆలౌటైంది. శార్దూల్ ఠాకూర్ (51లి) హాఫ్ సెంచరీ సాధించాడు.

పేస్.. బౌన్స్ స్పెషలిస్ట్

ముంబయి ఓపెనర్లుగా యశస్వి జైస్వాల్ (4), రోహిత్ శర్మ (3) ఇన్నింగ్స్‌ను ప్రారంభించారు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న పిచ్‌పై జమ్ము కశ్మీర్ బౌలర్లు చెలరేగారు. ముంబయి బ్యాటర్లను ఏమాత్రం కుదురుకోనీయలేదు. తొలుత నబీ వికెట్ల వేటను ప్రారంభించాడు. యశస్విని ఎల్బీ రూపంలో బలిగొన్నాడు. ఆ తర్వాత ఉమర్ నజీర్ వేట మొదలైంది. ఓ షార్ట్ పిచ్ బంతితో రోహిత్‌ను ఊరించి.. వికెట్ తీశాడు. ఆ తర్వాత హార్దిక్ తమోర్ (7)ను కూడా పెవిలియన్‌కు పంపాడు. దేశవాళీలో మంచి ఫామ్ కనబరిచిన ముంబయి సారథి అజింక్య రహానె (12)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. శివమ్ దూబె డకౌట్ కావడానికి కారణం కూడా ఉమర్. చక్కటి పేస్‌తో పాటు బౌన్స్ రాబట్టడం అతడి ప్రత్యేకత. పిచ్ నుంచి కాస్త సహకారం దొరికినా ప్రత్యర్థి బ్యాటర్లను హడలెత్తిస్తాడు.

పన్నెండేళ్ల కిందట..

జమ్ముకశ్మీర్‌కు చెందిన నజీర్ 6 అడుగుల నాలుగు అంగుళాల పొడగరి. బంతిని ఎలా సంధించాలంటే అలా అలవోకగా వేసేస్తాడు. ఎత్తు కూడా అతడికి కలిసొచ్చే అంశం. 2013లో ఫస్ట్ క్లాస్ కెరీర్‌ను ప్రారంభించిన మిర్ ఇప్పటి వరకు 57 మ్యాచ్‌లు ఆడాడు. 138 వికెట్లు పడగొట్టాడు. లిస్ట్-ఎ క్రికెట్‌లో 54, టీ20ల్లో 32 వికెట్లు తీశాడు. పుల్వామాకు చెందిన మిర్‌కు 2018-19 దేవధర్ ట్రోఫీకి భారత %జ% స్క్వాడ్‌లో చోటు దక్కింది. జాతీయ జట్టులో మాత్రం స్థానం సంపాదించలేకపోయాడు.

# నా కోచ్, కెప్టెన్ కోసమే అలా చేశా: అభిషేక్ శర్మ




: ఇంగ్లండ్‌తో తొలి టీ20 మ్యాచ్‌లోనే భారత యువ బ్యాటర్ అభిషేక్ శర్మ ( విశ్వరూపం చూపించాడు. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో తొలుత ఇంగ్లండ్ 132 పరుగులు చేసింది. అనంతరం అభిషేక్ శర్మ (79: 34 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సులు) విధ్వంసం సృష్టించాడు. దీంతో భారత్ కేవలం 12.5 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించిన అభిషేక్ శర్మ తన సంబరాలను విభిన్నంగా నిర్వహించుకున్నాడు. బొటనవేలు, చూపుడు వేలును పైకి చూపిస్తూ అభివాదం చేశాడు. దీంతో అతడు ఎందుకు ఇలా చేశాడనేది అభిమానుల్లో ఆసక్తి రేగింది. దానికి కారణం ఏంటో మ్యాచ్ అనంతరం అభిషేక్ వెల్లడించాడు.

''ఈ మ్యాచ్‌లో నన్ను నేను నిరూపించుకోవడానికి మరోసారి ప్రయత్నించా. హాఫ్ సెంచరీ సాధించడం చాలా ఆనందంగా ఉంది. అర్ధశతకం తర్వాత అలా అభివాదం చేయడానికి ఓ కారణం ఉంది. అది నా కోచ్, కెప్టెన్ కోసమే చేశా. కోచ్ గంభీర్, కెప్టెన్ సూర్య మాకు పూర్తి స్థాయిలో స్వేచ్ఛ ఇచ్చారు. యువ క్రికెటర్లతో వారు మాట్లాడే విధానం చాలా బాగుంటుంది. ఈడెన్ గార్డెన్స్ పిచ్ బాగుంది. తొలుత మా బౌలర్లు చాలా అద్భుతంగా బంతులేశారు. ఈ పిచ్‌పై 160 - 170 పరుగుల మధ్య టార్గెట్ ఉంటుందని ముందు భావించా. కానీ, అర్ష్‌దీప్, వరుణ్ చక్కటి బౌలింగ్‌తో కట్టడి చేశారు. ఛేదనలో సంజు శాంసన్ మరో ఎండ్‌లో ఉండటాన్ని ఆస్వాదించా. ఐపీఎల్‌లో దూకుడుగా ఆడటం నాకు కలిసొచ్చింది. ఇప్పుడు మా జట్టులో అద్భుతమైన వాతావరణం ఉంది. ఇంగ్లండ్ పేస్‌ను ఎదుర్కోవడానికి ఎప్పుడూ సిద్ధమే. షార్ట్ పిచ్ బంతులతో వారు ఇబ్బంది పెడతారని తెలుసు'' అని అభిషేక్ వెల్లడించాడు.

నా రేటింగ్ 7/10..: వరుణ్ చక్రవర్తి

కీలక వికెట్లు తీసిన వరుణ్ చక్రవర్తి (%ఖతీబఅ జష్ట్రుఎతీఖఝుతీ్తఎ%)కి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. నాలుగు ఓవర్ల కోటాలో మూడు వికెట్లు తీసి 23 పరుగులు ఇచ్చాడు. "ఐపీఎల్‌లో ఈ పిచ్‌పై చాలా మ్యాచ్‌లు ఆడా. ఇది సీమర్లకు సహకరిస్తుందని తెలుసు. అలాగని లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి ఉంటే స్పిన్నర్లూ వికెట్లు తీయొచ్చు. ఇంగ్లండ్ బ్యాటర్లకు దూరంగా బంతులేయకుండా వికెట్లే లక్ష్యంగా విసరడం వల్లే కట్టడి చేయగలిగాం. ఈడెన్‌లో ప్రతి ఓవర్ సవాల్‌తో కూడుకున్నదే. జోస్ బట్లర్ వంటి డేంజరస్ బ్యాటర్‌కు బౌలింగ్ చేయడం తేలికైన విషయం కాదు. కేవలం స్పిన్‌తోనే వారిని ఆపలేమని తెలుసుకున్నా. బౌన్స్‌తో బంతిని వేయడం వల్ల షాట్లు కొట్టేందుకు కష్టమైంది. ఇప్పటికి నా బౌలింగ్‌కు 10కి 7 రేటింగ్ ఇచ్చుకుంటా. ఇంకా శ్రమించాల్సిన అవసరం ఉంది" అని వరుణ్ వ్యాఖ్యానించాడు.

# అర్ష్‌దీప్ సింగ్‌కు ఆ విషయం తెలుసు.. ఎల్లవేళలా సిద్ధమే: సూర్యకుమార్



భారత యువ జట్టు అద్భుతం చేసింది. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. తొలి మ్యాచ్‌లో పర్యటక జట్టును బెంబేలెత్తిస్తూ బ్యాటింగ్, బౌలింగ్‌లో టీమ్ఇండియా రాణించింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కుర్రాళ్లకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. మ్యాచ్ అనంతరం సూర్య మాట్లాడుతూ అర్ష్‌దీప్, వరుణ్ చక్రవర్తిపై ప్రశంసల జల్లు కురిపించాడు.

"టాస్ నెగ్గినప్పటి నుంచి మ్యాచ్ ముగిసేవరకూ ఒకే ఎనర్జీ కొనసాగించాము. తొలుత ప్రణాళికలకు అనుగుణంగానే బౌలింగ్ సాగింది. లక్ష్య ఛేదనలో అలవోకగా ఆడేశాం. ఈ మ్యాచ్‌కు ముగ్గురు స్పిన్నర్లను తీసుకోవడానికి ఓ కారణముంది. పిచ్ పరిస్థితిని బట్టి ఇలా చేశాం. దక్షిణాఫ్రికాలోనూ ఇదే విధంగా ఆడాం. ముగ్గురు స్పిన్నర్లూ అద్భుతంగా రాణించారు. కొత్త బంతితో హార్దిక్ బౌలింగ్ చేసేందుకు ముందుకు వచ్చాడు. దీంతో అదనంగా స్పిన్నర్‌ను తీసుకున్నాం. వరుణ్ చక్రవర్తి పరిస్థితులకు తగ్గట్లు వేగంగా అలవాటుపడతాడు. అద్భుతమైన రికార్డు సాధించిన అర్ష్‌దీప్ సింగ్‌కు శుభాకాంక్షలు. కొత్త బంతితో బౌలింగ్ చేయాల్సి ఉంటుందని.. ఆ తర్వాత హార్దిక్ వస్తాడని అర్ష్‌కు తెలుసు. రెగ్యులర్‌గా చేసేదానికి అదనంగా బాధ్యతలు తీసుకొనేందుకు ముందుకు రావడం అభినందనీయం. ఆటగాళ్లకు స్వేచ్ఛ ఇవ్వడంలో గౌతమ్ గంభీర్ ముందుంటాడు. ఫీల్డింగ్‌లోనూ మెరుగ్గా రాణించాం. ఆ విభాగం కోచ్‌తో కలిసి చాలా శ్రమించాం. మైదానంలో ఎప్పుడూ ఉత్సాహంగా ఉండాలని మాత్రమే మా నుంచి అతడు కోరుకున్నాడు" అని సూర్య వెల్లడించాడు.

"పిచ్‌ను అర్థం చేసుకోవడంలో మా బ్యాటర్లు కాస్త ఇబ్బంది పడ్డారు. బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉన్నప్పటికీ ఇలాంటి ప్రదర్శనను ఊహించలేదు. త్వరగా వికెట్లను కోల్పోవడం నష్టపరిచింది

# సింధు పరాజయం

జకార్తా: ఇండోనేసియా మాస్టర్స్ ప్రపంచ టూర్ సూపర్ 500 టోర్నీలో భారత స్టార్ షట్లర్ పి.వి.సింధుకు చుక్కెదురైంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లోనే సింధు నిష్క్రమించింది. బుధవారం జరిగిన ఈ మ్యాచ్‌లో 12వ ర్యాంకర్ సింధు 20-22, 12-21తో తిన్ నుయెన్ (వియత్నాం) చేతిలో పరాజయం చవిచూసింది. 37 నిమిషాల పాటు సాగిన పోరులో భారత క్రీడాకారిణిపై 32వ ర్యాంకర్ నుయెన్ పైచేయి సాధించింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల- తనీషా క్రాస్టో జోడీ ప్రిక్వార్టర్‌ఫైనల్లో అడుగుపెట్టింది. తొలి రౌండ్లో ధ్రువ్- తనీషా జంట 21-18, 21-14తో అద్నాన్ మౌలానా- ఇందా కాహ్యా (ఇండోనేసియా) జోడీపై గెలుపొందింది. రోహన్ కపూర్- రుత్విక శివాని జోడీ 9-21, 13-21తో గ్రెగొరీ మేర్స్- జెనీ మేర్స్ జంట చేతిలో పరాజయం చవిచూసింది. లక్ష్యసేన్ ప్రిక్వార్టర్‌ఫైనల్లో ప్రవేశించాడు.



ఏకపక్షంగా సాగిన తొలి రౌండ్లో లక్ష్యసేన్ వరుస గేమ్‌ల్లో 21-9, 21-14తో తకుమ ఒబాయిషి (జపాన్)పై గెలిచాడు. కిరణ్ జార్జ్ 12-21, 10-21తో జిన్ జియోన్ (కొరియా) చేతిలో, ఆయుష్ శెట్టి 19-21, 19-21తో షై యుకి (చైనా) చేతిలో పరాజయం చవిచూశారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటున్న కాంగ్రెస్: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు







ఖమ్మం బ్యూరో, భారత శక్తి, జనవరి 23:ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ 44వ డివిజన్ పరిధిలో భక్త రామదాసు కళాక్షేత్రం నందు గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామ సభకు ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆరోగ్యానికి పథకాలు ప్రజలకు అందుతున్నాయని రేషన్ కార్డ్ లేని వారికి రేషన్ కార్డులు ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు, డివిజన్లో 80% మంది ప్రజలకు సంక్షేమ పథకాల మంజూరు జాబితాలో పేర్లు రావడం జరిగింది ఇంకా ఎవరైనా నిరుపేదలు అయ్యుండి జాబితాలో పేరు రాకుండా ఉన్నవారు ఎవరైనా ఉంటే పేరు నమోదు చేయించుకోవాలని ఆయన తెలిపారు. గ్రామ సభలో గుడిపుడి జగదీష్ మాట్లాడుతూ తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల సమయంలో అర్హులైన ప్రతి పేదవాడికి ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకం కచ్చితంగా అర్హులైన నిరుపేదలకు అందేలా చూస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నందుకు ఖమ్మం శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యే తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కు 44వ డివిజన్ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అధికారులు, మాజీ కౌన్సిలర్ పువ్వాడ పార్థసారథి, సిపిఎం, సిపిఐ నాయకులు, మైనార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లను జర్నలిస్టులకు అందజేయాలి

### ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్

### టీయూడబ్ల్యూజే ఐజేయు నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జనవరి 23: గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి జర్నలిస్టుకి ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లకు నియోజవర్గ ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని టియూడబ్ల్యూజే ఐజేయూ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య అన్నారు. గురువారం రోజు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లల్లో అవకాశాలు ఇవ్వాలని, నియోజవర్గ ఎమ్మెల్యేగా గెలిస్తే ఇండ్ల స్థలాలు ఇళ్ల కట్టిస్తామన్న ఎమ్మెల్యేల మాటలు కూడా నిలబెట్టుకోవాలని అన్నారు. నిర్మల్ ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు నిర్మాణం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మండలాలలో జర్నలిస్టులు గా పనిచేస్తు, మండలంలోని వేరువేరు గ్రామాలకు చెందిన వారై ఉంటారని, అందరికీ ఒకే దగ్గరగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇళ్లల్లో ఒకటి రెండు గృహాలను జర్నలిస్టుకు అందజేయడం ప్రజా ప్రతినిధులకు అధికారులకు పెద్ద సమస్య కాకూడదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి సొంత గ్రామాలలో జర్నలిస్టు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి కచ్చితంగా మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై స్థానిక ఇన్చార్జి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో చర్చించి ఇళ్లస్థలాల పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, జర్నలిస్టు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చ విధంగా కృషి చేయాలన్నారు.

# తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారం అందుకున్న బుర్రి కుమార్ రాజు



విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, జనవరి 23: కవి, ప్రముఖ రచయిత, గుంటూరు జిల్లా రచయితల సంఘం కార్యదర్శి, గుంటూరు జిల్లా శ్రీ శ్రీ కళా వేదిక ఉపాధ్యక్షుడు బుర్రి కుమార్ రాజు కు విజయవాడలోని శ్రీ కౌత పూర్ణానంద్ విలాస్ కళావేదికనందు తెలుగు భాషా, తెలుగు సాహిత్యం, తెలుగు వైభవం, తెలుగు సంస్కృతి - సంప్రదాయాలు తెలుగు కళల పరిరక్షణకు మరియు అభివృద్ధికి బుర్రి కుమార్ రాజు చేస్తున్న సేవలను గుర్తించి అభినందిస్తూ తెలుగు కీర్తి జాతీయ ప్రతిభా పురస్కారంతో అంతర్జాతీయ శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ కత్తిమండ ప్రతాప్, బోయి భీమన్న సాహిత్య నిధి చైర్ పర్సన్ బోయి హైమావతి, ఏపీఎస్ పిఎఫ్ కమాండెడ్ డా. కొండా నరసింహారావు శ్రీమతి అలివేలు మంగాదేవి, జాతీయ కన్వీనర్ కొల్లి రమావతి, జాతీయ అధ్యక్షురాలు జి. ఈశ్వరి భూషణం, జాతీయ ప్రధాన కార్యదర్శి డా. టి. పార్థసారథి, టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి గద్దె అనంతలక్ష్మి, శ్రీనాధుని 13 వ తరం వంశీయులు శ్రీ డా. కావూరి శ్రీనివాస శర్మ తదితరుల చేతుల మీద ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా బుర్రి కుమార్ రాజు మాట్లాడుతూ తెలుగు కీర్తి పురస్కారం రావటంపట్ల తనపై బాధ్యత పెరిగిందని తెలిపారు, కుమార్ రాజును గుంటూరు జిల్లా రచయితల సంఘం అధ్యక్షురాలు చిల్లర భవాని దేవి, ప్రధాన కార్యదర్శి ఎస్.ఎం.సుభాని, సాహితీ మిత్రులు బొమ్ము ఉమామహేశ్వర రెడ్డి, నానా, జాన్నీభాష, డాక్టర్ చిలకా అనిత, మైలవరపు లలిత కుమారి తదితర ఉభయ రాష్ట్రాల తెలుగు కవులు, కళాకారులు అభినందించారు.

# నెరవేరిన ముఖ్యమంత్రి హామీ

### -పారిశుద్య కార్మికులకు లక్ష రూపాయల నగదు బహుమతిని అందించిన జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

కడప, జనవరి 23(భారత శక్తి ): పారిశుద్య కార్మికుల కృషిని గౌరవిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్య కార్మికులకు నగదు బహుమతిని తన ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ... మైదుకూరు మున్సిపాలిటికి చెందిన పారి శుద్య కార్మికులు వి.అమ్ములమ్మ, జి. చెన్నమ్మ, యం.గంగాధర్..లు విలువలు పాటిస్తూ విధులపట్ల అంకిత భావంతో సమాజ శ్రేయస్సుకు ఎంతో విలువైన సేవలందిస్తున్నారన్నారు. ప్రతి రోజు ఉదయం 5.30 గంటలకే విధులకు హాజరై మైదుకూరు రోడ్లు, టౌన్, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం జరుగుతోంది.

వీరి కృషి, పట్టుదలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 18 న మైదుకూరు సభలో ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ముగ్గురు పారిశుద్య కార్మికులకు మూడు లక్షల నగదు బహుమతిని ప్రకటించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన ఈ హామీని జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆ ముగ్గురు పారిశుద్య కార్మికులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున మూడు లక్షల నగదు (చెక్కు రూపంలో) బహుమతిని అందించారు. తమ సేవలను గుర్తించినందుకు పారి శుద్య కార్మికులు ముఖ్యమంత్రికి, కలెక్టరు కు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జేసి అదితి సింగ్, మైదుకూరు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.



# మోడల్ కిచెన్స్ ఏర్పాటు ప్రాంతాల పరిశీలన:జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

### -ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల్లో మోడల్ కిచెన్లు (ఆధునిక వంటశాలలు)

వైయస్సార్ జిల్లా, జనవరి 23(%ఎప్ర%: ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద జమ్మలమడుగు మండలంలోనీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు కానున్న ఆటోమేషన్ ఆఫ్ కిచెన్స్ (మోడల్ కిచెన్) ప్రాంతాలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చిరుకూరి పరిశీలించారు. బుధవారం జమ్మలమడుగు మండలంలోని దేవగుడి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్మించిన వంటశాల గదులను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు. ఈ వంట గది ప్లాన్, ఎగ్జిక్యూటివ్ ఏజన్సీ తనని కలవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నారు వసతులు ఏ విధంగా ఉన్నాయని స్కూల్ హెడ్మాస్టర్ ని అడిగి తెలుసుకున్నారు. అక్కడ వున్న స్కూల్ విద్యార్థినీలతో మాట్లాడి జిల్లా కలెక్టర్ బాగా చదవాలని సూచించారు. అనంతరం జమ్మలమడుగు మండలంలోని మోరగుడి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో వంటశాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంట మాస్టర్ తో ఆయన మాట్లాడుతూ.. వంట చేయడం ఎప్పుడు ప్రారంభిస్తారు ఎన్ని గంటలకు అయిపోతుంది పిల్లలకు ఎన్ని గంటలకు వడ్డిస్తారని ఆరా తీశారు. కూరగాయలకు ఎంత ఖర్చు అవుతుంది, ఎన్ని సిలిండర్లు నెలకు అవుతున్నాయి పిల్లలకు భోజనాల ప్లేట్స్ రాగిజావాకు వాడే గ్లాసులను పరిశీలించారు. కట్టెల పొయ్యి వల్ల విద్యార్థులను ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. అనంతరం ఉపాధ్యాయుల స్టాఫ్ రూమ్ పరిశీలించారు. మొరగుడిలో పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు కానున్న మోడల్ కిచెన్ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం జమ్మలమడుగు మండలంలోని పతేంగే రామన్న రావు పిఆర్ హైస్కూల్ మరియు ఇంటర్ కాలేజ్ వంటశాలను పరిశీలించారు. గతంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు ప్రస్తుతం ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్యను పెంచాలని అధ్యాపకులకు సూచించారు.

అనంతరం జలవనుల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం శాఖ జిఎన్ఎస్ఎస్ విభాగం ప్రాంతంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటుకు గల సానుకూలతలను పరిశీలించారు. అనంతరం జమ్మలమడుగు శివారులోని గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాల ను పరిశీలించారు. ఈ కళాశాలలో ఎంతమంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్లేస్మెంట్స్ ఏ విధంగా వస్తున్నాయి వంటి అంశాలపై అధ్యాపకులను అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఉన్న ఎలక్ట్రిక్ మిషన్ ల్యాబ్, స్కిల్ హబ్ లను పరిశీలించారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా మూడు నెలలు ఆరు నెలల కోర్సులు,వర్క్ షాప్ లో నిర్వహించి ఉపాధి కల్పించాలన్నారు. అలాగే విద్యార్థులకు ట్రైనింగ్ ఇచ్చి సోలార్ ప్యానల్ ఇన్స్టలేషన్, జనరల్ టెక్నీషియన్లు గా ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ఆర్టీవో సాయి శ్రీ,డ్వామా పిడి విజయ్ కుమార్,జమ్మలమడుగు తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు పట్ల ఆందోళన వద్దు

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 23:సంక్షేమ పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అర్హులందరికీ పథకాలు చేరేలా పటిష్ట చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. తిరుమలాయపాలెం మండలం కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, తిప్పారెడ్డిగూడెంలో 15 లక్షలతో, జల్లేపల్లి గ్రామంలో 30 లక్షలతో, హైదర్ సాయిపేట గ్రామంలో 25 లక్షలతో, పడమటితండ గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణాలకు, జోగులపాడు గ్రామంలో 35 లక్షలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణ పనులకు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, చంద్రుతండ గ్రామంలో 13.30 లక్షలతో,మహమ్మదాపురం గ్రామంలో 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,కేశవపురం గ్రామంలో రాబోయే 5 రోజులలో హైటెన్షన్ విద్యుత్ వైర్లకు సంబంధించి పనులు ప్రారంభమవుతాయని అన్నారు. 4 పథకాల అమలుకు సంబంధించి నిర్వహించిన గ్రామ సభలలో చదివిన జాబితా ఫైనల్ కాదని, ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను ఇచ్చే బాధ్యత తనదని అన్నారు. గ్రామ సభ జాబితాలో పేరు లేకపోతే ఆందోళన అవసరం లేదని అన్నారు. జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ ప్రారంభమవుతాయని, ఈ పథకాలకు అర్హుల ఎంపిక నిరంతరాయంగా కొనసాగుతుందని అన్నారు. గ్రామ సభలలో చదివే జాబితాలో అనర్హులు ఉంటే లిఖిత పూర్వకంగా సమాచారం అందిస్తే విచారించి తొలగించడం జరుగుతుందని అన్నారు. తిప్పారెడ్డిగూడెంలో పూర్తి స్థాయిలో సిమెంట్ రోడ్డులు నిర్మాణం చేయనున్నట్లు, ఇంటి మీద నుంచి వెళ్ళే విద్యుత్ లైన్ల తొలగింపు, విద్యుత్ లైన్ ఎక్స్ టెన్షన్ పనులు మంజూరయ్యాయని, వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లు మళ్ళీ వేసుకునేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా గ్రామసభలలో ప్రజల మధ్య వివరాలను తెలియజేసి లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతున్నదని అన్నారు. రాబోయే వర్షాకాలం నాటికి పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి ఇంటి ముందు సిసి రోడ్లు, అవసరమైన లింక్ రోడ్డు, వరదలో పాడైన రోడ్ల మరమ్మత్తులు పూర్తి చేస్తానని అన్నారు. ప్రజలు గతంలో చెప్పిన విద్యుత్ వైర్ల సమస్య పరిష్కారం కోసం సుమారు 9 కోట్లు మంజూరయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. గత ప్రభుత్వం మోపిన అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తూ వివిధ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జనవరి 26 నుంచి ఎకరానికి 12 వేలు వ్యవసాయ యోగ్యమైన భూములకు అందిస్తామని అన్నారు. భూమిలేని కూలీల కుటుంబానికి సంవత్సరానికి 12 వేల సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. హైదర్ సాయిపేట గ్రామంలో మంజూరు చేసిన పనులు త్వరగా పూర్తి చేయాలని, పనులు ఆలస్యమైతే బిల్లులు రావడం ఆలస్యం అవుతుందని అన్నారు. గతంలో మంజూరు చేసిన పనులతో పాటు నేడు శంకుస్థాపన చేసిన పనులను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. జోగులపాడు గ్రామంలో 20 లక్షలతో జీపి భవనం, 15 లక్షలతో సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గ్రామంలో సాగుకోసం ఏర్పాటు చేసిన మోటర్ కు విద్యుత్ సరఫరా చేసే విధంగా 4 పోల్స్ ను వెంటనే ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎం. విజయ బాబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ నరసింహా రావు, తిరుమలాయపాలెం తహసీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ. సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వల్ప లాభాల్లో ముగిసిన సూచీలు..

# 23,200 ఎగువన నిఫ్టీ

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు () స్వల్ప లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో మిశ్రమ సంకేతాల నడుమ ఉదయం ఫ్లాట్గా ప్రారంభమైన సూచీలు ఆటో, ఐటీ కంపెనీల షేర్ల మద్దతుతో రాణించాయి. అల్ట్రాటెక్ సిమెంట్, ఎంఅండ్ఎం, సన్ఫార్మా షేర్లు సూచీలకు దన్నుగా నిలిచాయి. దీంతో సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 115 పాయింట్లు, నిఫ్టీ 50 పాయింట్లు చొప్పున లాభపడ్డాయి.

సెన్సెక్స్ ఉదయం 76,414.52 (క్రితం ముగింపు 76,404.99) వద్ద ఫ్లాట్గా ప్రారంభమైంది. ప్రారంభంలోనే కాస్త ఒత్తిడికి లోనైన సూచీ ఇంట్రాడేలో 76,202.12 వద్ద కనిష్ఠాన్ని తాకింది. ఐటీ, ఆటో రంగ షేర్లలో మదుపర్లు కొనుగోళ్లకు దిగగా ఇంట్రాడేలో 76,743.54 వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 115 పాయింట్లు లాభంతో 76,520.38 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 పాయింట్ల లాభంతో 23,205.35 వద్ద స్థిరపడింది.

సెన్సెక్స్ 30 సూచీలో అల్ట్రాటెక్ సిమెంట్, ఎంఅండ్ఎం, సన్ఫార్మా, జొమాటో, టెక్మహీంద్రా, టాటా స్టీల్, టాటా మోటార్స్, టైటాన్, ఐటీసీ, బజాజ్ఫైనాన్స్ షేర్లు లాభాల్లో ముగిశాయి. కోటక్ మహీంద్రా బ్యాంక్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎస్బీఐ, హెచ్యూఎల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 78.97డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2,755 డాలర్ల వద్ద కొనసాగుతోంది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.86.47 వద్ద ముగిసింది.

# అయ్యో.. రూపాయి

అమెరికా డాలర్తో పోలిస్తే రూపాయి మారకపు విలువ భారీగా పతనం అవుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా డాలర్ విలువ రూ.86.70కి చేరినా, బుధవారం రాత్రి రూ.86.35 వద్ద ఉంది. రూపాయి పతనం ఇంకా ఉందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. ఈ ప్రభావం ఇప్పటికే వివిధ రంగాలపై కనిపిస్తోంది. విదేశాల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజులు, ఖర్చుల నిమిత్తం గతంలో కంటే అధిక మొత్తాలు చెల్లించాల్సి వస్తున్న తల్లిదండ్రులు తల్లడిల్లిపోతున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు మండిపోతున్నాయి.

## జయలలిత బయోపిక్..
# అందుకే చేయలేదు: నిత్యామేనన్

చెన్నై: దివంగత నేత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత జీవితాన్ని ఆధారంగా చేసుకుని ఇప్పటికే సినిమా, వెబ్ సిరీస్‌లు విడుదలై ప్రేక్షకులను అలరించాయి. నిత్యామేనన్ ( కథానాయికగా ప్రియదర్శిని అనే యువ దర్శకురాలు జయలలిత బయోపిక్ చేస్తున్నట్లు 2019లో ప్రకటించారు. 'ది ఐరన్ లేడీ' అంటూ టైటిల్ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ సినిమా గురించి తాజాగా నిత్యామేనన్ స్పందించారు. సినిమా ప్రకటించి సుమారు ఐదేళ్లు దాటుతున్నా ఎటువంటి అప్‌డేట్ లేకపోవడంపై ఆమె మాట్లాడారు.

"జయలలిత బయోపిక్ చేయాలని మేము ఎంతగానో ఆశపడ్డాం. చర్చలు కూడా జరిగాయి. మా సినిమా ప్రకటించిన తర్వాత అదే కథతో 'తలైవి' అనే చిత్రం వచ్చింది. మళ్లీ సినిమా చేస్తే రిపీట్ అవుతుందనిపించింది. మా నాన్న మాత్రం.. తప్పకుండా ఆ సినిమాలో యాక్ట్ చేయమని కోరారు. కొంతకాలానికి 'క్వీన్' పేరిట ఒక వెబ్ సిరీస్ కూడా వచ్చింది. అలా, ఒకే కథపై రెండు ప్రాజెక్టులు విడుదలయ్యాక.. మేము సినిమా చేస్తే రిపీట్ చేసినట్లు అవుతుందని భావించా. అందుకే ఆ సినిమా పక్కన పెట్టేశా" అని చెప్పారు.



ఇండస్ట్రీలో రాణించడంపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. "నాకు సినీరంగం అంటే ఇష్టం లేదు. ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా జీవితాన్ని ఆస్వాదించాలనేది నా కోరిక. అవకాశం వస్తే వేరే రంగానికి వెళ్లాలని కూడా ప్రయత్నించా. కానీ, జాతీయ అవార్డు నా ఆలోచనల్ని తిప్పికొట్టింది. ఉత్తమ నటిగా నాకు దక్కిన ఈ పురస్కారం నేనేంటో నిరూపించి.. నా జీవితానికి ఓ మార్గాన్ని చూపించింది" అని ఆమె అన్నారు.

నిత్యామేనన్ నటించిన తాజా చిత్రం 'కాదలిక్క నెరమిల్లై'. జయంరవి ప్రధాన పాత్రలో నటించారు. జనవరి 14న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందనలు సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఆమె 'ఇడ్లీ కడై' కోసం వర్క్ చేస్తున్నారు. ధనుష్ స్వీయ దర్శకత్వంలో ఇది సిద్ధమవుతోంది.

# ఈ కామెంట్స్ తర్వాత కోలీవుడ్‌లో నేను కొనసాగలేనేమో.. : గౌతమ్ మేనన్

ప్రముఖ దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మేనన్ కోలీవుడ్‌పై చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. తాజాగా ఆయన మమ్ముట్టితో 'డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్' సినిమాను తెరకెక్కించారు. ఈ చిత్ర ప్రచారంలో భాగంగా గౌతమ్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. కోలీవుడ్ హీరోల కథల ఎంపికలపై కీలక వ్యాఖ్యలు చేశారు.

"నిజం చెప్పాలంటే సినిమాలకు పెద్ద బడ్జెట్ అవసరం లేదు. దానికంటే కంటెంట్ ముఖ్యం. రూ.100కోట్లు పెట్టి ఒక్క సినిమా తీసే బదులు రూ.10కోట్లతో పది మంచి సినిమాలు తెరకెక్కించొచ్చు. చాలా మంది కోలీవుడ్ స్టార్స్ భారీ బడ్జెట్ సినిమాల్లో మాత్రమే నటించాలని కోరుకుంటున్నారు. స్క్రిప్ట్‌ల గురించి పట్టించుకోరు. ఒకవేళ నాకు కథల ఎంపిక ఇస్తే.. నేను ఎన్నో కథలను మలయాళ పరిశ్రమకు తీసుకొచ్చి తెరకెక్కిస్తాను. ఎందుకంటే తమిళ నటీనటులు ఇలాంటి కథలకు ఓకే చెప్పరు. మలయాళంలో ఏదైనా సినిమా విజయం సాధిస్తే దాన్ని వెంటనే తమిళంలో రీమేక్ చేస్తారు. కానీ, ఒరిజినల్ స్క్రిప్ట్‌లను మాత్రం అంగీకరించరు. బహుశా ఈ ప్రకటన తర్వాత నేను తమిళ ఇండస్ట్రీలో



కొనసాగలేకపోవచ్చు..!" అని అన్నారు.

గౌతమ్ తెరకెక్కించిన తాజా చిత్రం 'డొమినిక్ అండ్ ది లేడీస్ పర్స్'. మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటించారు. జనవరి 23న ఇది విడుదల కానుంది. ప్రేక్షకులకు విభిన్న సినిమాటిక్ అనుభూతిని అందించడం కోసమే తాను దీనిని రూపొందించానని ఆయన చెప్పారు. తాను సినిమాల్లో యాక్ట్ చేయడంపై మాట్లాడుతూ.. "కెమెరా ముందుకు రావాలని నేను ఎప్పుడూ అనుకోలేదు. అది నాకు ఏమాత్రం నచ్చదు. అనివార్య కారణాల వల్ల యాక్టర్ అయ్యా. కొంతమంది దర్శకనిర్మాతలతో నాకు మంచి అనుబంధం ఉంది. యాక్టర్ అయ్యాక వాళ్లు తమ ప్రాజెక్టుల్లో అవకాశాలు ఇవ్వడంతో నో చెప్పలేకపోయా. అందుకే నటనను ఇంకా కొనసాగిస్తున్నా" అని చెప్పారు.

# బాక్సాఫీస్ ఫెయిల్యూర్స్.. ఓటీటీనే ప్రధాన కారణం: అక్షయ్ కుమార్

ముంబయి: చిత్ర పరిశ్రమలో బాక్సాఫీస్ సక్సెస్ రేటు తగ్గడంపై బాలీవుడ్ నటుడు అక్షయ్‌కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓటీటీ వల్లే సినిమాలు థియేటర్లలో ఆడటం లేదని ఆయన తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. "ఈ మధ్యకాలంలో నేను చాలామందితో సినిమాల గురించి మాట్లాడాను. ఏదైనా సరే తాము ఓటీటీలో చూస్తామని వారు అన్నారు. బాక్సాఫీస్ వద్ద సినిమాలు సరిగ్గా ఆడకపోవడానికి ప్రధాన కారణం అదే. కొవిడ్ సమయంలో ప్రజలందరూ ఓటీటీ వేదికగా ఇంట్లో కూర్చొని సినిమాలు చూశారు. ఆ తర్వాత పరిస్థితులు ఎంతో మారినప్పటికీ వారు మాత్రం ఓటీటీకే మొగ్గు చూపిస్తున్నారు. అది వాళ్లకు ఒక అలవాటుగా మారింది" అని అక్షయ్ అన్నారు.

కంటెంట్ ఎంపిక విషయంలో తాను ఎంతో జాగ్రత్తగా ఉంటున్నానని అక్షయ్ చెప్పారు. "కొవిడ్ వల్ల చిత్రపరిశ్రమలో ఎన్నో మార్పులు వచ్చాయి. అందులో ఎలాంటి సందేహం లేదు. ఏ చిత్రాలు వీక్షించాలనే విషయంలో ప్రేక్షకులు చాలా క్లియర్‌గా ఉంటున్నారు. పూర్తిగా వినోదాత్మక, విభిన్నమైన ప్రాజెక్ట్‌లను ఎంచుకోవడం చాలా కీలకం. నేను కూడా ఆ విషయంలో మరింత శ్రద్ధ వహిస్తున్నాను. ప్రస్తుత కాలానికి అనుగుణంగా.. ప్రేక్షకులను థియేటర్లకు రప్పించే



సినిమాలను మాత్రమే ఎంచుకుంటున్నా" అని తెలిపారు. ఇదే ఇంటర్వ్యూలో ఆయన 'భూల్ భులయ్యా 2, 3'లో నటించకపోవడంపై స్పందించారు. ఆయా ప్రాజెక్ట్‌ల నుంచి తనని తొలగించారని అన్నారు.

అక్షయ్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న తాజా చిత్రం 'స్కై ఫోర్స్'. సారా అలీఖాన్, వీర్ పహారియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి సందీప్ కేవ్లానీ దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న చిత్రమిది. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జనవరి 24న ఇది విడుదల కానుంది. ఇటీవల రిలీజైన ప్రచార చిత్రాలు ఆకట్టుకున్నాయి. మరోవైపు, అక్షయ్‌కుమార్ ప్రస్తుతం 'కన్నప్ప', 'స్త్రీ 3' ప్రాజెక్ట్‌ల కోసం కూడా వర్క్ చేస్తున్నారు.

# ఆ హిట్ సినిమాకు సీక్వెల్ సిద్ధం: అనిల్ శర్మ

సన్నీ దేవోల్ కథానాయకుడిగా అనిల్‌శర్మ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'గదర్ 2'. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అంచనాలకు మించి విజయం సాధించింది. రూ.60 కోట్లతో నిర్మించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా దాదాపు రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఫలితంగా దీనికి సీక్వెల్ చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

అనిల్ శర్మ తాజా చిత్రం 'వనవాస్' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'గదర్ 3' గురించి అప్‌డేట్ పంచుకున్నారు. అలాగే 'గదర్ 3'లో నానా పటేకర్ విలన్‌గా కనిపిస్తారనే వార్తలపై స్పందించారు. "గదర్ 3' కచ్చితంగా ఉంటుంది. దీనికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం నేను 'వన్‌వాస్'తో బిజీగా ఉన్నాను. ఇది విడుదలైన తర్వాత 'గదర్ 3'ని ముమ్మరం చేస్తాం. త్వరలోనే మరిన్ని వివరాలు వెల్లడిస్తాం. నేను నానాపటేకర్‌తో దీనిపై చర్చించాను. అతడు ఈ ప్రాజెక్టులో భాగం కావచ్చు. లేదంటే అతడి కోసం ఓ పాత్రను సృష్టించడానికైనా నేను సిద్ధమే" అన్నారు.



'గదర్ ఏక్ ప్రేమ్‌కథ'కు సీక్వెల్‌గా 'గదర్ 2' తెరకెక్కింది. 2023లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీసు వద్ద కాసుల వర్షం కురిపించింది. ఇందులో తారా సింగ్, సకీనాల ప్రేమకథకు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. సన్నీ దేవోల్, అమీషా పటేల్ జంటగా నటించిన ఈ చిత్రం ఎన్నో రికార్డులను బ్రేక్ చేసింది. లోక్‌సభ సభ్యుల కోసం కొత్త పార్లమెంటు భవనంలో ప్రదర్శించిన తొలి చిత్రంగా ఘనతను అందుకొంది. దీంతో గదర్ 3పై అంచనాలు పెరిగాయి.

# వీల్‌చైర్‌లో రష్మిక.. వీడియో వైరల్

స్టార్ హీరోయిన్ రష్మిక ( ఇటీవల గాయపడిన విషయం తెలిసిందే. జిమ్‌లో వర్కౌట్లు చేస్తుండగా ఆమె కాలికి గాయమైంది. తాజాగా ఆమె హైదరాబాద్ విమానాశ్రయంలో వీల్‌ఛైర్‌లో కనిపించారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తన హిందీ చిత్రం ప్రచారంలో పాల్గొనడం కోసం ముంబయి బయల్దేరినట్లు తెలుస్తోంది. కారులో ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న రష్మిక తన టీమ్ సాయంతో వీల్‌ఛైర్‌లో విమానాశ్రయం లోపలికి వెళ్లారు. ఈ వీడియో చూసిన అభిమానులు ఆమె త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ పెడుతున్నారు.

తనకు గాయమైనట్లు తెలుపుతూ ఇటీవల రష్మిక ఓ పోస్ట్ పెట్టారు. "పూర్తిగా ఎప్పుడు కోలుకుంటానో ఆ భగవంతుడికే తెలియాలి. త్వరగా కోలుకుని 'సికందర్', 'థామ', 'కుబేర' సెట్స్‌లో పాల్గొనాలని



ఆశిస్తున్నా. ఈ ఆలస్యాన్ని క్షమించాలని ఆయా చిత్రాల దర్శకులను కోరుతున్నా. నా కాలు ఏమాత్రం సెట్ అయినా వెంటనే

ఫిబ్రవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విక్కీ కౌశల్ హీరోగా లక్ష్మణ్ ఉటేకర్ తెరకెక్కించిన హిస్టారికల్ యాక్షన్ ఫిల్మ్

# తారలు.. ఊరిస్తున్నారు

ముగ్గుల పండక్కి ముగ్గురు అగ్ర హీరోలు సందడి చేశారు. ప్రారంభ వసూళ్లతో థియేటర్లు కొత్త కళని సంతరించుకున్నాయి. అగ్ర హీరో సినిమా అంటేనే ఓ పండగ. దానికి సంక్రాంతి కూడా తోడైందంటే ఆ ప్రభావం ఎలా ఉంటుందో ప్రతిసారీ చూస్తూనే ఉన్నాం. ఈసారీ అదే పునరావృతమైంది. మన బాక్సాఫీస్ దగ్గర ఈ తరహా పండగ వాతావరణం ఈ ఏడాదంతా కనిపించనుంది. అగ్ర హీరోల సినిమాల విడుదలలు ఆ స్థాయిలో ఊరిస్తున్నాయి మరీ!

సంక్రాంతి సినిమాల్ని చూసేశాం. నెక్ట్స్ ఏంటి? అనే ప్రశ్న తలెత్తేలోపే సినీ అభిమానికి ఫిబ్రవరిలో మరో సినీ సంక్రాంతి ఆహ్వానం పలుకుతోంది. కాకపోతే ఈసారి యువ హీరోల సంక్రాంతి. నాగచైతన్య (%ఛీఘ్రఘ్రు జఘ్ఘుఈఖఅఘు%) 'తండేల్' మొదలుకొని, అరడజనుకి పైగా సినిమాలొస్తున్నాయి. ఒకవైపు రూ.వందల కోట్ల వ్యయంతో తెరకెక్కుతున్న భారీ చిత్రాలు... మరోవైపు ఇలా యువ హీరోల సినిమాలు పోటాపోటీగా ఈ ఏడాది రానున్నాయి. అయితే అగ్ర హీరోల ఆధిపత్యం మాత్రం స్పష్టంగా కనిపించనుంది. చాలా మంది అగ్ర తారలు గతేడాది తెరపై కనిపించనేలేదు. చిత్రీకరణలతో గడిపినవాళ్లే ఎక్కువ. వాళ్లలో



ఈ ఏడాది దాదాపు తెరపై సందడి చేయనున్నారు. బాలకృష్ణ, రామ్‌చరణ్ సంక్రాంతి హీరోలుగా ఇప్పటికే ప్రేక్షకుల ముందుకొచ్చారు. బాలకృష్ణ )డబుల్ బొనాంజా ఆఫర్‌లా 'అఖండ 2'తో ఈ ఏడాదిలోనే మరోసారి అలరించనున్నారు. సెప్టెంబరు 25న ఆ చిత్రం విడుదల కానుంది. మరో సీనియర్ హీరో నాగార్జున కూడా రెండు సినిమాలతో ఊరిస్తున్నారు.

# జాన్ పహాడ్ దర్గా ఉర్సు పోలీస్ భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 23:జాన్ పహాడ్ దర్గా ఉర్సు సందర్భంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంలో ఈనెల 24వ తేదీన నిర్వహించనున్న జానపాహడ్ దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఉత్సవం జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు. దర్గాను సందర్శించి ప్రార్ధనలో పాల్గొన్నారు.ప్రజలు సోదరభావంతో కలిసిమెలిసి ఉత్సవం నిర్వహించుకోవాలని కోరారు. దర్గా పరిసరాలు, క్యూ లైన్స్, బారికేడ్స్ ఏర్పాటు,వాహనాల పార్కింగ్ స్థలాలు, ఉత్సవ ప్రాంతంలోకి వచ్చిపోయే మార్గాలను ఎస్పీ పరిశీలించారు. ఉత్సవ ప్రాంతంలో 50 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు వాహనాల రద్దీ వల్ల భక్తులకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ రెగ్యులేషన్ చేస్తూ పార్కింగ్ పాయింట్లు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీసుల సూచన మేరకు వాహనాలు పార్కింగ్ చేసుకోవాలని రోడ్ల పక్కన వాహనాలు నిలిపి భక్తులకు అసౌకర్యం కలిగించవద్దని కోరారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా రక్షణ కల్పిస్తూ బందోబస్తు నిర్వహించాలని, ప్రణాళిక



ప్రకారం ముందుకు వెళ్ళాలని స్థానిక డీస్పీ , సీఐలను ఆదేశించారు. ఎస్పి వెంట డీస్పీ శ్రీధర్ రెడ్డి, సీఐ చరమంద రాజు,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, స్థానిక ఎస్ఐ,వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ మహమూద్, ముజావర్ సయ్యద్ జాని మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులందరికి పథకాల లబ్ది:జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు.. అది ప్రాథమిక జాబితా మాత్రమే.. అర్హుల జాబితా కాదు.**



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 23:ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ది అర్హులందరికి అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. నగరంలోని 28వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్ ను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, క్రొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల అప్డేట్ లపై కలెక్టర్ స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలన లో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సేకరణ వివరాలు, ఇప్పుడు వచ్చిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని ఇది ప్రామాణిక జాబితా మాత్రమే అని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తులు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న, డివిజన్ ప్రత్యేక అధికారి, మునిసిపల్ ఏఇ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వద్దు: ఎస్సై రవీందర్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,జనవరి 23: నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలోని విలేకానంద చౌక్ వద్ద వెహికిల్ ఎస్సై రవీందర్ వాహన తనఖీలు నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు అందరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అలాగే వాహనానికి సంబంధించిన అన్ని పాత్రలు ఉంచుకోవాలని సూచించారు. (మైనర్ పిల్లలకు) వాహనాలు ఇవ్వరాదని, లెసన్స్ లేని వారికి వాహనాలు ఇవ్వరాదని, ఒక వేళ వాహనం ఇస్తె ఏదైన సంఘటన జరిగితే వాహన యజమానిమీద కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రవీందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నాన్నతో కలిసి నా చిన్నతనంలో శిలపలు తొక్కేది

**- ఉండేది హైదరాబాద్ లో... పుట్టి పెరిగింది నారాయణపురంలోనే**

**- మహిళా కూలీలతో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 23:నాకు వ్యవసాయం చేయడం వచ్చు, వ్యవసాయం పై నాకూ అవగాహన ఉంది.నాన్న బతికున్నప్పుడు ఆయనతో కలిసి నా చిన్నతనంలో పొలంలో శిలపలు తొక్కేది. ఉండేది మాత్రమే హైదరాబాద్ నేను పుట్టి పెరిగింది కల్లూరు మండలం, నారాయణపురం లోనేనని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల పర్యటనలో భాగంగా కొంగర సమీపంలోని పొలాల వద్ద పని చేస్తున్న మహిళా కూలీలను చూసి ఆయన కాన్వాయ్ ఆపారు. వారి వద్దకు వెళ్ళి అక్కా చెల్లి అంటూ వారితో సరదాగ కాసేపు ముచ్చటించారు. ఈ నెల 26వ తేదీ నుంచి అమలు కాబోతున్న పథకాల గురించి వారికి వివరించారు. ఆ పథకాల జాబితాలో పేర్లు రాని వారు ప్రస్తుతం జరుగుతున్న గ్రామ సభల్లో పేర్లు నమోదు చేసుకుంటే పరిశీలించి ఆ పథకాలను అందిస్తానని హామీ



ఇచ్చారు. త్వరలోనే పెన్షన్లు కూడా ఇస్తామని వారితో చెప్పారు.అక్క చెల్లమ్మలందరూ గాజులు వేయించుకోండని చెబుతూ కొంత నగదు అందజేశారు.

# బోనకల్ మండల కేంద్రంలో నీటిని వృధా చేస్తున్న ఎన్ఎస్పి అధికారులు

**-గత కొన్ని సంవత్సరాలుగా కాలువలు పొంగిపొర్లి ఇళ్ల మధ్యలోకి నీరు వస్తున్నా పట్టించుకోని ఎన్ఎస్పి అధికారులు**

**-ఎన్ఎస్పి అధికారులకు స్థానిక ప్రజలు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని వైనం**

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 23:బోనకల్ మండల కేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నోసార్లు మండల కేంద్రం పక్కనే ఉన్న ఎన్ఎస్పి కాలువ పొంగిపొర్లి రైతులకు చేరవలసిన నీరు వృధాగా పోతుంటే ఎన్ఎస్పి అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. రైతులకు సరైన సమయానికి నిరం అందించలేని ఎన్ఎస్పీ అధికారులు అదే నీటిని వృధా చేయటంలో ముందున్నారని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. మండల కేంద్రంలోని మెయిన్ సెంటర్ దిగోన ఎన్ఎస్పీ కారులో గత కొన్ని సంవత్సరాల ఎన్నోసార్లు కాలువ పొంగిపొర్లు సాగునీరు ఇళ్ల మధ్యకి చేరడమే కాకుండా ఇళ్లల్లోకి చేరుతుండడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఇప్పుడు కూడా అదే రీతిలో నీరు కాలువ పొంగిపొర్లి ఇళ్ల మధ్యలోకి నీరు పారుతూ ఉండొద్దు స్థానికులు ఇంటి నుండి బయటికి రాలేక ఇంట్లో ఉన్న వారి దికి చక్ర వాహనాలు కానివ్వండి మరే వాహనాలు కానివ్వండి బయటకు తీయలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదంతా తెలిసి కూడా ఎన్ఎస్పి అధికారులు చోద్యం చూస్తూ నిర్లక్ష్యం



వహిస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా బోనకల్ మండలం తగు చర్యలు తీసుకొని సాగునీరు వృధా కావడమే కాకుండా నీరు ఇళ్ల మధ్యకు రాకుండా చూడాలని స్థానికులు ప్రాధేయపడుతున్నారు.

# మంచిని గుర్తిద్దాం మళ్లీ గెలిపిద్దాం

**గెలుపు ఏకపక్షమే అంటున్న కార్మికులు**

**కార్మికుల జన హృదయాలలో హరిప్రసాద్ ఫాలోయింగ్**



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), జనవరి 23:పేపర్ ఉత్పత్తి రంగాలలో అగ్రగామిగా నిలిచిన సారపాకలోని ఐటీసీ పిఎస్పీడీ సంస్థలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు సార్వత్రిక ఎన్నికల సంగ్రామాన్ని తలపిస్తున్నాయి. పోలింగ్ తేదీ జనవరి 31 సమీపిస్తుండడంతో అసెంబ్లీ ఎన్నికలను తలదన్నే రీతిలో ప్రచారాల హెరీరు, హెరీల్డింగుల జోరు.. వ్యూహ ప్రతి వ్యూహాలు... ఎత్తులకు పై ఎత్తుగా పోటీలో నిలిచే కార్మిక సంఘాల నాయకులు తమ గెలుపు బహుటా ఎగరవేసేందుకు ఓటు హక్కు ఉన్న కార్మికుల ఇంటిని దర్శిస్తూ వారిని మచ్చిక చేసుకునేందుకు వివిధ రకాలుగా తమదైన శైలిలో ఎన్నికల బరిలో నిలుస్తున్న ఐదు సంఘాలు టిఎన్టియుసి,ఐఎన్టీయూసీ, బిఎంఎస్, టిఈయు, బి ఆర్ టీ యు పోటీలో నిలుస్తున్నాయి.ప్రస్తుతం ఓటర్ల హక్కు కలిగిన కార్మికుల నాడిని పరిశీలిస్తే మళ్లీ ఐటీసీలో టిఎన్టియుసికే కార్మికులు పట్టాన్ని కట్టే అవకాశం ఉన్నట్లు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ప్రస్తుత ఎన్నికలలో కీలకంగా మారిన కార్మికులు సైతం టిఎన్టియుసికే తమ మద్దతు పలుకుతుండడం విశేషంగా చెప్పుకోవచ్చు. ప్రస్తుతం గుర్తింపు కార్మిక సంఘం నాయకుడిగా కొనసాగుతున్న తనక మేడల హరిప్రసాద్ కు తాత్కాలిక, బదిలీ పర్మినెంట్ కార్మికులలో మంచి ఫాలోయింగ్ ఉందని చెప్పవచ్చు. నిత్యం కార్మికులకు అందుబాటులో ఉండడంతో పాటు, ప్రతి కార్మికుడిని ఆత్మీయంగా పలకరించే వ్యక్తిత్వం, సౌమ్యుడిగా, వివాదరహితుడిగా కార్మికపక్షపాతిగా పేరు గడిచిన హరిప్రసాద్ ఆయన చరిష్మాకు నిదర్శనమని అప్పట్లోనే కార్మికకులు కితాబు ఇచ్చారు. గెలిచిన నాటి నుంచి తనదైన శైలి లో కార్మికుల పక్షాన నిలబడి గతంలో జరిగిన ఐఎన్టియుసి 12 %బూూ% సాధించలేని అమలు పరచని పాయింట్లను కూడా సాధించుకుంటూ 13 %బూూ%లో తనదైన శైలిలో 95% పూర్తి చేసి తదితర అంశాలపై యాజమాన్యంతో కొట్లాడి సాధించిన ఘనత హరిప్రసాద్ కు క్రమక్రమంగా కార్మికులలో ఫాలోయింగ్ పెరుగుతూ వస్తుంది.ప్రస్తుతం ఎన్నికల తేదీ సమీపిస్తుండడంతో టిఎన్టియుసి ఇటీవల విడుదల చేసిన మేనిఫెస్టో కార్మికులను ఆకట్టుకుంటుందని తెలుస్తుంది. ముఖ్యంగా కార్మికుని కుటుంబానికి 100% మెడికల్, తల్లి తండ్రులు, రిటైర్ కార్మికులకు మెడికల్ గ్రూప్ ఇన్సూరెన్స్ అంతేకాకుండా టెక్నికల్ డిపార్ట్మెంట్లో ప్రస్తుతమున్న అన్ని గ్రేడ్లను %జు%-1 గా అప్ గ్రేడ్ చేయటం. ఇతర డిపార్ట్మెంట్స్ లో అత్యధికంగా అప్డేషన్స్ ను తీసుకురావటం, డిపెండెంట్ జాబుల పునరుద్ధరణ, 10 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్ స్కీమ్, ఎంప్లాయిస్ కాలనీ అవకాశం దొరకనివారికి ప్రత్యేక హౌస్ రెంట్ అలవెన్స్ తదితర హామీల పట్ల గెలుపు దిశగా టిఎన్టియుసి మిత్రపక్షాలు అడుగులు వేస్తున్నారు.

# మానసిక వికలాంగుల సమక్షంలో జన్మదిన వేడుకలు

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 23:బోనకల్ మండల కేంద్రంలోని శాంతి నిలయం లోని మానసిక వికలాంగుల సమక్షంలో బోనకల్ 108 పైలెట్ కాలసాని వెంకట్ రావు భవానిల రెండో కుమారుడు కాలసాని వేదాన్స్ మొదటి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు అనంతరం మానసిక వికలాంగుల సమక్షంలో కేక్ కట్ చేసి వారికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక వికలాంగులతో వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని వారిని ఎల్లప్పుడూ సురక్షితంగా చూసుకుంటున్న సిస్టర్ అల్పి కి వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. దాతలు స్పందించి ఈ మానసిక వికలాంగులకు మరింత ఆర్థిక సాయం అందించాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాలసాని బాబు, సులోచన, చేతుల తిరుపతరావు అరుణ కాలసాని పరశురాం, భార్గవి, నాగేశ్వరావు , భవాని వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





# మందమర్రి పట్టణం 13వ వార్డులో ప్రజా పాలన గ్రామసభ

మందమర్రి టౌన్,జనవరి 23 (భారతశక్తి): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన, ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మంజూరు కోసం ప్రజాపాలన భాగంగా వార్డు సభలు నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా పట్టణంలోని 13 వ వార్డు పోచమ్మ గుడి ఆవరణలో వార్డు సభ నిర్వహించారు. ఎవరికైతే వివిధ పథకాల కింద పేర్లు నమోదు కాలేదో, మరొకసారి ఈ వార్డు సభ ద్వారా అప్లికేషన్లు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఈ వార్డు సభ ద్వారా నూతన లబ్ధిదారులు అవకాశం కొరకు అప్లై చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో 13వ వార్డు మున్సిపల్ ఇంచార్జ్ దుర్గాప్రసాద్, ఎస్ హెచ్ జి మహిళా ఆర్పిలు రొడ్డ రమాదేవి, సప్పిడి రాధా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శనిగారాపు సాగర్, యూత్ కాంగ్రెస్ నాయకులు రోడ్డు




సాత్విక్, ఆడెపు వేణు 13వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy